సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 339 పేజీలు : 10+4 వెల : 6.50



భూటాన్ రాజ కుటుంబం భూమి కబ్జా చేసిన చైనా
మోడీ కేబినెట్‌లోకి కుమారస్వామి? 5లో





## కార్పొరేషన్లకు నిధుల కొరత



### రూ.84 వేల కోట్ల అప్పులతో సతమతం

### అయోమయంలో రుణాల చెల్లింపు

### సర్కార్‌కు గుదిబండలుగా సంస్థలు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ కార్పొరేషన్ల భవిష్యత్ ప్రశ్నార్థకంగా తయారైంది. నిధులు లేక, ఇప్పటికే తెచ్చిన కోట్లాది రూపాయల అప్పులను చెల్లించే స్థోమత లేక దివాళాతీసే పరిస్థితి చేరుకోవడమే కాకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి అవి గుదిబండగా తయారయ్యాయి. నిధుల సమస్యతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న కార్పొరేషన్లు కనీసం వాటిల్లో పనిచేసే ఉద్యోగులకు సైతం వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వానికి భారంగా తయారయ్యాయి. రాష్ట్ర అవసరాల కోసం నిధులు సమకూర్చుకోవడంలో భాగంగా గత కేసీఆర్ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. తద్వారా భారీగా రుణాలను సమీకరించింది. అయితే ప్రస్తుతం ఈ కార్పొరేషన్ల పరిస్థితి దయనీయంగా తయారైంది. వీటి ద్వారా చేసిన అప్పులును తిరిగి చెల్లించే విషయంలో గత ప్రభుత్వ హాయం నుండి ప్రతిష్టంభన నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకునే విషయంలో కేంద్ర ప్రభుత్వం అప్పట్లో ఆంక్షలు పెట్టిన నేపధ్యంలో అప్పటికే తెచ్చిన వాటిని తిరిగి చెల్లించడం పెద్ద సమస్యగా మారింది. తాగు నీటి సరఫరా, ≫2

## మేడిగడ్డ జ్యుడిషియల్ విచారణపై అనిశ్చితి



### సిట్టింగ్‌జడ్జిని కేటాయించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖరాయడానికి సిఎం సన్నాహాలు

### కోర్టులకు భారమవుతున్న పెండింగ్ కేసులు

### తెలంగాణ హైకోర్టులో 16 జడ్జి పోస్టులు ఖాళీ

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** కాళేశ్వరంలిఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి కుంగుబాటుపై జుడిషల్ విచారణ జరిపిస్తామని తెలంగాణలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తున్నా సర్వత్రా అనిశ్చితి నెలకొంది. మేడిగడ్డ బ్యారేజి ఏడో బ్లాక్‌లో సాంకేతిక కారణాల వల్ల పియర్స్ కుంగినాయి. మేడిగడ్డ బ్యారేజి డిజైన్ల రూపకల్పన లోపభూయిష్టంగా ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి నిపుణుల కమిటి నివేదిక అర్పించింది. ప్లానింగ్,డిజైన్, క్వాలీటీకంట్రోల్ ఆపరేషన్ మెయింటెన్స్ విషయంలో తప్పిదాలు వుండటంతో మేడిగడ్డ బాధ్యులను ఎవ్వరిని కూడా వదలమని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఖరాఖండిగా ప్రకటించారు. వారం రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై జుడిష్యల్ విచారణవేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపిస్తామని ప్రకటించారు. కేంద్రమంత్రి బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సిబిఐతో విచారణజరుపాలని డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా బిజెపి, మోడి,కిషన్‌రెడ్డిపై తీవ్రమైన విమర్శలతో ఎదురుదాడికి దిగారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో మాట్లాడుతూ దొంగపై గజదొంగతో విచారణ జరిపించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కోరడం వెనుక డబ్బులు దండుకోవాలనే యావ తప్ప మరేమిలేదని నిందించారు. సిబిఐ విచారణ, జ్యుడిషియల్ విచారణ పై కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పరస్పరం నిందించుకుంటున్నా ఈ రెండు విచారణలలో ఏదైనా ఒక్కటి ముందుకు సాగుతుందా అనేది సామాన్యుడికి అనుమానం కలుగుతోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జీతోవిచారణ చేయడానికి ఒకరిని కేటాయించాలని హైకోర్టు ప్రధానన్యాయమూర్తికి లేఖరాయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దీని కోసం ముఖ్యమంత్రి మంత్రిమండలితో సోమవారం చర్చించే అవకాశం వుంది. తెలంగాణ ప్రభుత్వం సిట్టింగ్ జడ్జీ కేటాయించాలని కోరినా హైకోర్టుకు ఉన్న పనిభారం కారణంగా ప్రభుత్వ కోరిక తీర్చడం సాధ్యం కాదేమో. దేశవ్యాప్తంగా ప్రస్తుతం జ్యుడిషరీ వ్యవస్థపై ఉన్న పెండింగ్ భారం అధికంగా వుంది. సుప్రీమ్‌కోర్టులోనే ≫2

## రేషన్‌కార్డుకు కెవైసి తప్పనిసరి

### అప్‌డేట్‌కు ఈ నెలాఖరు వరకే గడువు



**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్‌కార్డు కావాలంటే తప్పనిసరిగా కేవైసి అందించాల్సిందే. లేకపోతే రేషన్‌కార్డు రద్దుకానుంది. రేషన్‌కార్డుకు కేవైసి సమర్పించేందుకు ప్రభుత్వం గడువు విధించింది. ఈ గడువు ప్రక్రియను జనవరి 31తో ముగియనుంది. బోగస్ రేషన్ కార్డుల ఏరివేతతో పాటు, సరుకుల దుర్వినియోగం అరికట్టేందుకు ప్రభుత్వం నో యువర్ కస్టమర్ పేరుతో రేషన్‌కార్డుల వెరిఫికేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2014 నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డుల ప్రక్షాళన చేపట్టలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రేషన్‌కార్డులో పేరున్న వారికి ప్రభుత్వం బియ్యం ≫2

## ఏప్రిల్‌లో టెట్!

### కసరత్తు చేస్తున్న విద్యాశాఖ

### ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే నోటిఫికేషన్



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోమరోసారి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)ను నిర్వహించనున్నారు. ఏప్రిల్ నెలలో టెట్ పరీక్షను నిర్వహించడం కోసం విద్యశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే ఇవ్వడం కోసం విద్యాశాఖ ప్రిపేర్ అవుతోంది. ఉపాధ్యాయుల ఎంపిక కోసం అర్హత పరీక్షగా టెట్‌ను నిర్వహిస్తారు. టెట్‌లో క్వాలిఫై అయితేనే టీచర్ పరీక్షకు అర్హత సాధిస్తారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇప్పటి వరకు నాలుగు సార్లు మాత్రమే టెట్ పరీక్షను నిర్వహించారు. 2016, 2017, 2022, 2023లో టెట్‌ను నిర్వహించారు. అయితే టెట్‌పరీక్షను ప్రతిఏడాది రెండు సార్లు నిర్వహించాలని ఉన్నప్పటికీ ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 10 సంవత్సరాల కాలంలో కేవలం 4 సార్లు మాత్రమే నిర్వహించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో టెట్ పరీక్షను నిర్వహించారు. మరోసారి ఈ ఏడాది ఏప్రిల్‌లో టెట్ పరీక్షను నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ టెట్ నిర్వహణ ప్రయారిటీ ≫2

## విద్యుత్ చార్జీలు పెంచాలా? వద్దా?



### రూ.25 వేల కోట్లు నష్టం భరించలేని ఖజానా

### మరో వైపు 200 యూనిట్ల ఉచిత భారం

### చార్జీలు పెంచాలంటున్న విద్యుత్ పంపిణీ సంస్థలు

### ఇరకాటంలో పడ్డ రేవంత్ సర్కార్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** రానున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపుపై సందిగ్దత నెలకొంది. చార్జీల పెంపునకు అనుమతి ఇవ్వాలా లేదా అనే దానిపై రేవంత్‌రెడ్డి సర్కార్ ఎటూ తేల్చుకోలేని ఇరకాటంలో పడింది. చార్జీలను పెంచాలని, లేకుంటే మరింత నష్టాలు తప్పవని విద్యుత్ పంపిణీ సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ 1 నుండి సెప్టెంబరు 20 వరకూ ఓపెన్ యాక్సెస్ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేసి, వాటిని వినియోగదారులకు సరఫరా చేసి చార్జీల కింద యూనిట్‌కు 1.95 రూపాయల చొప్పున సర్‌చార్జీ వసూలు చేయడానికి అనుమతి కోరుతూ పంపిణీ సంస్థలు ఇటీవల నియంత్రణ మండలికి ప్రతిపాదనలు సమర్పించాయి. వీటిపై ఫిబ్రవరి 9న మండలిబహిరంగ విచారణ నిర్వహించనుంది. ఈ పరిస్థితిలో 2024-25కు సంబంధించి ఈ నెలాఖరులోగా ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంది.తమ నష్టాలనుతగ్గించుకునేందుకు చార్జీలను పెంచడానికి తెలంగాణ ≫2

## ప్రజా'పాలన'పై సమీక్ష

### వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్న సిఎం

### కాళేశ్వరం, టిఎస్‌పిఎస్సీపైనా చర్చ..

### మంత్రులు, అధికారులతో నేడు సిఎం రేవంత్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి7:** సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో మంత్రులు,అధికారులతో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఊహించని స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. అలానే దరఖాస్తుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. దీంతో నిజమైన అర్హులను ఎలా గుర్తిస్తారు? తర్వాత చేసే కంప్యూటీకరణ ప్రక్రియ ఎలా ఉంటుంది? తదుపరి అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఆరు గ్యారెంటీల అమలుపై సోమవారం సచివాలయంలో సిఎం కీలక సమీక్ష నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావే శానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి శాంతికుమారితో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్యకార్యదర్శులు,కార్యదర్శులు,ఉమ్మడి జిల్లాలకు చెందిన నోడల్ అధికారులు,సిజిజి డైరెక్టర్ జనరల్,జిహెచ్‌ఎంసీ కమీషనర్ తదితర ఉన్నతాధికారులు ఈసమీక్ష సమావేశానికి హాజరుకానున్నారు. 8 రోజుల పాటు జరిగిన ప్రజాపాలన తదుపరి కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,25,84,383 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్‌కార్డులు, ఇతర అంశాలపై 19,92,747 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. రాష్ట్రంలోని 16,392 గ్రామ పంచాయతీలు,710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించగా, ఈ గ్రామ సభల్లో 1,11,46,293 మంది పాల్గొన్నారు. ఈ ప్రజాపాలనలో మొత్తం 3,714 అధికార బృందాలు పాల్గొని దరఖాస్తుల స్వీకరణకు 44,568 కౌంటర్లను ఏర్పా టు చేశారు. ఈ ప్రజాపాలన సజావుగా జరిగేందుకు పది ఉమ్మడి జిల్లాలు, జిహెచ్‌ఎంసీలోని ఐదు జోన్లకు ఒక్కొక్క సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక పర్యవేక్షణాధికారులుగా ప్రభుత్వం నియమించింది. ఈ దరఖాస్తులన్నింటినీ జనవరి 17వ తేదీలోగా డేటా ఎంట్రీని పూర్తి చేయాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించడం జరిగింది. పింఛన్లు రూ.4వేలకు పెంపు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ.500లకు సిలిండర్ పథకాలను త్వరలోసమీకరణ,కొత్త రేషన్‌కార్డులు,టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన,కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ వంటి అంశాలపై కూడా చర్చజరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో ప్రజాపాలనపై ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక విషయంలలో ఎవరిని నయమించాలనే చర్చ ఈ మీటింగ్‌లో జరుగనుంది. నెల రోజులపాలపై మాట్లాడే అవకాశంఉందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గ్యారంటీల అమలుపై చర్చ జరుగుతుందని సమాచారం. ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోంది. మరోవైపు వంద రోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దీంతో సమావేశంలో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టి పెట్టారు. ≫2


**సిట్టింగ్‌లను మార్చాల్సింది..**
జహీరాబాద్ ఎన్నికల సన్నాహక సమీక్షలో కెటిఆర్ 7లో


## 12 నుంచి 17 వరకు బడులకు సంక్రాంతి సెలవులు

### 18న పాఠశాలలు పునః ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నారు. 12 నుంచి 17 వరకు 6 రోజులపాటు సాంక్రాంతి సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్య శాఖ 2023-24 అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించింది. 2023 జూన్ 6న ఈ విద్యా సంవత్సరం 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించినఅకడమిక్ క్యాలెండర్‌లో జనవరి 12, 2024 నుంచి జనవరి 17, 2024 వరకు సంక్రాంతి సెలవులుగా ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కూడాఅకడమిక్ క్యాలెండర్‌ను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈనెల 12నుంచి 17వరకు సంక్రాంతి సెలవులు ఉండనున్నట్టు అర్థం అవుతోంది. అయితే ఇప్పటి వరకు కూడా పాఠశాల విద్య శాఖ తరపున సంక్రాంతి సెలవుల గురించి అధికారికంగా ప్రకటించ లేదు. అయితే ఇంటర్మీడియట్ శాఖ కూడా తన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించింది. అందులో జనవరి13 నుంచి16 వరకు సంక్రాంతి సెలవులు అని ప్రకటించిన నేపథ్యంలో శనివారం రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు ఈనెల13 నుంచి16 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రకటించారు. ఈ నెల 17న తిరిగి కాలేజీలు ప్రారంభమవుతాయని ప్రకటించారు.అలాంటి అధికారిక ప్రకటన పాఠశాల విద్య శాఖ నుంచి ఇప్పటి వరకు వెలువడలేదు.

## 10 ఎంపి స్థానాలపై ఫోకస్

### పార్లమెంటు ఎన్నికలకు బిజెపి వ్యూహం



ఆదివారం హైదరాబాద్‌లో సమీక్ష చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి పార్లమెంటు ఎన్నికలకు సిద్దమవుతుంది. ఈ దిశగా ముందస్తుగా సమావేశాలు మొదలయ్యాయి. రాష్ట్రంలో 10 ఎంపి స్థానాలే గెలుపే లక్ష్యంగా కసరత్తును ముమ్మరం చేసింది. ఇప్పటికే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి బిఆర్‌ఎస్ సమీక్షలు నిర్వహించడంతో పాటు తీవ్రస్థాయిలో కసరత్తును ముమ్మరం చేసింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటుల వారీగా మంత్రులను కో ఆర్డినేటర్లుగా నియమించింది. బిజెపి సైతం కసరత్తును ముమ్మరం చేసింది. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునిల్ బన్సాల్‌లు ఇటీవల నియమించిన కమిటీల సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియాతో పాటు పలుకమిటీలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వ్యూహారచనపై సమీక్షించారు. అదేవిధంగా సోమవారం కూడా పలు కమిటీలతో సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా తరుణ్‌చుగ్ సైతం సోమవారం రాష్ట్రానికి రానున్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పిఎం విశ్వకర్మయోజన, వికసిత భారత్, నవయువ ఓటర్స్, కమల్ వికాస్ తదితర 10 కమిటీతో సమావేశం జరగనుంది. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఈ కమిటీలతో సమావేశం నిర్వహించనుంది. మరోవైపు, బిజెపి మళ్లీ చేరికల సమన్వయం కమిటీలతో చర్చించనున్నారు. పార్లమెంటు ఎన్నికల వరకు ఈ కమిటీలో సమన్వయం చేసుకుంటూ పనిచేయాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో 10 ఎంపి స్థానాలే టార్గెట్‌గా బిజెపి వ్యూహాలు రచిస్తుంది. మరోసారి కేంద్ర మంత్రులు కూడా రాష్ట్రంలో పర్యటించే అవకాశాలు ఉన్నాయని నేతలు అంటున్నారు.

## పోస్టింగుల కోసం పైరవీలు!

### ఐపిఎస్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దిగువ కేడర్



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువు తీరడంతో పోలీసు శాఖలో కీలకంగా వుండే డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్ల పోస్టింగుల కోసం లాబీయింగ్ మొదలయ్యింది. కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు కీలక స్థానాలకు ఐపిఎస్ అధికారులను బదిలీ చేయడం తెలిసిందే. ఇదే సమయంలో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించే డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్ల బదిలీల విషయంలో ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. గత సర్కారు హయాంలో బిఆర్‌ఎస్‌కు అనుకూలంగా వుండే అధికా రులు, ఒక సామాజిక వర్గం వారికే ప్రాధాన్యం దక్కిందనే విమర్శలు వుండడం విదితమే. ఈ క్రమంలో అప్పట్లో అన్యాయం జరిగిందని భావిస్తోన్న క్షేత్రస్థాయి అధికా రులు ఇప్పుడు తమకు న్యాయం చేయాలని కొత్త సర్కారును కోరాలని ఇదివరకే నిర్ణయించారు. ఇందులో పెద్ద సంఖ్యలో అధికారులు ఏళ్ల తరబడి లూప్‌లైన్‌లకే పరి మితమైన వారు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయసాగారు. వీరంతా ఇప్పుడు తమకు మంచి పోస్టింగులు కావాలని లాబీయింగ్ మొదలు పెట్టారని సమాచారం. పోలీసు శాఖలో పోస్టింగుల కోసం సిఫార్సు లేఖలు ఇచ్చేది లేదని, సమర్థత ఆధారంగానే పోస్టింగులు వుంటాయని సిఎం రేవంత్ రెడ్డి మొదట్లోనే బహిరంగంగా వెల్ల డించడంతో లాబీయింగ్ చేస్తున్న అధికారులు కీలక స్థానాల్లో వున్న ఐపిఎస్ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నట్లు తెలిసి ంది. గత సర్కారు ఏలుబడిలో ఎవరెవరు ప్రాధాన్యత కలిగిన పోస్టులు పొందారు...? వీరంతా ఎంతకాలం ఆ పోస్టుల్లో కొనసాగారు...? వీరు పనిచేసిన ≫2



అహ్మదాబాద్‌లో ఆదివారం అంతర్జాతీయ పతంగ్‌ల పండుగను ప్రాంభించిన గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# పోస్టింగుల కోసం పైరవీలు!

కాలంలో వీ రిపై వచ్చిన అవినీతి ఆరోపణలు ఏమిటీ...? విచారణ నుంచి ఎలా తప్పించుకున్నారు...? ఇందుకుగానూ వీరికి సహకరించిన నేతలు ఎవరు...? అనే వివరాలను కొ ందరు లాబీయింగ్ చేబట్టిన డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు సదరు ఐపిఎస్ అధికారుకు వెల్లడించినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు సరైర పోస్టింగ్ లభించని అనేక మంది డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు కూడా లాబీయింగ్ చేస్తున్న వారిలో వున్నారని తెలుస్తోంది. గతంలో డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్ల పోస్టింగులు లభించాలంటే కచ్చితంగా లోకల్ ఎంఎల్ఏ లేదా జిల్లా మంత్రి సిఫార్సు కచ్చితంగా కావాలనే నిబంధన వుండేదని తీవ్రమైన ఆరోపణలు వుండేవి. ఈ విషయా లను అప్పట్లో కొందరు పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలు మీడియాతో స్వయంగా అంగీకరించడం గమనార్హం. సిఫార్సు లేఖలకుగానూ డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్ల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు పది లక్షల రూపాయల నుంచి 25 లక్షల రూపాయల వరకు వసూలు చేసేవారని కూడా తీవ్రమైన ఆరోపణలు వచ్చేవి. ఈ క్రమంలోనే అంతేసి డ బ్బులు ఇవ్వలేని డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు సుధీర్ఘకాలంగా లూప్‌లైన్ విభాగాలకే పరిమితమయ్యారనే వాదన కూడా వుంది. ఈ వాదనకు బలం చేకూరే విధంగా 1995 ,1996 బ్యాచ్ అధికారులు డిఎస్‌పిలుగా ఒక సబ్ డివిజన్‌లోనూ ఉద్యోగాలు చేయలేని వారు పదుల సంఖ్యలో వుండడం విశేషం, ఆ తరువాతి బ్యాచ్‌లకు చెందిన ఇ న్‌స్పెక్టర్లలో అనేక మంది ఒక్క పోలీసు స్టేషన్‌కు కూడా స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా పనిచేయని వారు కూడా వుండడం మరో విశేషం. వీరిలో అనేక మంది సర్వీస్ రికార్డు లో ఎలాంటి రిమార్క్ లేని వారు కావడం గమనార్హం. ఇలా ఎందుకు జరిగిందనే దానికి ఎస్‌పిలు, కమిషనర్ల వద్ద గతంలో సమాధానాలు వుండేది కాదు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే గతంలో అన్యాయం జరిగిందనే భావనతో వున్న అనేక మంది డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు తమకు న్యాయం చేయాలని సర్కారును నేరుగా కోరేందుకు సిద్ద మవుతున్నారు. అయితే ఈ విషయంలో వారు పోలీసు శాఖలో కీలక హోదాల్లో వున్న నిజాయితీ అధికారులుగా పేరొందిన ఐపిఎస్ అధికారులను ఆశ్రయించారు. మా కు ఎలాగైనా న్యాయం చేయాలని, సిఫార్సు లేఖలకు ప్రాధాన్యం ఇవ్వమని సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పడం. ఎవరనైనా సిఫార్సు లేఖలు తెస్తే వారి సంగతి చూస్తాం అని ఎస్‌పిలు, కమిషనర్లు మీడియాకు బహిరంగంగా చెప్పడంతో మీరే...మమ్మల్ని ఆదుకోవాలని పలువురు డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు కీలక హోదాల్లో వున్న ఐపి ఎస్ అధికారులను వేడుకుంటున్నారు. ప్రస్తుత సర్కారులో కీలక హోదాల్లో వున్న ఈ ఐపిఎస్ అధికారులకు ప్రాధాన్యం దక్కడంతో క్షేత్రస్థాయిలో వున్న డిఎస్‌పిలు, ఇన్ స్పెక్టర్లు నిత్యం వారి చుట్టూ తిరుగుతూ పోస్టింగుల కోసం వేడుకోసాగారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగే వీలుండడంతో గత సర్కా రు హయాంలో అన్యాయానికి గురైన క్షేత్రస్థాయిలోని డిఎస్‌పిలు, ఇన్ స్పెక్టర్లు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేయసాగారు. వీరి వినతులపై కీలక హోదాల్లో వున్న ఐపి ఎస్ అధికారులు ఎలా స్పందిస్తున్నారనేది తెలియరావడం లేదు. అయితే గతంలో అన్యాయానికి గురై పోస్టింగుల కోసం లాబీయింగ్ చేస్తున్న క్షేత్రస్థాయిలోని డిఎస్‌పి లు, ఇన్‌స్పెక్టర్లకు త్వరలో జరిగే బదిలీలలో న్యాయం జరిగే అవకాశాలున్నాయని వార్తలు వినవస్తున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ద్వాదశి రా.12.00, అనూరాధ రా.10.02
వ.రా.3.26-4.59,దు.మ.12.43-1.28
2) మ.2.57-3.42, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం :** రుణ బాధలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆస్తి వివాదాలు తీరుతాయి.

**తుల :** విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు. ఆర్థికపరంగా బాగుంటుంది.

**వృశ్చికం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**ధనుస్సు :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. దైవదర్శనం.

**మకరం :** విలువైన, వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం :** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 912647
2nd Prize Rs.7000/- 37621
3rd Prize Rs.3500/-
12428 14334 24482 29848 45566
76052 76061 79327 85280 95878
4th Prize Rs.200/-
1901 2036 4390 5441 6396 6856 8218
8231 9725 9778
5th Prize Rs.100/-
0174 1304 1817 2308 3028 3551 3806
5797 8121 8358
6th Prize Rs.50/-
0026 1859 3037 4600 6491 8224 9534
0037 1898 3112 4700 6498 8299 9718
0114 2033 3139 4818 6750 8594 9754
0365 2096 3170 4936 6757 8761 9793
0462 2263 3334 5247 6779 8787 9798
0497 2272 3553 5363 6947 8854 9827
0562 2418 3581 5614 7177 9171 9833
0618 2471 3951 5622 7500 9237 9860
0806 2591 3995 5967 7577 9277 9896
0860 2707 4000 5990 7644 9350 9920
0911 2720 4070 6053 7704 9362
0962 2775 4164 6155 7825 9385
1214 2795 4308 6366 8004 9421
1291 2960 4532 6394 8010 9507
1301 3033 4541 6404 8140 9522

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 123881
2nd Prize Rs.7000/- 57641
3rd Prize Rs.3500/-
00674 11959 30355 36493 37635
51866 68043 68451 73814 81585
4th Prize Rs.200/-
0394 0539 0970 3206 3331 6754 7542
7576 8001 9831
5th Prize Rs.100/-
1856 2261 2607 3571 3671 3905 4978
6162 6553 8429
6th Prize Rs.50/-
0146 0942 2421 3628 5171 7157 8765
0161 0999 2443 3636 5443 7361 8791
0249 1046 2498 3680 5586 7379 9066
0285 1047 2639 4271 5650 7529 9089
0461 1179 2737 4303 5659 7621 9258
0475 1200 2754 4337 6029 8065 9276
0493 1353 2951 4381 6051 8099 9346
0513 1608 3047 4402 6057 8128 9415
0537 1644 3132 4405 6253 8173 9528
0654 1668 3249 4505 6363 8265 9863
0685 1732 3296 4745 6554 8314
0701 1774 3298 4805 6579 8434
0773 1792 3504 4831 6638 8522
0802 2005 3514 4843 6706 8620
0926 2278 3601 4888 6953 8668

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:07/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 473571
2nd Prize Rs.7000/- 45852
3rd Prize Rs.3500/-
15451 20480 30043 38439 42297
52809 65465 69845 85639 95256
4th Prize Rs.200/-
1766 1792 2007 2390 3790 5157 5321
6665 7638 8353
5th Prize Rs.100/-
3480 3688 4005 4083 6266 7159 7793
9037 9372 9617
6th Prize Rs.50/-
0039 1243 3101 4580 6362 8406 9335
0086 1246 3202 4629 6495 8528 9375
0224 1370 3383 4641 6598 8597 9393
0281 1385 3605 4667 6605 8643 9399
0328 1445 3644 4758 7085 8743 9457
0380 1459 3745 4767 7423 8745 9745
0567 1526 3785 4928 7451 8809 9799
0883 1976 3912 5291 7684 8881 9832
0930 2246 3970 5708 7705 8964 9943
0944 2267 4094 5928 7764 9113 9990
0970 2719 4102 6205 7834 9127
1119 2779 4127 6225 8076 9142
1137 2865 4496 6242 8152 9241
1143 2874 4532 6279 8156 9296
1156 2997 4564 6300 8195 9312

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 537960
2nd Prize Rs.7000/- 33835
3rd Prize Rs.3500/-
13627 21144 30166 38023 49033
50973 73381 83664 86376 93856
4th Prize Rs.200/-
1886 5098 5808 6008 6009 6526 7161
7274 8357 8804
5th Prize Rs.100/-
0427 2763 3054 4622 4856 6167 6580
8447 8549 8947
6th Prize Rs.50/-
0107 1739 2765 4628 6207 7804 8944
0252 1771 2778 4689 6237 7855 8952
0334 1791 2868 4699 6313 7933 8989
0354 1796 2903 4853 6420 8042 9230
0366 2037 2952 5041 6504 8153 9258
0419 2234 3064 5094 6518 8183 9285
0667 2281 3171 5393 6647 8189 9308
0832 2295 3448 5403 6899 8388 9458
1110 2335 3606 5535 7120 8394 9701
1118 2338 3678 5670 7160 8502 9802
1128 2347 3891 5708 7232 8711
1380 2378 3960 5753 7243 8800
1389 2469 4019 5936 7553 8806
1556 2565 4161 6084 7603 8819
1706 2687 4435 6114 7613 8861

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 213173
2nd Prize Rs.7000/- 18161
3rd Prize Rs.3500/-
05661 08919 20735 32668 41570
43296 55591 63522 67284 94501
4th Prize Rs.200/-
0010 0535 1541 1709 3391 3979 4162
7958 9096 9823
5th Prize Rs.100/-
0100 0623 2192 2474 4193 4562 6618
7479 7686 9913
6th Prize Rs.50/-
0009 1763 3355 5437 6401 7639 9062
0131 1784 3590 5522 6409 7668 9198
0188 1821 3750 5606 6480 7895 9269
0513 1956 3782 5649 6517 7913 9273
0600 2027 3911 5733 6538 7919 9312
0621 2031 4091 5859 6591 7995 9358
0812 2077 4279 5894 6651 8019 9608
0958 2728 4369 5988 6657 8042 9691
1020 2741 4376 5992 6667 8303 9866
1049 2799 4991 6031 6692 8363 9968
1158 3073 5025 6181 6736 8518
1355 3152 5054 6264 6748 8563
1556 3160 5091 6329 6963 8771
1734 3184 5178 6335 7082 8787
1760 3327 5277 6393 7216 8906

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 768339
2nd Prize Rs.7000/- 34136
3rd Prize Rs.3500/-
14937 26485 38994 43652 48962
51658 59572 71934 91916 96890
4th Prize Rs.200/-
0250 6646 6761 6939 8169 8734 9157
9404 9650 9788
5th Prize Rs.100/-
1955 2290 2751 4093 4784 4802 6103
6200 7783 9721
6th Prize Rs.50/-
0272 1139 2167 3565 5225 6732 9285
0301 1156 2356 3575 5341 6916 9355
0391 1256 2357 3587 5578 7047 9412
0392 1274 2485 3596 5630 7065 9413
0412 1280 2577 3632 5702 7135 9440
0458 1357 2601 3911 5745 7504 9494
0461 1618 2733 4025 6024 7930 9779
0475 1679 2884 4337 6028 8150 9855
0483 1823 3008 4381 6283 8224 9869
0540 1936 3078 4383 6331 8289 9885
0628 1953 3093 4517 6363 8560
0824 1972 3230 4605 6419 8567
0830 2018 3235 4616 6559 8579
0864 2023 3304 5175 6580 8877
1133 2138 3477 5217 6653 9218

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 329136
2nd Prize Rs.7000/- 74152
3rd Prize Rs.3500/-
24316 27848 30322 32789 36969
38953 45469 63471 87354 93706
4th Prize Rs.200/-
0138 0513 0806 2967 3017 3106 3953
4568 5613 8501
5th Prize Rs.100/-
1462 2130 2465 3242 4528 6404 6806
7291 7323 7654
6th Prize Rs.50/-
0074 1885 3695 5232 6158 7843 8919
0136 1887 3847 5393 6192 7936 9128
0508 2167 3976 5443 6255 8083 9230
0528 2254 4123 5498 6300 8144 9396
0595 2419 4137 5545 6342 8306 9652
0826 2466 4196 5744 6464 8354 9669
1157 2504 4219 5792 6493 8577 9757
1274 2557 4222 5852 6556 8599 9765
1345 2681 4255 5877 6861 8615 9912
1402 2709 4631 5897 7056 8707 9983
1405 2835 4662 5930 7367 8737
1620 3166 4775 5943 7539 8771
1647 3316 4933 6029 7628 8788
1697 3322 4999 6065 7645 8806
1859 3613 5210 6151 7691 8819

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 843187
2nd Prize Rs.7000/- 17220
3rd Prize Rs.3500/-
04599 13775 17611 30768 64972
74658 79715 82073 89152 90347
4th Prize Rs.200/-
0809 3389 5024 6489 7387 7555 7992
8319 8465 9699
5th Prize Rs.100/-
0172 0824 1360 1774 2928 3922 4566
6115 6621 7715
6th Prize Rs.50/-
0088 1967 3743 4898 6168 7393 8992
0119 2039 3745 5007 6335 7400 9018
0644 2196 3886 5044 6483 7463 9091
0717 2242 3966 5165 6521 7508 9239
0842 2297 4133 5243 6541 7767 9361
0900 2360 4162 5268 6579 7991 9572
1063 2605 4242 5382 6634 8199 9788
1236 2667 4246 5565 6827 8208 9860
1349 2774 4274 5572 6845 8273 9863
1385 3080 4297 5595 6951 8467 9922
1615 3135 4409 5811 7052 8605
1799 3173 4438 5818 7191 8737
1805 3204 4669 5998 7248 8863
1844 3705 4740 6004 7301 8940
1893 3740 4775 6096 7375 8984

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 658792
2nd Prize Rs.7000/- 54244
3rd Prize Rs.3500/-
22900 33939 56694 85865 86640
89218 93227 93254 95581 96286
4th Prize Rs.200/-
0085 0625 1644 2129 2611 3958 4824
6588 7418 9324
5th Prize Rs.100/-
0353 0458 1187 1235 4062 5909 6145
6492 8567 9431
6th Prize Rs.50/-
0014 1166 2764 4127 4751 6701 8577
0203 1190 2777 4153 5038 7010 8591
0334 1342 2956 4199 5057 7195 8794
0364 1345 3051 4241 5113 7257 9052
0379 1346 3262 4257 5398 7297 9064
0397 1411 3359 4320 5421 7441 9433
0454 1688 3530 4361 5444 7516 9580
0516 1715 3614 4367 5501 7682 9800
0553 1740 3827 4409 5641 7730 9827
0663 2109 3848 4624 5645 8111 9928
0982 2122 3876 4625 5681 8192
1003 2189 3904 4684 5841 8251
1019 2288 3951 4722 5847 8420
1082 2300 3976 4734 5900 8431
1140 2498 4107 4742 6065 8445

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 752177
2nd Prize Rs.7000/- 32900
3rd Prize Rs.3500/-
03533 07240 26035 32169 33325
56303 64566 67146 91412 97047
4th Prize Rs.200/-
1382 1607 2541 3163 3546 4449 6041
8085 8668 8733
5th Prize Rs.100/-
0799 0835 3256 4478 5203 5564 6731
8882 9174 9328
6th Prize Rs.50/-
0078 1306 3575 5033 6459 7579 8909
0154 1574 3591 5164 6573 7613 9063
0167 1596 3593 5306 6703 7639 9318
0251 1795 3760 5353 6821 7910 9371
0312 1824 3879 5464 6864 8127 9399
0475 1881 3882 5498 6944 8133 9606
0507 1908 3973 5557 6966 8189 9649
0519 2069 4168 5686 6979 8301 9709
0594 2190 4238 5738 7070 8303 9827
0816 2519 4339 5928 7078 8389 9857
0884 2860 4479 5958 7286 8480
1060 3019 4554 6140 7295 8499
1205 3051 4638 6182 7321 8591
1226 3077 4646 6393 7497 8614
1243 3327 4899 6447 7522 8763

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 169613
2nd Prize Rs.7000/- 71642
3rd Prize Rs.3500/-
14487 14968 25893 36924 47849
58628 69128 71311 82562 93526
4th Prize Rs.200/-
3139 5040 5104 5622 6018 6759 6950
7176 9197 9820
5th Prize Rs.100/-
0353 0568 1548 2769 4137 5580 6159
6792 8325 8842
6th Prize Rs.50/-
0029 1363 3024 4585 5699 7474 8840
0140 1634 3254 4616 5833 7551 8926
0218 1661 3409 4705 5942 7612 8947
0359 1728 3646 4922 5950 7617 9289
0720 2017 3656 5039 6248 7714 9399
0756 2109 3697 5089 6398 7734 9404
0815 2158 3860 5216 6479 7787 9627
1015 2250 4135 5259 6620 8026 9715
1024 2433 4213 5260 6897 8052 9716
1055 2471 4244 5294 7102 8226 9973
1155 2514 4282 5407 7120 8243
1179 2515 4372 5411 7150 8406
1187 2784 4383 5478 7317 8427
1278 2982 4472 5500 7433 8435
1332 3009 4562 5664 7453 8629

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 824165
2nd Prize Rs.7000/- 35961
3rd Prize Rs.3500/-
13471 24391 35549 46782 57463
68668 79605 79811 81414 92930
4th Prize Rs.200/-
0598 1756 1980 4177 4273 4947 5330
5690 8036 8916
5th Prize Rs.100/-
0434 0456 1722 2937 5894 6082 6308
7629 8502 8516
6th Prize Rs.50/-
0060 1666 2982 4597 6184 7592 8571
0171 1745 3037 4708 6237 7667 8674
0194 1751 3181 4772 6275 7685 8981
0325 1976 3267 4886 6302 7686 9070
0335 2078 3590 4955 6426 7687 9120
0396 2351 3683 5035 6500 7741 9308
0405 2358 3806 5195 6642 7743 9489
0467 2363 3875 5242 6873 7780 9712
0547 2414 3997 5453 6977 7887 9713
0730 2551 4096 5507 7006 8100 9765
0772 2610 4194 5520 7011 8212
0806 2622 4255 5633 7112 8260
1003 2628 4462 5844 7375 8286
1057 2669 4581 5849 7402 8301
1178 2924 4582 6103 7541 8495

# ప్రజా'పాలన'పై సమీక్ష

అత్యధిక సీట్లు గెలిచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే పిసిసి సమావేశం నిర్వహించారు. సోనియ తెలంగాణ నుంచి పోటీ చేయాలని నిర్ణయించారు. ఈఎన్నికల్లో మరింత ముందుకు సాగేందుకు ఈ సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

**జిల్లాలవారీగా దరఖాస్తులు (లక్షల్లో)**

| జిల్లా | లక్షలు |
|---|---|
| హైదరాబాద్ | 13.7 |
| రంగారెడ్డి | 10.2 |
| మేడ్చెల్ రంగారెడ్డి | 9.2 |
| నల్లగొండ | 6.1 |
| నిజామాబాద్ | 5.9 |
| ఖమ్మం | 5.5 |
| సంగారెడ్డి | 4.4 |
| సూర్యపేట | 4.2 |
| జగిత్యాల | 3.9 |
| సిద్దిపేట | 3.8 |
| భద్రాద్రి కొత్తగూడెం | 3.7 |
| కరీంనగర్ | 3.5 |
| వరంగల్ | 3.3 |
| మహబూబ్‌నగర్ | 3.2 |
| వికారాబాద్ | 3.1 |
| మహబూబాబాద్ | 3.1 |
| కామారెడ్డి | 3.1 |
| హనుమకొండ | 2.93 |
| మంచిర్యాల | 2.83 |
| నిర్మల్ | 2.80 |
| పెద్దపల్లి | 2.73 |
| యాదాద్రి భువనగిరి | 2.69 |
| ఆదిలాబాద్ | 2.65 |
| రాజన్న సిరిసిల్ల | 2.54 |
| నారాయణపేట్ | 2.20 |
| జనగాం | 2.15 |
| వనపర్తి | 2.09 |
| నాగర్‌కర్నూల్ | 1.95 |
| జోగులాంబ గద్వాల | 1.95 |
| కుమురంభీమ్ ఆసిఫాబాద్ | 1.82 |
| జయశంకర్ భూపాలపల్లి | 1.46 |
| ములుగు | 1.10 |

# విద్యుత్ చార్జీలు పెంచాలా? వద్దా?

ప్రభుత్వం అనుమతించవచ్చని పంపిణీ సంస్థలు ఆశతో ఎదురు చూస్తుండగా, అయితే అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. మరో రెండు, మూడు నెలలో లోక్‌సభ సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవాలనే ఊపుతో ఉన్న సమయంలో విద్యుత్ చార్జీలు పెంపు తెరముందుకు రావడం కాంగ్రెస్ ప్రభుత్వం ఇరకాటంలో పడినట్లయింది. పెంచితే ప్రజల నుండి వ్యతిరేకత రావడంతో పాటు, ముఖ్యంగా ప్రతిపక్షాల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని భావిస్తోంది. అదే సమయంలో పంపిణీ సంస్థలకు వస్తున్న దాదాపు 25 వేల కోట్ల రూపాయల నష్టాలను ప్రభుత్వం భరించే పరిస్థితి కూడా లేకుండా ఉంది. దీనికి తగినట్లుగా అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలు చేయాల్సి ఉండగా, అందుకు దాదాపు 3,500 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని అంచనా. ఈ మొత్తాన్ని విద్యుత్‌న పంపిణీ సంస్థలకు సర్దుబాటు చేయడమే పెద్ద సవాలు కానుంది. ఈ పరిస్థితుల్లో విద్యుత్ చార్జీల పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. కాగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలికి ఈ నెలాఖరులోగా సమగ్ర ఆదాయ అవసరాలు (ఏఆర్ఆర్)కు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంది. ఇందుకు అనుగుణంగా విద్యుత్ చార్జీల పెంపు టారిఫ్‌లపై కసరత్తు చేస్తున్న పంపిణీ సంస్థలు గృహ అవసరాల నిమిత్తం వినియోగించే కరెంట్‌కు యూనిట్‌కు కనీసం 35 నుండి 47 పైసలు వరకూ పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలకు సంబంధించి 55 పైసల నుండి 80 పైసల వరకూ పెంచేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు సమాచారం. వీటిలో కూడా యూనిట్ల వాడకం ఆధారంగా చేసుకుని కేటగిరి వారీగా టారిఫ్‌లను నిర్ధారించే ప్రక్రియపై కసరత్తు జరుగుతోంది. రోజు రోజుకూ అప్పులు, నష్టాలు పెరిగిపోతున్న నేపథ్యంలో విద్యుత్ చార్జీలు పెంచకపోయినట్లయితే నిలదొక్కుకోవడం కష్టమని పంపిణీ సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. విద్యుత్ కొనుగోలు, అప్పులు చెల్లించేందుకు పంపిణీ సంస్థలకు వార్షిక సబ్సిడీగా 25 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం సమకూర్చాలిన సుంటుందని చెబుతున్నాయి. ఇప్పటికే 2023-24 అంచనా బడ్జెట్‌లో విద్యుత్ పంపిణీ సంస్తలకు సబ్సిడీలకు చెల్లించే నిమిత్తం 11 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. చార్జీలు పెంచకపోయినట్లయితే 2024-25లో కనీసం 25 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంటుంది అంచనా వేస్తున్నాయి. గత అక్టోబరు నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు 81,516 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయని, పేరుకు పోయిన నష్టాలు 62,461 కోట్ల రూపాయలకు పెరిగినట్లు ఇటీవల అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ చార్జీల పెంపు విషయం కాంగ్రెస్ సర్కార్‌కు పెద్ద తలనొప్పిగా తయారయింది.




మనాలిలో ఆదివారం జరిగిన మిస్ వింటర్ పోటీల్లో విజేత నిషా ఠాకూర్‌తో రన్నర్లు

# ఏప్రిల్‌లో టెట్!

కేవలం పదోన్నతులు పొందాలనుకునే ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉద్దేశించి నిర్వహించాలని సర్కార్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. అందుకు కారణంగా ఎస్‌జీటీలుగా ఉన్న వారు టెట్ క్వాలిఫై అయి పదోన్నతులు పొందే అవకాశం ఉంటుంది. పదోన్నతులు పొందిన తరువాత రాష్ట్రంలో ఎస్‌జీటీల్లో ఏర్పడే ఖాళీలు ఎన్ని అనేది తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయనేది స్పష్టమవుతోంది. ఇప్పటికే ఉపాధ్యాయుల పోస్టులు ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలిసిన నేపథ్యంలో.. వాటితోపాటు ప్రమోషన్ల ద్వారా వచ్చే ఖాళీలు ఎన్ని ఉన్నాయో తెలుస్తుందని.. దాంతో రాష్ట్రంలో మొత్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలు తెలుస్తాయని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రమోషన్లు పొందే ఉపాధ్యాయులకు అబ్ధి పొందేలాగా ఉంటుందని భావించిన సర్కార్ ఈ ఏడాది ఏప్రిల్‌లో టెట్ పరీక్షను నిర్వహించాలని భావిస్తోంది. అయితే ఈ టెట్ పరీక్ష కేవలం ప్రమోషన్లు పొందే ఉపాధ్యాయులకే కాదు.. జనరల్‌గా నిర్వహించే టెట్‌లాగేనే నిర్వహిస్తారు. అలా టెట్ నిర్వహించడంతో ఇటు నిరుద్యోగులతోపాటు పదోన్నతులు పొందాలనుకునే ప్రభుత్వ ఉపాధ్యాయులు టెట్ పరీక్షకు హాజరు కానున్నారు. రాష్ట్రంలో 60వేల మంది ఎస్‌జీటీలు ఉంటారు. వారిలో ప్రమోషన్ పొందే వారు టెట్ పరీక్షను రాస్తారు. గత ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు 2008, 2012, డీఎస్సీలతోపాటు 2017లో టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష(టీఆర్‌టీ)లో అర్హత సాధించి ఎస్‌జీటీలు ఉన్నవారు సుమారు 20వేల మంది వరకు టెట్ పరీక్షను రాయగా.. వారిలో సుమారు 10వేల మందికిపైగా క్వాలిఫై అయ్యారు. వారు కాకుండా ఇంకా చాలా మంది పదోన్నతులు పొందే వారు ఉన్నందున టెట్‌ను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఇప్పటికే విద్యాశాఖ అధికారులను సర్కార్ ఆదేశించడంతో ఇప్పటికే డీఈవోలు జిల్లాల్లో ఉన్న ఉపాధ్యాయులు అవుట్ రైట్ ఖాళీలతోపాటు పదోన్నతులు పొందితే ఏర్పడే ఖాళీలను కూడా తీసుకుంటున్నారు. ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్నందున ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఫిబ్రవరి చివరి వారంలో ఇస్తారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి చివరి వారంలో వచ్చే ఎన్నికల షెడ్యూల్ కంటే ముందుగానే టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని సర్కార్ భావిస్తోంది. నోటిఫికేషన్‌ను ఎన్నికల షెడ్యుల్ కంటే ముందుగానే ఇచ్చి.. ఏప్రిల్‌లో టెట్‌ను నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఏప్రిల్‌లో కాకపోతే మే నెలలోనే టెట్‌ను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను సైతం కసరత్తు చేస్తున్నారు.

# కార్పొరేషన్లకు నిధుల కొరత

సాగు నీటి ప్రాజెక్టులతోపాటు, ఇతర అవసరాలకు అప్పులు చేయడానికి అప్పటి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్, హౌసింగ్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కారొ ్పరేషన్, కాళేశ్వరం కార్పొరేషన్ వంటి వాటిని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా దాదాపు రూ.84 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించింది. ఇందుకు గత రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది. ఈవిధంగా కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా రూ.24 వేల కోట్లు, మిషన్ భగీరధ, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ కోసం రూ.20 వేల కోట్లు, దేవాదుల కార్పొరేషన్ నుండి రూ.20 వేల కోట్లు, హౌసింగ్ కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్లు, పాలమూరు, రంగారెడ్డి కార్పొరేషన్ ద్వారా రూ.10 వేల కోట్లు అప్పులు చేసింది. అయితే ఎఫ్ఆర్‌బిఎం ప్రకారం అదనంగా అప్పులు చేయడానికి కేంద్రం నిరాకరించింది. అంతేకాకుండా చేసిన అప్పులను బడ్జెట్ కేటాయింపు నుండి చెల్లించే విషయంలో ఆంక్షలు విధించింది. దీంతో ఈ అప్పులే ఆయా కార్పొరేషన్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కార్పొరేషన్ల అప్పులకు బడ్జెట్ ద్వారా చెల్లింపులు చేస్తే వాటిని ఎఫ్ఆర్ఎంబి పరిధికి లోబడి చేసిన అప్పులు గా పరిగణిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సంబంధిత కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి. ఈ లోపు అసెంబ్లీ ఎన్నికలు రావడం, రేవంత్‌రెడ్డి సర్కార్ బాధ్యతలు చేపట్టడంతో ప్రసుత్తం ఈ కార్పొరేషన్లను కొనసాగిస్తారా లేక రద్దు చేస్తారా అనేది ప్రశ్నార్థకమవుతోంది. మరోపక్క వీటి నిర్వహణ ప్రభుత్వానికి పెద్ద భారంగా తయారైంది. చేతి నిండా వీటికి పనులు లేక, మరోపక్క నిధులు రాక, అప్పులు చేసే పరిస్థితి లేక అవి దయనీయంగా కొట్టుమిట్టాడుతున్నాయి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తలనొప్పిగా పరిణమించింది.

# మేడిగడ్డ జ్యుడిషియల్ విచారణపై అనిశ్చితి

2022లో 69598 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, తెలంగాణ హైకోర్టులో 9,14,226 కేసులు పెండింగ్‌లో వున్నాయి. ఇందులో సివిల్ కేసులు 3,49,257 క్రైమ్ కేసులు 5,64,969 పెండింగ్ వున్నాయి. తెలంగాణ హైకోర్టులో 42మంది జడ్జీలు పోస్టులు సాంక్షన్‌పోస్టులు వుండగా అందులో 26మంది మాత్రమే ప్రస్తుతం పనిచేస్తున్నారు. 16 జడ్జీపోస్టులు ఖాళీగా వున్నాయి. మెరుపు వేగంతో బాధితులకు న్యాయం జరుపాలనే ఉద్దేశ్యంతో దేశంలో కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు నెలకొల్పిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పరిస్థితి నానాటికి తీసికట్టు నాగంబొట్టులా మారినాయి. 2023 సంవత్సరంలో దేశంలో 848 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు వుంటే వాటికి ఆయా రాష్ట్రప్రభుత్వాలు నిధులు సమకూర్చకపోడంతో ఒక జుడిషియల్ ఆఫీసర్, ఏడుగురు సపోర్టింగ్ స్టాఫ్ నియమించుకోని దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయి.

దేశంలో 2015 నుంచి 2022 వరకు 1800 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశారు. ఇందులో ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ చిల్డ్రన్ అఫెన్స్ కోసమే ఏర్పాటైన 411 కోర్టులకు రాష్ట్రప్రభుత్వాలు నిధులు నియామకాలు చేయకపోవడంతో 83శాతం కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు నుంచి మొదలు కొని జిల్లా కోర్టు వరకు అనేక ఖాళీలు వున్న ప్రస్తుత పరిస్థితిలో మేడిగడ్డపై విచారణ సాధ్యమా అనే సంశయం నెలకొంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పై విచారణ పరిధి మేడిగడ్డకు మాత్రమే పరిమితం చేస్తారా లేక మొత్తం మూడు బ్యారేజిలు దానిపై ఆధారపడిన 15 రిజర్వాయర్లను కూడా సిట్టింగ్ జడ్జీ విచారణ పరిధిలోకి తీసుకొస్తారా అనే అంశంపై కూడా ఎటూ తేల్చలేని అనిశ్చితి కొనసాగుతోన్నది.

# రేషన్‌కార్డుకు కెవైసి తప్పనిసరి

పంపిణీ చేస్తూ వస్తున్నది. గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా ఎంతో మంది చనిపోగా, మరికొందరు వివాహాలు చేసుకుని అత్తారింటికి వెళ్లగా, మరికొంత మంది కొత్తకాపురాలు పెట్టారు. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం కెవైసి నిర్వహిస్తుంది. ప్రస్తుతం రేషన్‌కార్డుల్లో పేరున్న వారంతా వేలిముద్రలు వేయాలని స్పష్టం చేసింది. దీంతో రెండు నెలలుగా రేషన్ దుకాణాల్లో డీలర్లు ఈ కెవైసి సేకరిస్తున్నారు. దీనికోసం ఆధార్‌కార్డు, వేలిముద్రలు, కంటిపాప గుర్తింపును తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 70.80శాతం ఈ కేవైసి పూర్తియింది. ఇందులో 87.81శాతంతో మేడ్చేల్ మల్కాజిరిగి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, 54.17 శాతం వనపర్తి జిల్లా చివరి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ కేవైసికి జనవరి 31వ తేదిని చివరి తేదిగా నిర్ణయిస్తూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్‌కార్డులలో మార్పులు, చేర్పులు, తప్పులను సరిచేసుకోవడం, కొత్త వాటి కోసం దరఖాస్తులను గురువారం నుంచి స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. శాసనసభ ఎన్నికల ముందు నాటికే 11.02 లక్షల దరఖాస్తులు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న కార్డులలో పిల్లలు, కుటుంబసభ్యుల పేర్లు చేర్చాలని దరఖాస్తుల దారులు కోరుతున్నారు. కానీ రేషన్‌కార్డులో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఈ ప్రక్రియ పెండింగ్‌లోనే కొనసాగుతుందన్నారు. 11.02లక్షల దరఖాస్తులకు సంబంధించి 15.87లక్షల మంది పేర్లను ఆహార భద్రత కార్డుల్లో చేరాలని ఇప్పటికే వచ్చాయి. తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత 6,47,297 రేషన్ కార్డులను జారీచేసినట్లు జారీ చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వీటి 20,69,033 మంది లబ్దిపొందుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2,82కోట్లకు పైగా రేషన్ లబ్దిదారులు రేషన్ లబ్దిదారులు ఉన్నారు. ఇందులో ఎన్‌ఎఫ్ఎస్ఏ కింద 1,91,69,000 68శాతం మంది, రాష్ట్ర కార్డులకు సంబంధించి 91,30,000 32 శాతం మంది ఉన్నారు. అయితే వీటిలో ఈ కేవైసి పూర్తిచేసింది 70.80శాతం మాత్రమే. అయితే మిగిలిన 30శాతం పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనవరి 31వ తేదిలోగా పూర్తిచేయాలంటూ అధికారులు ఆదేశాలు అయితే ఇచ్చారు, కానీ గడువులోగా పూర్తికాకపోతే పరిస్థితి ఏమిటన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా గడువు కూడా చాలా తక్కువగా ఉందని, మరికొంత కాలం పొడగించాల్సిన అవసరం ఉందని పలువురు రేషన్ డీలర్లు అభిప్రాయపడుతున్నారు. ఎవరైనా ఆధార్ లింక్ చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ రేషన్‌కార్డుతో ఆధార్ కార్డు సీడింగ్ చేసుకోని ఖాతాదారుల రేషన్‌కార్డును నకిలీగా భావించి ప్రభుత్వం తొలగించనుంది. ప్రభుత్వ డేటాలో కూడా మీ రేషన్ కార్డు వివరాలు తొలగిపోతాయి. దీంతో వచ్చే రేషన్ సరుకులు నిలిచిపోతాయి. రేషన్‌కార్డును ఆధార్ నెంబరుతో లింక్ చేయడానికి రేషన్‌కార్డులోని సభ్యులందరిని ఆధార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందని, వాటి ఆధారంగా కేవైసి పూర్తిచేయాల్సి ఉంటుంది.

# 'బిసి బంధ్' అమలు నిలిపివేత

## పెండింగ్‌లో 3.60 లక్షల మంది అర్హులు

### రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో బిసి బంధు పథకం అమలును రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకాన్ని ప్రక్షాళన చేసి కొనసాగించాలా లేక దీన్ని రద్దు చేసి, దీని స్థానంలో మరో కొత్త పథకం తేవాలా అనేదానిపై తర్జనభర్జన పడుతోంది. దీంతో పథకం అందుతుందని ఎదురు చూస్తున్న 3.60 లక్షల మంది అర్హులైన లబ్దిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.
బిసి వర్గాల్లోని కుల, చేతి వృత్తిదారులకు యంత్ర పరికరాలు, ముడి సరుకుల కొనుగోలు నిమిత్తం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల వరకూ ఆర్థిక సహాయం అందించే ఉద్దేశ్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ఈ బిసి బంధు పథకాన్ని అసెంబ్లీ ఎన్నికలకు ముందు అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా 5,28,862 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో బిసి ఎ నుండి 2,66,000 దరఖాస్తులు, బిసి బి నుండి 1,85,136 దరఖాస్తులు, బిసి డి నుండి 65,310 దరఖాస్తులు, ఎంబిసిల నుండి 12,415 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల పరిశీలన తదుపరి 4.13 లక్షల మందికి బిసి బంధు పథకానికి అర్హులుగా అధికారులు లెక్క తేల్చారు.
అర్హులైన వీరందరికీ ప్రతీ నెల 15వ తేదీన ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధంగా ఈ బిసి బంధు పథకాన్ని నిరంతరం కొనసాగించనున్నట్లు ప్రకటించింది.
ఇందులో భాగంగా తొలి విడత గత ఏడాది జూలై 15న ఈ పథకాన్ని ప్రారంభించింది. ఎన్నికల ముందు వరకూ దాదాపు 40 వేల మందికి ఆర్థిక సహాయం అందించింది. ఇంకా 3.60 లక్షల మంది అర్హులకు ఈ పథకం కింద ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాల్సి ఉంది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని తాత్కాలికంగా పెండింగ్‌లో ఉంచింది.
దీన్ని ప్రక్షాళన చేసి కొనసాగించాలా లేక పూర్తిగా రద్దు చేయాలా అనేదానిపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే దీని స్థానంలో మరో పథకాన్ని తీసుకొచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# లోక్‌సభ ఎన్నికలకు 13 నుండి ప్రధాని మోడీ ప్రచారం

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఈ యేడాది ఏప్రిల్, మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ఇప్పటికే ప్రారంభించింది. రాజకీయ పార్టీలు కూడా ముమ్మర ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. జనవరి 13 నుంచి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టనున్నట్లు తెలుస్తోంది. బీహార్‌లో జరగనున్న బహిరంగ సభతో దేశవ్యాప్త ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని 40 స్థానాల్లో గెలుపు కోసం బిజెపి విస్తృత ప్రణాళికలు రచించింది. బహిరంగ సభలతో ముమ్మర ప్రచారంచేపట్టనుంది. జనవరి 13న రాష్ట్ర పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోడీ శ్రీకారం చుట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలోని బెగూసరాయ్, బెతియా, ఔరంగబాద్‌లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్లు తెలిపాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాలు కూడా వచ్చే రెండు నెలల్లో బీహార్‌లో అనేక సభల్లో పాల్గొననున్నారు. జనవరి 15 తర్వాత ముమ్మర ప్రచారం ఉంటుందని సమాచారం.
సీతామఢి, మధేపురా, నలందాల్లో అమిత్ షా పాల్గొననుండగా సీమాంచల్‌లో జెపి నడ్డా పర్యటించనున్నారు.
ఇదిలా ఉంటే కేంద్రంలో బిజెపిని ఎదుర్కొనేందుకు విపక్ష పార్టీ కూటమి ఇండియాలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. విపక్షాల తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రేసులోనూ నితీశ్ ఉన్నట్లు వార్తలు వినిపిస్తోన్న విషయం తెలిసిందే.

# తెలంగాణలో పర్యాటకానికి కొత్త జోష్

## రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ హోటళ్లు

## దేశ విదేశీ టూరిస్టులను ఆకర్శించడమే లక్ష్యం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** తెలంగాణలో పర్యాటకరంగానికి కొత్త జోష్ రానుంది. రాష్ట్రంలోని పలు పర్యాటక కేంద్రాలలో అనేక కొత్త ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో భాగంగా ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల్లో సరికొత్త వసతులు కల్పించేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్ని విహారం, వినోదాలకు కేంద్రాలుగా తీర్చిదిద్దే కార్యాచరణ కార్యరూపంలోకి వస్తోంది. అలాగే, సందర్శకుల వసతి కోసం కొత్తగా ఐదు బడ్జెట్ హోటళ్లను పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించనుంది. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్శించడం లక్ష్యంగా కొత్తగా పలు ప్రాజెక్టులను రూపొందించే పనిలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఉంది. ప్రస్తుతం నిర్మాణం తుది దశలో ఉన్న ఓ బడ్జెట్ హోటల్, రిసార్టు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఇదిలా ఉండగా, కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని అభయారణ్యంలో రూ.10.77 కోట్లతో కో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. 9 కాటేజీలు, అద్దాల ఇల్లు, ఫుడ్ కోర్టు, నీళ్లపై నడుచుకుంటూ వెళ్లేందుకు ప్రత్యేక జెట్టీలు ఇక్కడి ప్రత్యేకతలు. ఇక మహబూబ్‌నగర్‌కు సమీపంలోని మన్యం కొండ శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కొండపైకి ఘాట్ రోడ్డు ఉండగా, ఇప్పుడు కింది నుంచి పైకి 650 మీ.ల దూరం రోప్‌వే నిర్మాణంలో ఉంది. ఈ తరహా ఏర్పాటు రాష్ట్రంలోనే మొట్టమొదటిగా అధికారులు చెబుతున్నారు. ఇక్కడే రూ.50 కోట్ల వ్యయంతో రోప్‌వే, అన్నదాన సత్రం నిర్మించనున్నారు. మరోవైపు, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, రాష్ట్ర సచివాలయ భవనం, హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో నీరా కేఫ్ ప్రారంభమయ్యాయి. ఇవి సైతం పర్యాటకులను విశేషంగా ఆకర్శిస్తున్నాయి. కాగా తెలంగాణలో జలపాతాలు, రిజర్వాయర్లు సహా ప్రకృతి పర్యాటక కేంద్రాలు అనేకం ఉన్నాయి. రానున్న బడ్జెట్‌లో పర్యాటక శాఖకు భారీగా నిధులు కేటాయించిన పక్షంలో రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేయడానికి వీలు కలుగుతుందనీ, తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సైతం భారీగా ఆదాయం సమకూరుతుందని పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# కూలిన నిర్మాణంలోని చర్చి స్లాబ్

## ఒకరి మృతి.. మరో8 మందికి గాయాలు

### క్షతగాత్రులను పరామర్శించిన మాజీమంత్రి

**జహీరాబాద్ (కోహీర్), జనవరి 7, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న మెథడిస్ట్ చర్చి స్లాబ్ ఆదివారం కూలిపోయింది. ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో 8 మంది తీవ్ర గాయాలు గురైనారు. ఇందుకు సంబంధించి పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...చర్చి స్లాబ్ నిర్మాణం పనులు కొనసాగుతుండగా అకస్మాత్తుగా కూలిపోయింది. ప్రమాదంలో మాయన్మార్కుకు చెందిన యువకుడు అజీముల్లా (19) ప్రమాదానికి గురై సంగారెడ్డి ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ కానరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కొరకు సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారు మయన్మార్, నేపాల్ దేశాలకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. అకస్మాత్తుగా కూలిన చర్చి స్లాబ్ ప్రమాదంలో గాయాలకు గురైన క్షతగాత్రులను మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పరమర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్సలు అందించాలని చంద్రశేఖర్ ఆసుపత్రి వర్గాలకు సూచించారు.



కోహీర్‌లో నిర్మాణంలో ఉన్న చర్చి స్లాబ్ కూలిపోయిన దృశ్యం

# 317జిఒతో నష్టపోయిన వారిని సొంత జిల్లాలకు పంపించాలి

## స్పౌస్ బదలీలను చేపట్టాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి పిఆర్‌టియు విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదలీ చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా తీసుకువచ్చిన జీవో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు బదలీ ద్వారా తీసుకురావాలని.. గత కొంత కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్న భార్యాభర్తల బదలీలను ఈ వేసవిలో చేపట్టాలని.. 317 మూలంగా జిల్లాలే మారి వారి కుటుంబ సభ్యులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం లక్షలాది ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు. పర్యవేక్షణ పేరుతో పాఠశాలలో పనిచేయకుండా ఎస్‌సీఈఆర్‌టీలో తిష్టవేసిన వారిని పాఠశాలలకు తిరిగి పంపించి.. పాఠశాలల్లో సబ్జెక్టు కొరత లేకుండా చూడాలన్నారు. మల్టీజోన్-2లో మిగిలిపోయిన పదోన్నతులు టెట్‌తో సంబంధం లేకుండా నిర్వహించాలని.. సుమారు 9 సంవత్సరాలుగా లేని పదోన్నతులు కనీసం ఈ వేసవిలో అయినా నిర్వహించాలన్నారు. ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, సీఆర్‌పీలు, అకడమిక్ కన్సల్టెంట్స్‌ను పర్మినెంట్ చేయలని కోరారు. జూన్ 12న పాఠశాలలు తెరచేనాటికే స్కావెంజర్లను, విద్యా వాలంటీర్లను నియమించాలని లేఖలో కోరినట్టు చెన్నయ్య, భిక్షపతి తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# తాగుబోతు తండ్రిపై క్రికెట్‌బ్యాట్‌తో దాడిచేసిన కొడుకు!

## ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

**పాపన్నపేట, జనవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్పూర్ గ్రామానికి చెందిన బత్తిని యాదగిరి కుమారుడి చేతిలో హత్యకు గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం.. యాదగిరి (49)కి ఇద్దరు భార్యలు, మొదటి భార్య భూలక్ష్మికి ఒక కుమారుడు శ్రీకాంత్. కొంతకాలం క్రితం ఆమె భర్తను వదలివెళ్లిపోగా యాదగిరి రెండో పెళ్లి చేసుకున్నాడన్నారు. రెండవ భార్యకు ఇద్దరు కుమారులు దుర్గా ప్రసాద్, సిద్దార్థ్ ఉన్నారన్నారు. ముగ్గురు కుమారులు కలిసిమెలసి ఉంటున్నారు.
తండ్రి యాదగిరి నిత్యం మద్యం మత్తులో వచ్చి ఇంట్లో గొడవలు చేస్తూ కుటుంబసభ్యులను దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురిచేస్తూ ఉండేవాడన్నారు. శనివారం సాయంత్రం రోజూ లాగే తాగి వచ్చి గొడవ పడుతుండగా రెండో భార్య కుమారుడు దుర్గాప్రసాద్ తండ్రిపై క్రికెట్ బ్యాట్‌తో దాడిచేయగా తీవ్ర గాయాలకు గురికావడంతో 108 వాహనంలో చికిత్స అందించేందుకు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ ఆదివారం మృతి చెందాడన్నారు. మొదటి భార్య కుమారుడు బత్తిని శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి వివరించారు.

# కోర్టుల్లో 1,120 కిలోవాట్ల రూఫ్‌టాప్ పవర్

## బిడ్ల దాఖలకు నేటితో ముగియనున్న గడువు

### ప్రాజెక్టు కోసం ప్రతిపాదనలు కోరిన టిఎస్ రెడ్కో

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కోర్టు సముదాయల్లో రూఫ్‌టాప్ విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్ రెడ్కో) నిర్ణయించింది. దీనికి సంబంధించి 1120 కిలోవాట్లరూఫ్‌టాప్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టు కోసం రెడ్కో ప్రతిపాదనలు కోరింది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా 57 కోట్లు సముదాయాల్లో సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రెడ్కో అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కోర్టుల సముదాయాల్లో 1120 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానళ్ల ఏర్పాటు కోసం తాజాగా ప్రతిపాదనలను అహ్వానించారు. వీటికి సంబంధించిన బిడ్ల సమర్పణకు ఈ నెల 8వ తేదీతో ముగియ నుండగా, మరుసటి రోజు 9వ తేదీన వీటిని తెరుస్తారు. ఈ ప్రాజెక్టులో మోనో పిఇఆర్‌సి, సోలార్ మాడ్యుల్స్‌తో ఆన్ గ్రేడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల రూపకల్పన, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషన్ చేయాల్సి ఉంటుంది మొత్తం 1120 కిలోవాట్ల కెపాసిటీ, మానో పిటిఆర్‌సి సోలార్ మాడ్యుల్స్‌తో కూడిన రూఫ్‌టాప్ ఎస్‌పివి హైబ్రిడ్ పవర్ ప్లాంటు, మొత్తం 40 కిలోవాట్‌ల సమార్థ్యం, నెట్ మీటరింగ్ కింద ఏర్పాటు చేయబడుతుంది. ఎంపిక చేసిన బిడ్డర్ మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం సెక్యూరిటీ డిపాజిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. లెటర్ ఆఫ్ ఇండెంట్ అందుకున్న 40 రోజుల లోపు ప్రాజెక్టును కమిషన్ చేయాలి. ?దీని నిర్వహణ ఒప్పందం సంవత్సర కాలం ఉంటుంది. ఇక బిడ్డర్లు రెడ్కోలో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కనీసం 260 కిలోవాట్ల సంచిత సామర్థ్యంతో గ్రేడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ సిస్టమల్ల రంగంలో అనుభవం ఉండాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## లోక్‌సభ ఎన్నికల కోసం మంత్రులను కోఆర్డినేటర్లుగా నియమించిన కాంగ్రెస్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ అనుసరించాల్సిన వ్యూహంపై అఖిల భారత కాంగ్రెస్ వేగంగా పావులు కదుపుతోన్నది. 17 లోక్‌సభ నియోజకవర్గాలకు కోఆర్డినేటర్లను నియమిస్తూ ఎఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులందరికి కోఆర్డినేటర్ పదవులు ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్, చేవెళ్ళ లోక్‌సభ నియోజవకవర్గాలకు కోఆర్డినేటర్‌లుగా ఉంటారు. డిప్యూటీసిఎం భట్టి హైదరాబాద్, సికిందరాబాద్ నియోజకవర్గాలకు, మల్కాజ్‌గిరికి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం మహబూబాద్‌లకు పొంగులేటి, వరంగల్‌కు కొండ సురేఖ, ఆదిలాబాద్‌కు సీతక్క, నల్లగొండకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, భువనగిరికి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, నాగర్‌కర్నూల్ జూపల్లి కృష్ణారావు, మెదక్ దామోదర రాజనర్సింహ, నిజామాబాద్ జీవన్‌రెడ్డి, జహిరాబాద్ సుదర్శన్‌రెడ్డి ,పెద్దపల్లి శ్రీధర్‌బాబు, కరీంనగర్ పొన్నం ప్రభాకర్ కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారు.

# ఆర్టీసి విలీనంపై మీమాంస

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు జరుగుతుందనే అంశంపై ఆ సంస్థ ఉద్యోగుల్లో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించిన బిల్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దీనిని గవర్నర్‌కు పంపించగా న్యాయ నిపుణుల సలహా అనంతరం ఆమోద ముద్ర వేశారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామనీ, ఈ కమిటీ సంస్థ విలీనంతో పాటు ఉద్యోగుల వేతనాల పెంపు, ప్రమోషన్లు వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇస్తుందని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసే లోపే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు వెలువడటంతో పాటు కోడ్ అమలు లోకి రావడం, బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. దీంతో అసలు ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం సాధ్యమవుతుందా ? అనే ప్రశ్నలు సంస్థ ఉద్యోగులలో తలెత్తాయి. ఈ నేపథ్యంలో రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ గతవారం ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనానికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై త్వరలోనే కమిటీ వేస్తామని ప్రకటించడంతో ఈ అంశం మరోమారు తెరపైకి వచ్చింది.
ప్రస్తుతం ఈ ఫైలు గవర్నర్ వద్ద ఉందని ప్రకటించిన మంత్రి పొన్నం దీనిని ఏ విధంగా సానుకూలంగా పరిష్కరిస్తారనే అంశంపై ఆర్టీసీ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. ఆర్టీసీ విలీనం ప్రక్రియ త్వరలో కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని సంస్థ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గవర్నర్ తమిళిసై వద్దనే ఫైలు

మరోవైపు, ఆర్టీసీకి ఉన్న విలువైన ఆస్తుల గురించి తాము కమిటీ వేయడం లేదనీ, ఆర్టీసీ ఉద్యోగుల అంశాలకు అంశాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి మాత్రమే కమిటీని వేయాలని నిర్ణయించుకున్నట్లు సైతం మంత్రి స్పష్టం చేశారు.
ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీకి చెందిన విలువైన స్థలాలను లీజుకు తీసుకుని ఏళ్లగా బకాయి ఉన్న వారి వివరాలను సైతం వెల్లడిస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రాజకీయ అండదండలతో ఆర్టీసీ స్థలాలను అద్దెకు తీసుకున్న కొందరు బడా వ్యక్తులు వాటికి సంబంధించిన అద్దెలు సైతం చెల్లించడం లేదని ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చింది. ఈ వ్యక్తులకు త్వరలోనే నోటీసులు జారీ చేసి బకాయి పడ్డ మొత్తాన్ని వసూలు చేసి సంస్థకు జమ చేస్తామనీ, అద్దె చెల్లించకుండా స్థలాన్ని వెనక్కి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, రానున్న జాతరల సీజన్, పండుగలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ఆయా బస్సుల్లో ప్రయాణించే వారి నుంచి ప్రత్యేక చార్జీలను వసూలు చేసే విషయంపై సైతం ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్చిస్తున్నట్లు సమాచారం. దీనిపై కార్యాచరణ రూపొందించి ఆ వెంటనే ప్రభుత్వం నుంచి ఆమోదం తీసుకుని అమలు చేసే యోచనలో అధికారులు ఉన్నట్లు ఆర్టీసీ వర్గాల ద్వారా తెలిసింది.

# గచ్చిబౌలిలో ప్రైవేటు ఉద్యోగి కిడ్నాప్ కథ సుఖాంతం

## సొమ్ముల కోసం కిడ్నాప్ పథకం వేసిన సోదరి

### ఐదుగురు నిందితుల అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు

**హైదరాబాద (గచ్చిబౌలి), జనవరి 7, ప్రభాతవార్త:** వరుసకు సోదరి అయ్యే బాబాయి కుమార్తెను గారాభంగా చూసుకోవడమే అతని పాలిట శాపంగా మారింది... అన్న వద్ద డబ్బులు లాగేందుకు ప్రేమించిన ప్రియుడితో కలిసి కిడ్నాప్‌కు పథక రచన చేసింది. కిడ్నాప్ ప్రదేశంలో స్థానికుల చైతన్యం వీరి పన్నాగాన్ని బెడిసికొట్టేలా చేసింది. చివరికి గచ్చిబౌలిలో ప్రైవేటు ఉద్యోగి కిడ్నాప్‌కు స్కెచ్ వేసిన కిలాడీ ప్రేమజంటతో పాటు మరో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేయగా, ఈ కిడ్నాప్ తతంగంలో పాలుపంచుకున్న మరో ఇద్దరు నిందితులు పరారయ్యారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఆదివారం గచ్చిబౌలి డిసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి డిసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం సురేందర్(35) భార్య, కుమారుడితో కలిసి నగరంలోని కెపిహెచ్‌బి 6వ ఫేజ్‌లో నివాసం ఉంటున్నాడు. సురేందర్ సాఫ్ట్‌వేర్ సంస్థలకు బ్యాక్ ఎండ్‌లో పనిచేస్తుండగా, భార్య సైతం ప్రైవేటు ఉద్యోగం చేస్తుంది. కొంతకాలం క్రితమే సురేందర్ కొత్తగా ఇల్లుకొని, గృహ ప్రవేశం చేయగా, సురేందర్ భార్య మణి, కుమారుడితో కలిసి పుట్టింటికి వెళ్లింది. కాగా గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన సురేందర్ బాబాయి కుమార్తె, వరుసకు సోదరి అయ్యే గుర్రం నిఖిత(22) కొండాపూర్‌లో నివాసం ఉంటూ గచ్చిబౌలి లోని ఫ్యాబ్రికాన్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. ఇదే సంస్థలో బల్లిపార వెంకటకృష్ణ(28) ఉద్యోగం చేస్తున్నాడు. వీరిద్దరు ప్రేమించుకున్నారు. కాగా సోదరుడు సురేందర్ వద్ద డబ్బు ఉండడంతో నిఖిత, వెంకటకృష్ణలు సురేందర్‌ను కిడ్నాప్ చేయాలని నిర్ణయించారు.





సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఇన్‌చార్జి డిసిపి శ్రీనివాసరావు

### స్థానికుల చైతన్యంతో బెడిసికొట్టిన పన్నాగం

సురేందర్‌ను కిడ్నాప్ చేసే సమయంలో రహదారిపై ఉన్న స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలికి వచ్చిన పోలీసులకు స్థానికులు నిఃతను చూపించగా, గత్యంతరం లేని నిఖిత తన అన్నను ఎవరో కిడ్నాప్ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రాయదుర్గం పోలీసులు 6 ప్రత్యేక బృందాలతో సురేందర్ కోసం గాలింపు చేపట్టారు. ఇదే సమయంలో సురేందర్ భార్యకు వాట్సాప్ కాల్ చేసిన సురేష్ 2 కోట్ల రూపాయలు ఇస్తే సురేందర్‌ను విడిచి పెడుతామని డిమాండ్ చేశాడు. అనంతరం సురేందర్ కోసం పోలీసులు గాలిస్తున్నారని నిఖిత ద్వారా తెలుసుకున్న సురేష్ చివరికి 20లక్షలు ఇస్తే విడిచిపెడుతామని చెప్పాడు. సురేందర్‌ను కారులో శ్రీశైలం రోడ్డులో తీసుకువెళ్తుండగా, కడ్తాల్ వద్ద కిడ్నాపర్ల కారు చెడిపోయింది. దీంతో నిఖితకు ఫోన్ చేసిన సురేష్ కారు సమకూర్చాలని కోరగా, కెపిహెచ్‌బి ఇంట్లో ఉన్న సోదరుడు సురేందర్ స్విఫ్ట్ డిజైర్ కారు(టిఎస్05 ఈజి2778)ను తన ప్రియుడు వెంకటకృష్ణకు ఇచ్చి కడ్తాల్‌కు పంపించింది. వెంకటకృష్ణ తెచ్చిన కారులో సురేందర్‌ను తీసుకొని సురేష్,వెంకటకృష్ణ, రాజు, రోహిత్‌లు శ్రీశైలం వైపు వెళ్లగా, చందు, వెంకట్‌లు అక్కడి నుంచి తప్పుకున్నారు. మార్గమధ్యలో ఆత్మకూరు ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద అక్కడి సిబ్బంది కారును ఆపేందుకు ప్రయత్నించగా డివైడర్‌ను ఢీకొట్టారు. అదే సమయంలో సురేందర్ హెల్ప్ అని అరవడంతో సురేందర్‌ను, కారు అక్కడే వదిలేసిన సురేష్ గ్యాంగ్ అడవిలోకి పారిపోయారు. వాట్సాప్ కాల్ ఆధారంగా రాయదుర్గం పోలీసులు శ్రీశైలం హైవే మీద ఉండగా, ఆత్మకూరు నుంచి వచ్చిన సమాచారంతో సంఘటనా స్థలికి వెళ్లారు. అనంతరం అడవిలోకి పారిపోయిన సురేష్, వెంకటక్రిష్ణ, రాజు, రోహిత్‌లను అరెస్టు చేయడంతో పాటు నగరంలో ఉన్న సూత్రదారి నిఖితను సైతం అదుపులోకి తీసుకున్నారు.

### జైలు పరిచయం.. కిడ్నాప్‌లకు పథకం

ఈ కిడ్నాప్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న సురేష్ మీద గతంలో 22 కేసులు నమోదయ్యాయి. నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కిడ్నాప్‌లు, చోరీలు, దొంగతనాలకు పాల్పడ్డాడు. నిఖిత ప్రియుడు వెంకటకృష్ణ మీద సైతం జీడిమెట్ల, కూకట్‌పల్లిలో కేసులు ఉండగా, జైలుకు వెళ్లాడు. జైలులో వెంకటకృష్ణకు సురేష్ పరిచయం కాగా ఇద్దరు స్నేహితులయ్యారు. జైలు నుంచి విడుదలైన తరువాత నిఖిత పరిచయం, సురేందర్‌ను కిడ్నాప్ చేయాలని పథకం వేయడంతో సురేష్ గ్యాంగ్‌ను సంప్రదించారు. కిడ్నాప్‌లకు పాల్పడి, బాధితుల కుటుంబ సభ్యుల వద్ద అందినకాడికి దండుకొని విడిచిపెట్టడం సురేష్ గ్యాంగ్ పనిగా విచారణలో తేలింది. సురేందర్ కిడ్నాప్ కేసును 48 గంటల్లోనే చేధించిన పోలీసులు సురేష్, వెంకటకృష్ణ, నిఖిత, రాజు, రోహిత్‌లను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న చందు, వెంకట్‌ల కోసం గాలింపు చేపట్టారు.

# ఆస్తి కోసం తల్లిని కడతేర్చిన కొడుకు

## అంత్యక్రియల వేళ గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్ (ఉప్పల్), జనవరి 7, ప్రభాతవార్త :** ఆస్తి కోసం కన్న తల్లిని హత్య చేసిన కొడుకు ఉదంతం నగరంలోని రామంతాపూర్‌లో జరిగింది. తల్లిని హత్యచేసి తప్పించుకునేందుకు యత్నించిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అంత్యక్రియల సమయంలో ఈ విషయం వెలుగులోకి రావడంతో పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. సిఐ జి.మన్మదకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, బురహాన్‌పల్లికి చెందిన కాసవేని సుగుణమ్మ (65) బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో సొంత ఇల్లు కట్టుకుని నివాసం ఉంటోంది. సుగుణమ్మ భర్త సోమయ్య చనిపోవడంతో కుమారుడు అనిల్, కోడలు తిరుమలతో కలిసి ఉంటున్నది. తల్లి పేరుతో ఉన్న ఇంటిని కోడలు పేరు మీద రాయాలని పలు మార్లు వత్తిడి తీసుకునిరావడంతో సుగుణమ్మ ఒప్పుకోలేదని పోలీసులు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామని, బ్యాంక్ రుణం తీసుకుందామని పలుమార్లు తల్లి సుగుణమ్మపై కుమారుడు అనిల్, కోడలు తిరుమల వత్తిడి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. అయినా తల్లి వ్యతిరేకించడంతో ఆమెను చంపాలని పథకం వేశారు.ఈ నెల 5న ఉదయం తల్లి సుగుణమ్మ నిద్రలోనే చనిపోయిందని బంధువులుకు సమాచారం అందించారు. మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతదేహానికి స్నానం చేయిస్తుండగా గొంతుపై గాయాలు కనిపించినట్లు తెలిపారు. అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేసినట్లు తెలిపారు. ఆస్తి కోసమే కొడుకు అనిల్, కోడలు తిరుమల, అనిల్ స్నేహితుడు శివ కలిసి ఈనెల 4న రాత్రి దిండుతో గొంతుపై నొక్కి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఏమి తెలియనట్లు నటించి బందువులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. మృతురాలి తల్లి దాసరి ఐలమ్మ ఫిర్యాదు మేరకు మృతురాలి కుమారుడు అనిల్, కోడలు తిరుమల, మరో వ్యక్తి శివను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సుగుణమ్మ (ఫైల్)

వార్త

అందరిలోనూ మంచినే చూడడం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# పెరుగుతున్న రాజకీయ అనిశ్చితి!

సరిహద్దుల్లో ఉన్న దేశాల్లో రాజకీయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరాతీయడం, ఆపై శత్రుభయం లేకుండా దేశంలో భద్రతాచర్యలుఅమలు చేయడం ప్రపంచదేశాల్లో పరిపాటి. అందులోనూ ఉగ్రవాదం, అలజడి, అశాంతి ఉన్న దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయంటే ప్రపంచంలోని అన్నిదేశాల్లోను ఆసక్తి పెరుగుతుంది. ఈసారి అయినా రాజకీయ అనిశ్చితిలేని ప్రభుత్వం ఏర్పాటైతే తమతో స్నేహసంబంధాలు, దౌత్య బంధాలు ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాల్లో నడుస్తున్న చర్చగా మారింది. ప్రత్యేకించి పాకిస్థాన్‌లో ఎన్నికలు జరుగుతున్నాయంటే భారత్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉంటుంది. ఆదేశ రాజకీయాల్లో జోక్యం లేనప్పటికీ ఆదేశంలో ఏర్పడే కొత్తప్రభుత్వం విధివిధానాల పైనే అందరి ఆసక్తి ఉంటుంది. కానీ ఇప్పుడు పొరుగు దేశం పాకిస్థాన్ పరిస్థితి చూస్తుంటే సొంత పార్టీల్లోనే ఎన్నికలు వాయిదాపడటం మంచిదని వినిపిస్తోంది. అంతేకాకుండా ఏకంగా చట్టసభ సెనేట్‌లో తీర్మానం ప్రవేశపెట్టి మెజార్టీ మద్దతు కూడగట్టడం విశేషం. అయితే ఎన్నికలు వాయిదాకు వారు చూపించిన ప్రత్యేకకారణాలు చూస్తే అందరూ మరింత విస్తుపోయేలా ఉంది. చలిపులి పెరిగిం దని, జనవరి, ఫిబ్రవరి మాసాల్లో చలి విపరీతంగా ఉంటుం దని, అందువల్ల తమ ఓటుబ్యాంకుకు గండి ఏర్పడుతు న్నందున ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘా న్ని కోరుతూ తీర్మానించారు. దేశంలోని ప్రస్తుత వాతావరణంలో మాజీలపై ఎన్నికల బహిష్కరణల వేటుపడుతున్నా ఎన్నికలు మాత్రం ఫిబ్రవరి 8వ తేదీనే నిర్వహించాలని ఆపద్ధర్మ ప్రధాని అన్వరుల్‌హక్ కాకర్ నిర్ణయించారు. ఇక తీర్మానం పరంగాచూస్తే సెనేటర్ దిలావర్‌ఖాన్ ప్రవేశపె డితే మెజార్టీ ప్రజాప్రతినిధులు ఈ తీర్మానానికి ఓటువేసారు. అన్ని పార్టీల నుంచి కూడా ఈ సెనేటర్ తీర్మానానికి మద్దతు లభించింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వా, బెలూచిస్తాన్, ఇతర ఆఫ్ఘన్ సరిహద్దు తోపాటు పశ్చిమాన ఉన్న ఇరాన్, ఈశాన్యంలో చైనా దేశాల సరిహద్దులున్నాయి. ఈప్రాంతాల్లో కూడా శీతల వాతావరణం భయానకంగా ఉంటుందని అందువల్ల ప్రజలు పోలింగ్ కేంద్రాలకు సైతం రావడం కష్టంగా ఉంటుందని వాయిదావేయాలన్న డిమాండ్ ఇప్పుడు విచిత్రంగానే కనిపిస్తున్నా వారి వాదనల్లో కొంత వాస్తవం కూడా లేకపోలేదు. ఈప్రాంతాల్లో నెలకొంటున్న చలి వాతావరణం తమ పార్టీకిఎన్నికల్లో తీవ్ర అడ్డంకి అవుతుందన్నదే వారి వాదన. సాధారణంగా ఒకమోస్తరు వాతావరణ పరిస్థితులు ఉన్న పాకిస్థాన్ ప్రాంతాలకంటే చలి ఎక్కువ ఉన్న వాతావరణాల్లో ఓటర్లు గతంనుంచి కూడా ఓటుహక్కు తక్కువే. వీటికితోడు ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న హింసాత్మకచర్యలు రాజకీయనేతల భద్రతను సవాల్ చేస్తున్నాయి. అక్కడ పార్టీల్లో ముఖ్యంగా జెయుఐ చీఫ్ ఫజ్లుర్ రెహమాన్, మాజీ ప్రజాప్రతినిధి మిహిసిన్ దావర్ వంటివారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ఇదేపరిస్థితి ఎన్నికల సందర్భంలో కూడా ఎదురైతే భద్రత తగ్గుతుందన్న వాదన కూడా తలెత్తుతోంది. దీనికితోడు ఇటీవలే పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాలశాఖ కొందరు ప్రముఖ రాజకీయ నేతలకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడాచేసింది. వీటన్నింటి దృష్ట్యాచూస్తేఎన్నికలు వాయిదా వేయాలని కోరడం సహజమేననిపిస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్నరాజకీయ అనిశ్చితిని పైకి కనిపించనీయ కుండా కేవలం చలినిసాకుగా చూపించిఎన్నికలు వాయిదా వేయాలనికోరడమే అన్నిపార్టీలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. ప్రచారానికి వ్యవధి తక్కువగా ఉందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనిశ్చితి ఎక్కువగా ఉందని, అన్నింటి కంటే దేశపౌరులు, రాజకీయనేతల భద్రత ప్రశ్నార్థకంగా మారుతున్నందున స్వేచ్ఛగా ఓటు వేసుకునే పౌరులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని చెపుతూ తీర్మానాన్ని మెజార్టీ సభ్యులు ఆమోదించారు. అయితే ఈతీర్మానం చేసినా ఎన్నికలు వాయిదా వేయలేమని, చట్టసభల్లో కాకుండా కేవలం పాకిస్థాన్‌అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలిస్తేనే ఎన్నికలు వాయిదా సాధ్యం అవుతుందని పాక్ ఎన్నికల సంఘం తెగేసిచెప్పింది. ఎందుకంటే పాక్‌లో సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని పాకిస్థాన్ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రణాళికను కూడా నివేదించాలని ఆదేశించడం తోనే ఆదేశ ఎన్నికల సంఘంపార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేసింది. వాస్తవానికి ఆదేశంలో ఈనెల 3వ తేదీనాటికే నామినేషన్ల దాఖలుకు గడువు తీరిపోయింది. అప్పీళ్లు తుదిజాబితాలు వంటివాటిని 11వ తేదీవరకూ అనుమతిస్తారు. 12వ తేదీ లోపు విత్‌డ్రాచేసు కునే అవకాశం లభిస్తుంది. అన్ని ముగిసిన తర్వాత 13వ తేదీనుంచి ఫిబ్రవరి ఐదవ తేదీవరకూ ఎన్నికలపార్టీలు ప్రచారాలు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రచారానికి గడువు తక్కువ ఉండటంవల్లనే ఇప్పుడు చలిపులిని సాకుగా చూపించి ఎన్నికలు వాయిదాకోరుతున్నారన్న విమర్శలు ఎదురవు తున్నా పాక్‌లో ఇప్పుడు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు భద్రత సవాల్‌గా మారుతోంది. చట్టవ్యతిరేక శక్తులుసైతం ఎన్నికల్లోపోటీకి నామినేషన్లు దాఖలుచేస్తుండటంతో రానురాను దాయాది దేశంలో ఎన్నికల నిర్వహణపై సందిగ్ధతపెరిగిపోతోంది. సుప్రీం జోక్యం అనివార్యం అవుతోంది. మొత్తం 272 స్థానాలకు నిర్వ హించాల్సిన ఎన్నికలకు సుమారుగా 15కుపైగా పార్టీలు బరిలో నిలుస్తాయి. మళ్లీ సంకీర్ణమా లేక ఏకపార్టీ ప్రభుత్వం వస్తుందా అన్నవిశ్లేషణలు జోరుగా సాగుతున్న తరుణంలో చలి ఎక్కువగా ఉందని ఎన్నికలు వాయిదా వేయాలని సాక్షాత్తూ సెనేట్‌లోనే తీర్మానించడం వెనుక రాజకీయ అనిశ్చితేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితమే మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### రణం-విస్తరణం

**ఇజ్రాయెల్,** హమాస్ నడుమ మొదలైన రణం విస్తరణ చెంది ఆ ప్రమాదం ప్రపంచవ్యాప్తం కావడం శోచనీయం. ఇందుకు ఇరువురివైపు నుండి బాధ్యత ఉన్నా, ఇజ్రాయెల్ వైపు నుండి ముప్పాతిక వంతు బాధ్యత ఉంది. ఏమైనా పరిస్థితులు దిగజారడానికి ప్రపంచ దేశాల వాయిస్ ఐక్యరాజ్య సమితి వైఫల్యంతోపాటు, అగ్రరాజ్యాల స్వార్థబుద్ధిదే ప్రధానపాత్ర. ఫలితం మాత్రం అందరిదీ. హమాస్‌ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మంది పౌరుల్ని బలితీసుకోగా, ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుద్ధం ప్రకటించి ఇప్పటికి ఇరవైవేల మందికిపైగా పౌరులనిపొట్టన పెట్టుకుంది. గాజాలో సగభాగాన్ని ధ్వంసం చేసి, యుద్ధాన్ని ఇంకా కొనసాగిస్తోంది. మానవతా దృక్పథంతో వచ్చే సాయాన్ని కూడా ఆ దేశ పౌరులకు అందనివ్వడం లేదు. భారత్‌సహా ఐక్యరాజ్యసమితి దేశాలు యుద్ధాన్ని విరమించమని కోరినా పెడచెవిన పెడుతోంది. తాజాగా ఇరాన్‌లో రెండు బాంబు పేలుళ్లతో వందమంది పౌరులు మరణించారు. వాటి వెనుక ఐఎస్‌టెర్రరిస్ట్ సంస్థ హస్తమున్నట్టు ప్రకటించినా, ఇరాన్ అనుమానాలు మాత్రం ఇజ్రాయెల్, అమెరికా వైపుకే పోతున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### తనకోపమే తన శత్రువు

**కోపం** మనిషిని మృగాన్ని చేస్తుంది. తన కోపమే తన శత్రువు అంటారు. మొదటి ఎనిమి ఆవేశం అంటే అతిశయోక్తి కాదు. ఆగ్రహం కలిగినప్పుడు ఒకటి, రెండు అంటూ లెక్కపెట్టడం ద్వారా అదుపులో పెట్టుకోవచ్చని నిపుణులు చెబుతారు. అధ్యయనాల ప్రకారం మనిషి జీవితంలో నవ్వడం తగ్గించి కన్నెర్రను పెంచుకుంటూపోతే సులభంగా ఆయుష్షు క్షీణిస్తుందని వెల్లడించారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### కొత్త వేరియంట్‌ను కట్టడి చేయాలి

**దేశవ్యాప్తంగా** పలురాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్ని కట్టడి చేయాలి. ఇది అందరి బాధ్యత. మాస్క్‌లు తప్పనిసరిగా ధరించాలి.

-ఎస్. వంశీరాజ్, నెల్లూరుజిల్లా

### మీసేవలో కెవైసీ సౌలభ్యం కల్పించాలి

**వంటగ్యాస్** ఈ కెవైసీకోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు. ఏజెన్సీల కార్యాలయం, దుకాణాల ముందు ఉదయం నుంచే వరుసలో వేచి ఉంటున్నారు. ప్రభుత్వ పథకంలోభాగంగా రూ.500లకే గ్యాస్‌రావాలన్నా ఈ కెవైసీ తప్పనిసరి కావడంతో వినియోగదారులు పెద్దఎత్తున తరలుతున్నారు. కెవైసీలో భాగంగా కంటి స్కానింగ్ చేస్తుండగా ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కొక్కరు పదిపదిహేను నిమిషాలు ఎదురుచూస్తూ ఇబ్బందిపడుతున్నారు. జనాలఇబ్బంది దృష్ట్యా మీ సేవ కేంద్రాల్లోనూ ఈ కెవైసీ సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించాలి. గ్యాస్ డెలివరీ సమయంలో కెవైసీ పూర్తి చేసి ఏజెన్సీలు డబ్బులు తీసుకుంటున్నారు. మీ సేవ కేంద్రాల్లోనూ అవిధంగా చేస్తే బాగుంటుంది. లేదంటే ఏజెన్సీలు తాత్కాలిక అదనపుసిబ్బందిని నియమించుకొని ప్రక్రియవేగవంతం చేయాలి. దీని ద్వారా సమయం ఆదా అవుతుంది. కెవైసీ త్వరగా పూర్తయి జనాలకు ఉపశమనం కలుగుతుంది.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

### వృత్తి విద్యనందించాలి

**ప్రభుత్వ** పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా వరకు దిగువ మధ్యతరగతి, పేదవారు, అలాంటి విద్యార్థులు, వృత్తి విద్యలు అభ్యసిస్తే భవిష్యత్తులో త్వరగా ఉపాధి లభించే అవకాశం ఉంది. అదే విధంగా భవిష్యత్తులో తాము నేర్చుకున్న వృత్తి విద్యల ద్వారా పార్ట్‌టైం జాబ్ చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. అదే విధంగా తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కాకుండా ఉండే అవకాశం ఉంది. కనుక హైస్కూల్ స్థాయి నుంచే కంప్యూటర్ కోర్సులు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, టైలరింగ్, వెబ్ డిజైనింగ్ తదితర ఉపాధి కల్పించే కోర్సులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### చదువులపై ఆంక్షలు

**అఫ్ఘానిస్థాన్** తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమచదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. 2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు.

-ఎన్. రామారావు హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొత్త పాలనలోనైనా పాఠశాల విద్య మెరుగుపడేనా?

*గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మిషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి, అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు, కంప్యూటర్, సైన్స్‌ల్యాబ్‌లు నెలకొల్పాలి. తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.*

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పాత ప్రభుత్వం పని తీరును సమీక్షించడం శుభపరిణామం. సమీక్షించాల్సిన అతిముఖ్యమైన అంశాల్లో పాఠశాల విద్యాశాఖ ఒకటి. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డ అనంతరం అత్యంత నిర్లక్ష్యానికి గురై 50శాతం పాఠశాలలు మూసివేత అంచున నిలబడి ఉన్నాయి. బడిబాట, బడి పిలుస్తోంది రా, జయశంకర్ బడిబాట వంటివాటిద్వారా పిల్లలను బడులలో చేర్పించేకార్యక్రమాలు నిర్వహించటం వలనఅదేం విచిత్రమోగాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కావచ్చు లేదా నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య రోజురోజుకు పడిపోవడం ప్రారంభమైంది. పైకిచూడడానికి గతప్రభుత్వం రెసిడెన్సిషల్ పాఠశాలల సంఖ్యను భారీగాపెంచినట్టు కనబడడం శుభపరిణామమే అయినా వాటిలో చేరిన విద్యార్థులలో 90 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నవారే కావడం గమనార్హం. ఒక ప్రభుత్వవ్యవస్థను కుప్పకూల్చి మరొక ప్రభుత్వ వ్యవస్థను నిర్మించడం నిర్మాణాత్మక అభివృద్ధిఎలా అవుతుంది? ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యారంగంలో పని చేస్తున్న మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచి రెసిడెన్షియల్స్‌గా మార్చాలని డిమాండ్ చేస్తే దానికి బదులుగా కొత్త వ్యవస్థనుతీసుకొచ్చి ఉన్న వ్యవస్థను నాశనం చేసారు. అలాకాకుండా ప్రభుత్వ పాఠశాలలనే రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి ఆ ఖర్చంతా వీటి వసతుల కల్పనకుపెట్టి ఉంటే ప్రతి మండలంలోని బడులన్నీ బాగుపడేవి. భూమితోపాటు, బోలెడంత డబ్బు ఆదా అయ్యేది. ముప్పైఏళ్ల క్రితమే ప్రైవేటులో నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి లాంటి ప్రీ ప్రైమరీ విద్యకు అనుమతిని ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీని ప్రారంభించకుండా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తప్పు చేస్తే కె.జి. టు పి.జి అనే అందమైన అబద్ధపు నినాదాన్ని ఇచ్చినతెలంగాణ ప్రభుత్వం కె.జిని ప్రారంభించలేదు సరికదా పి.జిని సంస్కరించకుండానే ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతినిఇచ్చి అదే తప్పుచేశారు. ముప్పైఏళ్ల క్రితమే అడ్మిషన్ వయస్సును ప్రైవేటులో 3సం॥రాలకు తగ్గించిన విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి 5+సం॥రాలు కొనసాగిస్తున్నది. నర్సరీలో ప్రైవేటుకు వెళ్లినవాడు 1వ తరగతికి ప్రభుత్వ పాఠశాలకు ఎలా వస్తాడు? ఐ.ఐ.టి, మెడికల్ లాంటి ఎంట్రెన్స్ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలు ప్రభుత్వ రంగంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నా నేటికి ఎందుకు ప్రారంభం కాలేదు? ఒకవేళ ఇవన్నీ జరిగిఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఈ దుర్భర స్థితికి వచ్చి ఉండేవి కావు. కొత్త ఉద్యోగాలు సృష్టించబడి చాలామంది నిరుద్యోగులకు అతిపెద్ద ఉపాధికేంద్రంగావిద్యా వ్యవస్థ ఉండేది. పాఠ్యపుస్తకాలలో, బోధనల్లో ఎటువంటి ప్రయోగాలు లేకుండా ప్రైవేటు పాఠశాలలు అద్భుతంగా పరిఢవిల్లుతుంటే, మెరుగైన ఫలితాలు సాధిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాలకు పాడుకాలం ఎందుకునడుస్తున్నది? ఎపెప్, డిపెప్, క్యూ ఐపి, ఎల్.ఇ.పి, నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ) నిష్ఠ లాంటి ప్రయోగాలన్ని కూడా కొంతమంది వాళ్ల పదవులు, డిప్యూటేషన్లు పదికాలాలపాటు కాపాడుకునే సూడో మేధావుల సృష్టి, సంవత్సరానికో ప్రయోగం ఏ ఫలితం సాధించిందో ఇప్పటికి బహిరంగపరచలేదు! వీటివల్ల ప్రజల్లో పాఠశాల విద్యావ్యవస్థ పట్ల ఉండే విశ్వాసం దెబ్బతినడమే కాదు విద్యార్థుల సంఖ్య దారుణంగా పడిపోయింది. ఈ మధ్యకాలంలో జరిగిన సర్వేలన్నీ పిల్లలకు చదవడం, రాయడం లేదని చెబుతుంటే ఎ.సి గదుల్లో కూర్చొన్న మేధావులు మాత్రం ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా బోధించాలో శిక్షణల పేరుతో శిక్ష విధిస్తూ ఎఫ్.ఎల్.ఎన్. ఉన్నతి లాంటి కొత్త ప్రయోగాలను వద్దో మొర్రో అని ఉపాధ్యాయులు మొత్తుకున్నా మమ్మల్ని పాఠాలు చెప్పనివ్వండని అరిచి



గీ పెట్టినా బలవంతంగా రుద్దుతున్నారు. వీటిలో భాగంగా విద్యార్థులతో చదవడం, రాయడం చేయించాల్సిన ఉపాధ్యాయులు వార్షికప్రణాళికలు, పాఠ్యప్రణాళికలు పీరియడ్ ప్రణాళికలు, డైరీలు రాయడంలో, చదవడంలో తలమునకలు అవుతుండటం, టెన్షన్‌పెరిగి రోగాల పాలై హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుండటం ఎంత దురదృష్టకరం! ఏకోపాధ్యాయుడు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఎఫ్.ఎల్.ఎన్‌ను ప్రాథమిక స్థాయిలో 5వ తరగతులకు ఎలా అమలు చేయగలరు? ఉపాధ్యాయులు తరగతిగదుల్లో బోధించాల్సిన సోపానాలను బట్టీపట్టాలి. వాటిని అడగటానికి, వాటి ప్రకారం బోధిస్తున్నారా లేదా పరిశీలించడానికి వందల మంది ఉపాధ్యాయులను వాళ్ల పనిచేసే బడులను నాశనం చేసి డిప్యుటేషన్లు పెట్టి, తనిఖీ బృందాలను ఏర్పరిచి వారి సమాన క్యాడర్‌కు చెందిన సహచర ఉపాధ్యాయుల తరగతి గదుల్లో కూర్చొని పరిశీలించమనడం ఎంతవరకు సబబు! యం.ఇ.ఓ డిప్యూటీఇ.ఓ లాంటి పర్యవేక్షక పోస్టులు ఎందుకు నింపరు? విద్యార్థిఅన్ని అర్థం చేసుకోవాలి, నేర్చుకోవాలి, ఉపాధ్యాయుడు ఏమి బోధించకూడదట! అక్షరాల నుండి పదాలు, వాక్యాలు నేర్చుకోవడానికి బదులుగా వాక్యాల నుండే అక్షరాలు నేర్చుకోవాల్సిన పుస్తక రచయితలుగా అవతారమెత్తిన ఉపాధ్యాయులు సెలవిచ్చి ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు రాయడం వల్ల ప్రభుత్వ విద్యార్థులు చదువురాకుండా అయితే, అసర్‌తో అధ్యయనం చేయించి విద్యార్థికి చదువు రావడంలేదని ఉపాధ్యాయుడిని దోషిగాచూపి ప్రభుత్వ పాఠశాలలను బదునాం చేసి మూసివేత కుట్రకు తెరలేపి ప్రైవేటుకు దారులు వేయడం ఎంత పెద్దకళో కదా! మార్చిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థిని జూన్‌లో పైతరగతికి ప్రమోట్ చేయడం ఏవిధంగా కరెక్ట్! కనీస స్థాయికి చేరుకోనివారిని డిటెన్షన్ ఎందుకు చేయరు? సి.సి.ఇని ప్రవేశపెట్టిన సి.బి.ఎస్.ఇ, 21రాష్ట్రాలు దాని దుష్ఫలితాలను సమీక్షించుకొని, వెంటనే రద్దు చేసుకొని పాత పద్ధతిని ప్రవేశపెట్టుకుంటే, మన రాష్ట్రంలోమాత్రం ఇది తప్పుడు విధానమని ఉపాధ్యాయులు, సంఘాలు, తల్లిదండ్రులు చెప్పి రద్దుచేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. విద్యార్థికైతే రోజు పరీక్షలే! పరీక్షలేని రోజంటూ ఉండదు. విద్యార్థులపై పెరిగిన పరీక్షల భారాన్ని తగ్గించి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి బోధనకు, చదవడానికి, రాయడానికి విద్యార్థికి అధికసమయం కేటాయించడానికి చర్యలు తీసుకోవడానికి బదులుగా విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టిలో రిటైరైనా మేధావులు దానిని వదిలి పెట్టకుండా కేవలం తమపదవులను కాపాడుకోవడానికి శిక్షణలమంత్రాన్ని నడుపుతూ విద్యావ్యవస్థను నాశనంచేసి పతనం అంచుకు తీసుకువచ్చారు. మన ఊరు, మన బడిమంచి పథకమే. వేల కోట్ల రూపాయలతో పాఠశాలల్లో కంప్యూటర్లతో గదులను నెలకొల్పి, ఉన్నబోధకున్ని తీసేసి వాటిని మూలకు బడేసి విద్యార్థులను గ్లోబల్ సిటిజన్ తయారు చేయాలనే పీడకల కంటున్న అధికారులు, ప్రభుత్వం ఉన్నకాలం ఇది! సమావేశాలపై సమావేశాలు, నివేదికలపై నివేదికలు, రిపోర్టులపై రిపోర్టులు కంప్యూటర్ యుగంలో కూడా అడిగిన వాటినే అడగటంలాంటివన్నికేవలం ఉపాధ్యాయున్ని తరగతి గదికి దూరం చేస్తుంది. 98శాతం పాఠశాలలు అటెండర్, స్వీపర్, స్కావెంజర్, క్లర్క్ లేకుండా ఉపాధ్యాయులే ఆ విధులు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తూంటే తనిఖీల పేరుతో అధికారులు నాయకులు మరుగుదొడ్లు, మధ్యాహ్నభోజనం బాగాలేవని సస్పెండ్ చేయడం ఎంత దౌర్భాగ్యం! రైతులకు, పేదలకు ఉచిత కరెంట్ ఇచ్చేపాలకులకు బడులకు ఉచితకరెంట్ ఇవ్వాలని ఎందుకు గుర్తుకురాదో అర్థం కాదు! పాఠశాలలకు ఇచ్చే నిధులు విద్యుత్ బిల్లుకేసరిపోవు. లైబ్రరీలు, ల్యాబ్‌లు అటుంచి, 50శాతం పాఠశాలల్లో నేటికీ టాయిలెట్ లాంటి కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగకపోవడం దురదృష్టకరం. గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మిషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి, అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు, కంప్యూటర్, సైన్స్‌ల్యాబ్‌లు నెలకొల్పాలి. తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి. మండల విద్యాధికారి కార్యాలయాలతోపాటు ప్రతి పాఠశాలకు స్కావెంజర్, అటెండర్, క్లర్క్‌ను నియమించాలి. ఇంచార్జ్‌ల వ్యవస్థను రద్దుచేసి అన్నిస్థాయిల్లో పర్యవేక్షకపోస్టులనునింపాలి.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

రామకిష్టయ్య సంగనభట్ల

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు తిరుగుబాటుచేశారు. జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితుల్లో తమ అస్తిత్వం కోసం అలుపెరగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనేఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజవనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణలేదు. ఆయాదేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీ హుడ్ రిపోర్టు 2021ప్రకారం భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేదజీవన ప్రమాణాలు కలిగిఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు. వారిలో ఎక్కువ మంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు. ఆదివాసీలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్నిఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేకనిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తిచూపింది. మనదేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. ఉభయ తెలుగు రాష్ట్రాలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటికి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్లు, తాగడానికి నీటిసౌకర్యం లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషే కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజనప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. 1/70 పిసా, అటవి హక్కుల చట్టం అమలుచేయాలని, ఏజెన్సీలో భూ దురాక్రమణాలపై కమిటీ వేయాలని, ఏజెన్సీప్రాంతాన్ని ఒకయూనిట్‌గాకలిపి స్వయంపాలన కల్పించాలని, ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీ లకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఒనెం 3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

# ప్రపంచ ఆర్థిక వృద్ధిపై విపత్తుల ప్రభావం

డి.జె. మోహనరావు

ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఎకనామికల్ సిట్యుయేషన్‌అండ్ ప్రాస్పెక్ట్స్ 2024 నివేదికను 04.01.24 నాడు విడుదల చేసింది. ఈ రిపోర్ట్ అంచనా ప్రకారం 2023లో 2.7 శాతంనుండి 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గు తుందని అంచనావేసింది. సంఘర్షణలు మరింత పెరగడం, అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం, పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచవృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అంతర్జా తీయ వాణిజ్యం మందగించడం, పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2023లో అంచనా వేసిన 5.7శాతం నుండి 2024లో 3.9శాతానికి మరింత తగ్గు తుందని అంచనా వేయబడింది. అయితే అనేక దేశాల్లో ధరలఒత్తిళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. భౌగోళిక రాజకీయ వైరుధ్యం మరింత పెరగడం దానికి తోడ్పతుంది అని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నాలుగింట ఒక వంతులో, వార్షిక ద్రవ్యోల్బణం 2024లో 10శాతానికి మించి ఉంటుందని నివేదిక హైలెట్ చేసింది. జనవరి 2021 నుండి, అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వినియోగదారుల ధరలు క్యూమిలేటివ్‌గా 21.1 శాతం పెరిగాయి. కోవిడ్-19 రికవరీ తర్వాత సాధించిన ఆర్థిక లాభాలు గణ నీయంగా తగ్గాయి. నిరంతర అధిక ద్రవ్యోల్బణం అనేది పేదరిక నిర్మూలనలో పురోగతిని మరింత వెనుకకు నెట్టివే సింది. ముఖ్యంగా ఇది తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రపంచంలోనూ ఏ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యునైటెడ్ స్టేట్స్ జి.డి.పి వృద్ధిలో 2023లో 2.5శాతం నుండి 2024శలో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగదారులు వ్యయం అధిక వడ్డీ రేట్లుగా వుండవచ్చు. దేశీయ, అంతర్జాతీయ ఎదురుగాలిని ఎదుర్కొంటున్న చైనా, గత ఏడాది 5.3 నుండి 2024లో 4.7శాతం వృద్ధిని అంచనా వేయడం మితమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. 2024లో రెండు ప్రాంతాలకు 1.2శాతం వృద్ధి రేటు అంచనా వేయడంతో యూరప్, జపాన్ కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నా యని తెలిపింది. వృద్ధి రేటు 2023లో 3.3 శాతం నుంచి 2024లో 3.5కి కొద్దిగా పెరుగుతుందని అంచనా వేసింది. అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాలు 2024లో 5శాతం వృద్ధి చెందుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ నిరుద్యోగిత రేటుతో బలమైన రికవరీని చవి చూ శాయి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ 3.7శాతం, 223లో యూరోపియన్



యూనియన్లో 6శాతం, నామమాత్రపు వేతనాలు పెరగడం, వేతన అసమానతలను తగ్గించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు మిశ్రమపురోగతిని చూపుతున్నా యి. చైనా, బ్రెజిల్, టర్కియే, రష్యావంటి దేశాలు నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, లింగఅంతరాలు, అధిక యువత నిరుద్యోగం కొనసాగుతున్నట్లు నివేదించింది. ప్రపంచ వ్యాప్తంగా 2013లో 48.1తో పోలిస్తే2013లో మహిళా శ్రామికశక్తిభాగస్వామ్యం 47.2శాతానికి తగ్గింది. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి వృద్ధిలో గుర్తించదగిన మందగమనంగా ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటిస్థిరమైన, సాంకేతికతతో నడిచే రంగాలలో పెట్టుబడులను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధిచెందుతున్న దేశాలు మూలధన విమానాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తగ్గించడంవంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణభారాలు, పెరుగుతున్నా వడ్డీరేట్ల కారణంగా గ్లోబల్ పెట్టుబడి వృద్ధి తక్కువగానే ఉంటుందని అంచనా. ఇంధన రంగంలో, ముఖ్యంగా క్లీన్‌ఎనర్జీలో పెట్టుబడి పెరుగుతోంది కానీ 2050నాటికి నికర-సున్నా-ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడానికి తగినంత వేగంతోలేదు. ప్రపంచవాణిజ్య వృద్ధి 2023లో 0.6శాతానికి బలహీనపడింది. 2024లో 2.4శాతానికి పుంజుకుంది. వస్తువుల నుండి సేవలకు వినియోగదారుల వ్యయం మారడం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు, సరఫరా గొలుసు అంతరాయాలు, మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావాలు వాణిజ్యవృద్ధికి ఆటంకం కలిగించే కారకాలుగా నివేదిక సూచించింది. ఇంకా కొన్ని దేశాల్లో రక్షణవాద విధానాలవైపు మారడంకూడా వాణిజ్య గతిశీల తను ప్రభావితం చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు అధికస్థాయి బాహ్యరుణాలు, పెరుగుతున్న వడ్డీరేట్లుఎదుర్కొంటున్నాయి. ఇది అంతర్జాతీయ క్యాపిటల్ మార్కెట్లను కష్టతరంచేస్తుంది. తక్కువ ఆదాయం దేశాలకు అధికారిక అభివృద్ధి సహాయం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో క్షీణత ఉంది. రుణ స్థాయిలు పెరగడం, మారుత్ను ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏరుణ స్థిరత్వం ఒక క్లిష్టతరమైన సవాలుగా ఉద్భవించింది. గ్లోబల్ వడ్డీరెట్ల పెరుగుదల, ఫెడరల్‌రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యవిధానాన్ని కఠినతరంచేసిన పర్యవసానంగా, ముఖ్యంగా విదేశీ కరెన్సీ- డినామినేటెడ్ అప్పులు ఉన్న దేశాలకు రుణ సేవల ఖర్చులు పెరిగాయి. ఫలితంగా అనేక దేశాలు రుణపునర్వ్యవస్థీకరణ అవసరంతో పోరాడుతున్నాయి. 2023 తీవ్రమైన వాతావరణ పరిస్థితి మరింత దిగజారింది. 1880 నుండి రికార్డు స్థాయిలోవేడిగా ఉండే వేసవితో సహాప్రపంచవ్యాప్తంగా వినాశకరమైన అడవి మంటలు, వరదలు, కరువులకు దారితీసింది. ఈ సంఘటనలు మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, జీవనోపాధికి నష్టం వంటి ప్రత్యక్ష ఆర్థికప్రభావాలను కలిగిఉంటాయి. వాతావ రణ మార్పుల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థకు గణనీయ మైన నష్టాలు వస్తాయని అధ్యయనాలు అంచనా వేస్తున్నా యి. ఉదాహరణకు, కొన్నిఅంచనాలు 2100 నాటికి గ్లోబల్ జిడిపిలో 10 శాతం సంభావ్య తగ్గింపును సూచిస్తున్నాయి. ఇది ముఖ్యంగా వాతావరణ చర్య, స్థిరమైన ఆర్థిక అభివృద్ధి, తక్కువ, మధ్య-ఆదాయ దేశాల రుణస్థిరత్వ సవాళ్లను పరి ష్కరించడం వంటిరంగాలలో బలోపేతం చేయాలనిప్రపంచ సహకారం, అవసరాన్ని నొక్కి చెబుతుంది. వీటి సాధనకు మెరుగైన ప్రపంచ సహకారం అవసరం.

# మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలపై భారత్ ఆగ్రహం



## 'బాయ్‌కాట్ మాల్దీవులు..' సోషల్ మీడియాలో వైరల్

**మాలె, జనవరి 7:** సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ మాల్దీవులు' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్ (ట్విట్టర్)లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నది. అయితే, మాల్దీవులపై భారతీయులకు ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అయితే, ఈ ఆగ్రహానికి కారణం ఏమిటంటే.. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈక్రమంలో మాల్దీవులు, లక్షద్వీప్ మధ్య పోలికలు మొదలయ్యాయి. ఈ క్రమంలో లక్షద్వీప్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను సైతం సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. లక్షద్వీప్‌లో పర్యటకాన్ని ప్రోత్సహించడం గిట్టని మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మహ్మాద్ మజీద్ అక్కసు వెళ్లగక్కారు. దీంతో భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టూరిజంపై ఆధారపడిన మాల్దీవులకు భారత్ బలం ఏమిటో తెలియదని మండిపడుతున్నారు. ఫిబ్రవరి 2న తన పుట్టిన రోజున తాను మాల్దీవులకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని.. అయితే ప్రస్తుతం రద్దు చేసుకున్నట్లు ఓ యూజర్ పేర్కొన్నారు.

రూ. 5 లక్షలు చెల్లించి మూడువారాల బస చేసేందుకు హోటల్‌ను బుక్ చేసుకున్నానని.. మాల్దీవుల మంత్రి ట్వీట్ చూసిన తర్వాత రద్దు చేసుకున్నట్లు మరో యూజర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. మాల్దీవుల మంత్రి భారత్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో 8,166 హోటల్ బుకింగ్స్, సుమారు 2,500 విమాన టిక్కెట్లు రద్దయినట్లు తెలుస్తున్నది.

**మంత్రి ఏమన్నాడంటే..**

మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మొహ్జుమ్ మజీద్ ఎక్స్ (ట్విట్టర్)లో మాల్దీవుల పర్యాటకాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. మాల్దీవుల పర్యాటకం నుంచి కఠినమైన పోటీని ఎదుర్కొంటుందన్నారు. భారత్‌లో మౌలిక సదుపాయాల కంటే రిసార్ట్ మౌలిక సదుపాయాల కంటే మాల్దీవుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. అంతటితో ఆగకుండా ప్రధాని నరేంద్ర మోడీకి సైతం ట్వీట్‌ను ట్యాగ్‌చేశారు. అలాగే మాల్దీవుల ఎంపి జాహిద్ రమీజ్ లక్షద్వీప్‌లో పర్యాటకాన్ని పెంపొందించడంపై సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.

బీచ్ టూరిజంలో మాల్దీవులతో పోటీ పడటంలో భారత్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. అయితే ఇది మంచి అడుగు, కానీ మాతో పోటీ పడడం భ్రమ అంటూ కామెంట్ చేశారు. మాల్దీవుల్లాంటి సేవలను భారత్ ఎలా అందిస్తుందని ప్రశ్నించారు. తమ దేశం ఆందించే సర్వీస్‌ను ఎలా అందించగలుగుతారు..? పరిశుభ్రంగా ఎలా ఉంచగలరు? అక్కడ గదుల్లో వచ్చే వాసన పెద్ద సమస్య' అంటూ రమీజ్ ట్వీట్ చేశారు.

**ముగ్గురు మంత్రుల సస్పెన్షన్**

భారతదేశం, ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై పెద్దఎత్తున ఆగ్రహం వ్యక్తం కావడంతో మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు మంత్రులను ఆదివారం సస్పెండ్ చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఆ ప్రకటనలో సస్పెషన్‌కు గురైన మంత్రుల పేర్లు వెల్లడించలేదు. కానీ స్థానిక మీడియాలో మంత్రులు మరియం షుయినా, మల్షా, హసన్ జిహాన్‌లను మాల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయితే ఆయా మంత్రులు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవే తప్ప తమ ప్రభుత్వానివి కావని మాల్దీవులు ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాకుండా భావప్రకటన స్వేచ్ఛ అనేది ప్రజాస్వామిక దేశంలో ప్రతిఒక్కరికి ఉంటుందని, అయితే అది బాధ్యతాయుతంగా ఉండాలే తప్ప ద్వేషాన్ని రెచ్చగొట్టేలా, వ్యతిరేకతను ఉసిగొల్పేలా ఉండకూడదని, మరి ముఖ్యంగా మాల్దీవుల ప్రభుత్వంతో విదేశాలకు ఉన్న సంబంధాలకు విఘాతం కలిగించేలా ఉండకూడదని ఆ ప్రకటనలో పేర్కొన్నది. దాంతో భారత్‌కు మాల్దీవుల ప్రభుత్వం నుంచి పెద్ద భరోసా వచ్చినట్టయింది




# భారత్ వంటి మిత్రదేశం ఉండటం మా అదృష్టం

## బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

**ఢాకా, జనవరి 7:** భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో భారతీయులు తమకు అండగా ఉన్నారని ఆమె చెప్పారు. దేశాభివృద్ధికి ప్రజాస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ప్రధాని షేక్ హసీనా ఓటుహక్కు వినియోగించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ సార్వభౌమ, స్వాతంత్ర్య దేశం. జనాభా చాలా ఎక్కువ. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను వ్యవస్థాపితం చేశాం. అది సజావుగా కొనసాగాలని కోరుకుంటున్నా. లేదంటే దేశాభివృద్ధి సాధ్యం కాదు. 2009 నుంచి 2023 వరకు తాము అధికారంలో ఉండటం వల్లే బంగ్లాదేశ్ ఈ స్థాయికి చేరుకుంది. ప్రజలు నిర్భయంగా ఓటువేసే వాతావరణాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని చెప్పారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో తమకు అండగా ఉన్నారని తెలిపారు. 1975 తర్వాత మా కుటుంబాన్ని మొత్తం కోల్పోయినప్పుడు మాకు ఆశ్రయమిచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1975లో జరిగిన పోరులో హసీనా తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయారు. దీంతో ఆమె చాలాకాలంపాటు భారత్‌లో జీవించారు. అనంతరం బంగ్లాదేశ్‌కు వెళ్లిన హసీనా.. అవామీ లీగ్ పార్టీ బాధ్యతలు స్వీకరించారు. కాగా, ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)పై ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని టెర్రరిస్టులతో పోల్చారు. ఆ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులని విమర్శించారు. ఎన్నికలను బహిష్కరించడమే కాకుండా దేశంలో హింసను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం కొనసాగాలని వారికి లేదన్నారు. దేశంలోని 300 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతున్నది. సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగియనున్నది. 27 పార్టీలకు చెందిన 1500 మంది అభ్యర్థులతోపాటు 436 మంది స్వతంత్రులు బరిలో నిలిచారు. సుమారు 11.96 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.5 కోట్ల మంది మొదటిసారి ఓటు వేస్తున్నారు. ఈ నెల 8న ఫలితాలు వెలువడనున్నాయి.



# స్టేజ్‌పై బైడెన్, చెయ్యి పట్టుకుని సాయం చేసిన జిల్ బైడెన్

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్టేజ్‌పై ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనకుండ ఆయన సతీమణి సాయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 2021 జనవరి 6వ తేదీన జరిగిన అల్లర్లను గుర్తు చేసుకుంటూ ప్రసంగించిన తర్వాత స్టేజ్‌పై నుంచి ఆయనను జిల్ బైడెన్ చెయ్యి పట్టుకుని తీసుకువచ్చారు. గతంలో ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన పలుమార్లు గందరగోళ పరిస్థితికి గురయ్యారు. స్టేజ్‌పైనే ఉండి గాల్లోనే కరచాలనం చేయడం, ఎటువైపు వెళ్లాలో తెలియక ఇబ్బంది పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా వైట్ హౌస్ సిబ్బంది జిల్ బైడెన్‌ను స్టేజ్‌పైకి అనుమతించినట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన జో బైడెన్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ అధికారంలోకి రావడం కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడతారు. నాజీ జర్మన్ మనస్తత్వం కలిగిన ఆయన తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. విద్వేషపూరిత ప్రసంగాలతో అమెరికన్ల మనసులను విషపూరితం చేస్తున్నారు అని బైడెన్ ఆరోపించారు. అమెరికా అధ్యక్ష పదవికి ఇప్పటి వరకు ఎన్నికైన వారిలో జో బైడెన్ (81) అతి పెద్ద వయస్కుడు. డెమొక్రటిక్ పార్టీ తరఫున మరోసారి ఆయన అధ్యక్ష ఎన్నికల బరిలో నిలుస్తానని ప్రకటించారు.

# ఉత్తర గాజాలో హమాస్ కమాండ్ వ్యవస్థ ధ్వంసం : ఇజ్రాయెల్



**జెరూసలెం, జనవరి 7:** హమాస్‌పై దాడులు మొదలు పెట్టిన మూడు నెలల తర్వాత ఉత్తర గాజాలో దాని కమాండ్ వ్యవస్థ మొత్తాన్ని తుడిచిపెట్టామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకటించింది. హమాస్‌లో అతి ముఖ్యమైన కమాండర్ మహమ్మద్ డెయిఫ్ ఫొటోను సంపాదించింది. ఉత్తర గాజా పట్టీలో హమాస్ సైనిక వ్యవస్థను మొత్తం ధ్వంసం చేశాం. ఇప్పుడు దానికి కమాండర్లు లేరు. దీంతో చెదురుమదురు దాడులకు మాత్రమే పాల్పడుతోంది. ఇప్పుడు మధ్య గాజా, దక్షిణ గాజాలో దాని వ్యవస్థలను ధ్వంసం చేయడంపై దృష్టి సారించాం. దీనికి కొంత సమయం పట్టవచ్చు అని ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ అన్నారు. హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మహ్మాద్ డెయిఫ్ ఫొటోను హగారీ విడుదల చేశారు. గాజా నుంచి స్వాధీనం చేసుకున్న 7 కోట్ల డిజిటల్ ఫైల్స్ నుంచి దీనిని గుర్తించామని చెప్పారు. ఇజ్రాయెల్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో ఇతడు ఉన్నాడు. విడుదల చేసిన ఫొటోలో డెయిఫ్ కప్పు పట్టుకుని కనిపించాడు. గాజా ఆపరేషన్‌లో ఇప్పటివరకు 176 మంది సైనికులను కోల్పోయినట్లు హగారీ వెల్లడించారు. ఉత్తర గాజా నుంచి రాకెట్ కాల్పులు అప్పుడప్పుడు చోటు చేసుకొంటున్నా భారీ దాడులు చేసే సత్తా హమాస్‌కు లేదని వివరించారు. సెంట్రల్ గాజా ఉగ్రవాదులతో కిక్కిరిసిపోయిందని చెప్పారు. అక్కడ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సొరంగాలతో భూగర్భ నగరమే ఉందన్నారు. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడంలో ఎటువంటి షార్ట్‌కట్‌లు ఉండవని వివరించారు. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌లో బెర్రీ కిబుట్జ్‌పై దాడికి పాల్పడిన హమాస్ నుస్రెత్ బెటాలియన్ కమాండర్ ఇస్మాయిల్ సిరాజ్, అతడి డిప్యూటీ అహ్మాద్ వాహబ్‌లను తాజాగా సెంట్రల్ గాజాలో మట్టుబెట్టారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అంతర్గత నిఘా వ్యవస్థ షిన్‌బెట్ ప్రకటించింది.

# డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!



**కీవ్, జనవరి 7:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లవుతున్నా పరిస్థితులు సద్దుమణగడం లేదు. కొన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న రష్యా ఇటీవల కాలంలో మళ్లీ దాడులను తీవ్రం చేసింది. శనివారం రాత్రే 28 డ్రోన్‌లు, మూడు క్రూజ్ క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అందులో 21 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు ఆ దేశ వైమానిక దళం అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో పోస్టు చేసింది. క్రూజ్ క్షిపణుల గురించి ప్రస్తావించలేదు. రష్యా ప్రధానంగా తూర్పు, దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. శత్రువులు దాడి వ్యూహాన్ని మార్చారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు అని ఉక్రెయిన్ వైమానిక దళ అధికార ప్రతినిధి యురీ ఇహ్నాట్ తెలిపారు.

శత్రు డ్రోన్లను చిన్నపాటి ఆయుధాలతోనే కీవ్ సేనలు ధ్వంసం చేశాయని, ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను ఆదా చేశాయని ఆయన పేర్కొన్నారు. రష్యా తాజా దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని కీవ్ తెలిపింది. ఉక్రెయిన్ వ్యాఖ్యలపై రష్యా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల కాలంలో రష్యా దాదాపు 300 క్షిపణులు, 200కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి, 2022 నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. ప్రపంచదేశాల ఒత్తిడి, రక్షణ శాఖ అధికారుల సూచన మేరకు రష్యా కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చినప్పటికీ, యుద్ధం కొనసాగుతూ ఉంది.



### రక్షణరంగంలో పరస్పర కృషికి

# మంత్రి రాజ్‌నాథ్ బ్రిటన్ పర్యటన

**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత్, బ్రిటన్‌లమధ్య ఉన్న రక్షణరంగ సంబంధాలు, భద్రతాపరంగాపరస్పర సహకారం వంటి అంశాలను పునఃసమీక్షించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బ్రిటన్ పర్యటనకు వెళుతున్నారు. సోమవారం ఆయన బ్రిటన్‌లో పర్యటించి సంయుక్తంగా యుద్ధవిమానాల అభివృద్ధి, ఇతర మిలిటరీ ప్లాట్‌ఫామ్‌లను అధునీకరణ అంశాలపై చర్చలుజరుపుతారు. బ్రిటన్ రక్షణమంత్రి గ్రాంట్‌షాప్స్‌తోకలిసి రాజ్‌నాథ్ ఇతరకీలక అంశాలన్నింటిపైనా చర్చలుజరుపుతారు. భద్రత, రక్షణ, పారిశ్రామిక పరస్పరసహకారాలు ఈ చర్చల్లో కీలకంగా ఉంటాయి.

బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, విదేశాంగ మంత్రి డేవిడ్ కేమరాన్‌లను కూడా కలుసుకుంటారు. రక్షణ మంత్రితోపాటు ఉన్నతస్థాయి సీనియర్ అధికారులు త్రివిధ దళాలనుంచి పాల్గొంటారు. డిఆర్‌డిఒ, రక్షణరంగ ఉత్పత్తి, ఇతర కీలక సంస్థలప్రతినిధులు కూడా రాజ్‌నాథ్‌తో వెళతారు. బ్రిటన్ సిఇఒలు, పారిశ్రామిక దిగ్గజాలు, యుకె రక్షణరంగ పారిశ్రామికరంగంతో కూడా చర్చలుజరపుతారు. సంక్లిష్టమైన యుద్ధ రక్షణరంగ టెక్నాలజీపై ఇరువురి పరస్పర సహకారంపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతాయని అంచనా. ద్వైపాక్షిక రక్షణరంగపారిశ్రామిక విభాగంలో పరస్పర సహకారంపైనే ఎక్కువ దృష్టిపెడతారు. అలాగే ఇండోపసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌యుద్ధం వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి.


# భూటాన్ రాజకుటుంబం భూమినే కబ్జా చేసిన చైనా!



**బీజింగ్, జనవరి 7:** చైనా భూదాహానికి అంతులేకుండా పోయింది. మన పొరుగు దేశమైన భూటాన్ భూమిని చైనా భారీగా కబ్జా చేసింది. చరిత్ర పరంగా భూటాన్‌కు ఎంతో కీలకమైన బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతంలో ఏకంగా టౌన్‌షిప్‌లను నిర్మించడం ప్రారంభించింది. తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రాలు ఈవిషయాన్ని చెబుతు న్నాయి. దీనిపై 'యూనివర్సిటీ ఆఫ్ లండన్'కు చెందిన ఎస్ఒఎఎస్ ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్ట్ స్పందించారు. 'అక్కడి (భూటాన్‌లోని) చారిత్రక ప్రదేశంపై చైనా ప్రతినిధులు అనుమానాస్పద ప్రకటన చేశారు. బలహీనమైన పొరుగు దేశం కావడంతో.. స్పందించడానికి పరిమిత అవకాశాలు మాత్రమే దానికి ఉన్నాయి.' అని పేర్కొన్నారు. దీనిపై స్పందించడానికి భారత్‌లోని భూటాన్ ప్రతినిధి జనరల్ వెట్సోప్ నాంగ్యాల్ నిరాకరించారు. చర్చలు జరుగుతున్న వాటిపై బహిరంగం ప్రకటనలు చేయడం తమ ప్రభుత్వ విధానాలకు విరుద్ధమన్నారు.

2020 నాటి ఉపగ్రహ చిత్రాలతో పోలిస్తే బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతం పూర్తిగా మారిపోయింది. ఇక్కడ భారీ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. లోయల్లో కూడా నిర్మాణాలున్నాయి. తాజాగా చాతమ్ హౌస్ జియో ఇంటెలిజెన్స్ పరిశోధకులు మాట్లాడుతు 'భూటాన్ రాజ కుటుంబం పూర్వీకుల వారసత్వం ఈ పర్వతాల్లో ఉంది. ఇప్పుడు చైనాను ఆపేంత శక్తి ఆ ప్రభుత్వానికి లేదు' అని పేర్కొన్నారు. ఇటీవల జకర్‌లుంగ్ లోయల్లో డ్రాగన్ చేపట్టిన అక్రమ నిర్మాణాల ఉపగ్రహ చిత్రాలు విడుదలయ్యాయి. ఒకవైపు సరిహద్దు వివాదంపై భూటాన్‌తో అధికారికంగా చర్చలు జరుపుతూ.. మరోవైపు దాని భూభాగంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ చైనా ద్వంద్వ వైఖరి అనుసరిస్తోంది. భారత్, చైనా సైనికుల మధ్య 2017లో తీవ్ర సైనిక ప్రతిష్ఠంభన నెలకొన్న డోక్లామ్ సరిహద్దులోని భూటాన్ భూభాగంలో కట్టడాలను చైనా చురుగ్గా కొనసాగిస్తూ పెద్ద సంఖ్యలో ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

# బతకడం కంటే జైల్లో చనిపోవడమే మేలు!



## జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్

**ముంబయి, జనవరి 7:** జీవతంపై ప్రతి ఆశను కోల్పోయాను. ప్రస్తుత స్థితిలో జీవించడం కంటే జైలులో మరణిస్తేనే మంచిదేమో అని కెనరా బ్యాంక్‌లో రూ.538 కోట్ల మోసం చేసిన కేసులో నిందితుడైన జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్ ఇక్కడి ప్రత్యేక కోర్టులో కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత యేడాది సెప్టెంబర్ 1న ఆయన్ను అరెస్టు చేసిన సంగతితెలిసిందే. బ్యాంకు మోసంకేసులో ఆయనకు సంబంధం ఉందని ఇడి వాదనలు వినిపించింది. ప్రస్తుతం ఆయన ఆర్థర్ రోడ్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎంజి దేశ్‌పాండే ఎదుట ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన్ను కోర్టులో ప్రవేశపెట్టగా, తన వ్యక్తిగత వాదనలువినాలని నరేశ్‌గోయల్ న్యాయ మూర్తిని కోరారు. అందుకు ఆయన అనుమతి ఇవ్వడంతో బాధాతప్త హృదయంతో రెండు చేతులూ జోడించి తన ఆవేద నను వెలిబుచ్చారు. న్యాయస్థానంవద్ద రోజు వారీగా వాదనల్ని నమోదు చేసే రికార్డుల్లో ఆయన మొత్తం శరీరంలో నిరంతర ప్రకంపనలు వస్తున్నాయని, ఆరోగ్యంకూడా బాగోలేదని నమోదు చేయడం గమనార్హం.

నేను ఆయన మాటలు ఓపికగా విన్నాను. మాట్లాడుతున్నప్పుడు ఆయన్ని గమనిం చాను. ఆయన శరీరంలో ప్రకంపనలు చూశాను. ఆయన నిలబడేందుకు కూడా సాయం కావాల్సి వస్తోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. తాను ఎంతో బలహీనమయ్యానని, జెజె హాస్పిటల్‌కు పంపించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జెజె హాస్పిటల్‌కు పంపేబదులు జైలులో చనిపో యేందుకు అనుమతించాలని వేడుకున్నారు. న్యాయస్థానానికి వ్యక్తిగతంగా వచ్చి హాజరయ్యేందుకు కూడా శరీరం సహకరించడం లేదని, భౌతిక హాజరు నుంచి మినహాయించాలని కోరారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై సరైన చర్యలు తీసుకో వాలని ఆయన న్యాయవాదులకు కోర్టు ఆదేశాలిచ్చింది. ఆయన బెయిల్ పిటిషన్‌పై ఇడితన స్పందన తెలియజేయడంతో తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

# మోడీ కేబినెట్లోకి కుమారస్వామి: అర్జున రాయబారం



బెంగళూరులోఆదివారం మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన కేంద్ర మంత్రి అర్జున ముండా

**బెంగళూరు,జనవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి :** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి జెడిఎస్‌తో పొత్తుపెట్టుకుని ఉమ్మడిగా పోటీ చేయాలని బిజెపి కేంద్ర నాయకత్వం నిర్ణయించటంతో ఇక్కడ బెంగళూరులో కేంద్రమంత్రి అర్జునముండా మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం కేంద్రమంత్రి దేవెగౌడ నివాసానికి చేరుకుని చర్చించారు. ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించటంతో వివిధ రాష్ట్రాల్లో ప్రధానమైన ప్రాంతీయ పార్టీలను బిజెపి అక్కున చేర్చుకొంటుంది. దీంట్లో భాగంగా కర్ణాటకలో 28స్టీట్లలో జెడిఎస్‌తో పొత్తు పెట్టుకుని పోటీచేయాలని నిర్ణయించింది. ఈలోగా అయిదురాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన కేంద్రమంత్రులు ఖాళీచేయగా మిగిలిన శాఖలకుగాను కర్ణాటక నుంచి జెడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డి. కుమారస్వామిను కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకుని ఇక్కడ బిజెపి అత్యధిక సీట్లు గెలిచేలా వ్యూహం పన్నినట్లు సమాచారం. ఈమేరకు ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ దేవెగౌడతో చర్చించారు. తన కుమారుడికి కేంద్ర కెబినెట్లో చోటుకల్పిస్తే ఇరుపార్టీల పొత్తు కొనసాగుతుందని షరతు విధించారు. తదనంతరం కేంద్ర మంత్రి అర్జున ముండాను రాయభారానికి పంపారు. కర్ణాటకలోని అడవి గొల్లలు (కాడుకురుబ) ఎస్టీ జాబితాలోనికి చేర్చేలా దేవెగౌడతో చర్చించేందుకు వచ్చానని తెలిపారు. పాత మైసూరు ప్రాంతం జిల్లాల్లో సిద్దరామయ్య ప్రాతినిధ్యం వహించే కురుబ కులానికి దగ్గరగా ఉన్న అడవి గొల్లలకు ఎస్టీగా రిజర్వేషన్లు కల్పిస్తే సిఎం దూకుడుకు కళ్లెం వేయవచ్చన్న ఆలోచన కూడా ప్రధానికు ఉండి ఉండవచ్చు.

వ్యూహంలో భాగంగానే అటు కుమార స్వామిని కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకోవటం ఇటు కాడుకురుబ కులస్తులకు ఎస్టీ జాబితాలో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వటం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలను తమ గూటికి చేర్చుకునేందుకు మోడీ ప్రణాళికగా చెబుతున్నారు. కుమారస్వామి కెబినెట్‌లో చేరతారన్న వార్తలు ఇవాళ భగ్గుమన్నాయి.

# అదృశ్యమైన బాలికలు సేఫ్

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్

**భోపాల్, జనవరి 7:** రాజధాని భోపాల్ శివారులో వసతి గృహం నుంచి అదృశ్యమైన 26 మంది బాలికలు క్షేమంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. రాజధానికి 20 కిలోమీటర్ల దూరంలోని పర్వాలియా ప్రాంతంలో ఉన్న అంచల్ బాలికల వసతి గృహం నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారన్న ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి వారు ఎక్కడున్నారో కనుక్కొన్నారు. ఈ సంఘటనపై సిఎం మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కనిపించకుండా పోయిన బాలికలను గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్లు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వసతి గృహాలపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో ఈ వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేయగా బాలికలు అదృశ్యమైన విషయం వెలుగులోకి వచ్చింది. మొత్తం 68 మంది బాలికల్లో 26 మంది తక్కువగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తించారు. వసతి గృహం డైరెక్టర్‌ను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇంటిపై బెంగతోనే బాలికలు తమ నివాసాలకు వెళ్లారని భావిస్తున్నట్లు భోపాల్ రూరల్ ఎస్పీ ప్రమోద్‌కుమార్ సిన్హా మీడియాకు తెలిపారు. బాలికల అదృశ్యమైన వార్తలపై అంతకుముందు బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, తక్షణమే స్పందించిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 756

## ఐదుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 756 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఐదుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,18,134కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,80,693మంది కోలుకోగా 4,049 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,392కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

# పంచాయతీ ఎన్నికలు ఉన్నట్టా.. లేనట్టా?

## 31వ తేదీతో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం
## ఎన్నికల నిర్వహణకు ఇసి రెడీ.. సిద్ధంగాలేని సర్కారు
## ఆరు గ్యారంటీలపైనే ప్రభుత్వ ఫోకస్

**ప్రభాతవార్త, వరంగల్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు ఈ నెల 31తో ముగియనుంది. మరో 21 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఈలోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నిలక నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించపోవడంతో క్షేత్రస్థాయిలోనూ కసరత్తు ముందుకు సాగడం లేదు, ప్రభుత్వం ఇప్పటి కిప్పుడు ఆదేశాలు జారీ చేసినా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

**గ్రామాల్లో కోలాహలం**

జనవరి 31తో పంచాయతీ పాలన ముగుస్తుండ డంతో త్వరలో తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశావ హులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమం లో గ్రామాల్లో కోలాహలం ఉండ బోతుంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో మాదిరిగానే మూడు దఫాలుగా నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు, 2816 వార్డులకు ఎన్నికలు జరుగునున్నాయి.

**కాంగ్రెస్ జోరు..**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసి జోరుమీద ఉంది. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజవర్గా లను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్ని కల్లో ఘోర పరాజయం పాలైంది. మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ఈసారి పంచాయతీ ఎన్ని కల్లో ఘనవిజయం సాధించి సత్తచాటాలని చూ స్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కొ న్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్దసంకటాన్ని తెచ్చిపెట్టబోతున్నాయి.

**లోకసభ ఎన్నికల తర్వాతే..**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కవ లోక్‌సభ సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉందని తెలుస్తోంది.

**ఆదేశాలు రాలేదు : కల్పన, పంచాయతీ అధికారి**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని జిల్లా పంచాయతీ అధికారి కల్పన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# సీతారామ కాలువల పనులు మేలోగా ముగించాలి

## సత్తుపల్లి-పాలేరు టన్నెల్ నిర్మాణాలు వేగవంతం చేయండి
## సీతారామ ఎత్తిపోతలపై మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, తుమ్మల సమీక్ష

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సీతారామ కాలువల పనులు అన్ని మే నెలలోగా ముగించాలని సత్తువల్లి,పాలేరు టన్నెల్ నిర్మాణాలు వేగిరతరం చేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఇరత ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లా డుతూ సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, ఎన్ఎస్‌పి ఆయకట్టులోని సుమారు లక్షా 60వేల ఎకరాలకు నీరు అందించడం సాధ్యమౌతుందని ఆయన నీటిపారుదలశాఖ అధికారులకు దిశనిర్దేశించారు.

సీతారామా ప్రాజెక్టుపై 7500 కోట్లు వ్యయం చేశామని పంపుహౌజ్‌లు కూడా పూర్తి అయినాయని ఆయన వివరించారు. వ్యవసాయశాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాకు మొత్తంగా సాగు తాగునీరు అవసరాలు తీర్చేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడాలంటే ఏన్కూర్ వద్ద లింక్ కెనాల్ పనులకు టెండర్లు పూర్తిచేసి పనులు మొదలు పెట్టాలని కోరారు. 70కోట్ల వ్యయంతో పనులు జరిపితే వైరాప్రాజెక్టు లంకసాగర్ బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరు అందుతుందని నాగేశ్వరావు తెలిపారు.

యాతాల కుంట భూసేకరణ పూర్తైతే సత్తుపల్లి టన్నెల ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్‌కు ఈ సీజన్‌లో నీరు అందుతుందని ఆయన తెలిపారు.

సత్తుపల్లి ట్రంకు కెనాల్ కోసం భూసేకరణకు12 కోట్లరూపాయలు చెల్లించాలని ఆయన కోరారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు నీటిని అందించేందుకు వీలుగా నిర్మాణాలు వేగిరతరం చేయాలని కోరారు. సీతారామా ద్వారా ఎన్ఎస్‌పికి నీరు అందించడం సులభం అవుతుందని అన్నారు.

# అంగరంగ వైభవంగా కొమురెల్లి మల్లన్న కళ్యాణం



స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకవస్తున్న మంత్రులు కొడా సురేఖ, పొన్నం ప్రభాకర్

## హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/ కొమురవెల్లి, జనవరి 7, ప్రభాతవార్త:** భక్తుల ఇలవేల్పు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణో త్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలో ఆదివారం ఉదయం 10.45 నిమిషాలకు అంగరంగ వైభవంగా జరిగింది. వధువు తరవున మహాదేవుని వంశస్తులు కన్యా దానం చేయగా వరుడు తరవున పడిగన్నగారి వంశ స్తులు స్వీకరించారు. అనంతరం బలిజ మెడలమ్మ, గొల్ల కేతమ్మలను మలి ్లకార్జునుడు పెళ్లాడాడు. దేవాలయ ప్రాంగణంలోని తోట బావి వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్ద వైదికుల మంత్రోచ్ఛారణలు, భాజా భజంత్రీలతో స్వామి వారి కల్యాణాన్ని వెండి సింహాసనంపై కన్నుల పండువగా నిర్వహించారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని పీఠాధిపతి సిద్ధ లింగ రాజకేశి కేంద్ర శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో వేద పండితులు ఈ క్రతువును నిర్వహించారు.

స్వామి వారి కళ్యాణోత్స వాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి అలయాన్ని సరా ్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకను తిలకించేందుకు రాష్ట్రంలోని భక్తులతో పాటు పక్క రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం తరవున దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించారు. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. జనగామ, మేడ్చల్ ఎమ్మెల్యేలు రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌లు హాజరయ్యారు. అంతకు ముందు ఉదయం గ్రామ పంచాయతీ తరవున బియ్యం, పట్టు వస్త్రాలు సర్పంచ్ సార్ల లత కిష్టయ్య అధ్వర్యంలో కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. మల్లన్న నామస్మరణతో మార్మోగిన తోట బావి ప్రాంగణం కళ్యాణం అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని పులకరించిపోయారు. స్వామి వారి కల్యా ణోత్స వాన్ని వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంతో మూడు నెలల పాటు సాగే స్వామి వారి బ్రహ్మో త్స వాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

## బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 7, ప్రభాతవార్త:** ఉచిత బస్సు ప్రయాణ పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ (టిఏటియూ) ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల ఆరాటం, ఆకలి కేకల పోరాటం అంటూ ఛలో హైదరాబాద్ పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్తకు నెలకు 15వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని, ఆటో మోటార్ రవాణా కార్మికులకు ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్‌టీసీకి ప్రత్యామ్నాయ రవాణా మార్గలలో ఆటో ఒకటి అని, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 8 లక్షల మంది ఆటోలు నడుపుతూ ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. నూతన ప్రభుత్వం తీసుకున్న ఉచిత బస్సు పథకంతో 80శాతం మంది ఆటోడ్రైవర్లు ఒక్కసారిగా ఉపాధి కోల్పోయి, కుటుంబపోషణ, నెలవారీ వాయిదాల చెల్లింపులు కట్టలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, ఇటీవల ఈ మనస్థాపంతోనే నవీన్‌గౌడ్ అనే ఆటోడ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు జరగక ముందే ప్రభుత్వం ఆటోడ్రైవర్ల పట్ల సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షం రాష్ట్ర వ్యాప్తంగా తమ కార్యాచరణ ప్రకటించి, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నా కార్యక్రమంలో కనీస వేతనాల బోర్డు చైర్మన్ పి.నారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్.రూప్‌సింగ్, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పోలె నిరంజన్, మినిమం వేజెబోర్డు సభ్యులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ చట్టాల్లో మార్పులకు అధ్యయనం

## ఐసిఎస్ఐ ప్రెసిడెంట్ సిఎస్ మాన్షీగుప్తా
## శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీలో
## ముగిసిన జాతీయ పరిశోధన సదస్సు

**శామీర్‌పేట, జనవరి 7, ప్రభాతవార్త:** కార్పొరేట్ చట్టాలు, మార్పులు, అభి వృద్ధి, వాటాదారుల ప్రయోజనాల కోసం ప్రస్తుత చట్టాలలో మార్పులు తీసు కురావటానికి కార్ప్ కాన్ 2024లో అధ్యయం చేయటానికి మూడు రోజుల పాటు జాతీయ స్థాయిలో సదస్సును నిర్వహించామని ఇన్‌స్ట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) ప్రెసిడెంట్ సిఎస్ మాన్షీ గుప్తా పేర్కొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో కార్పోరేట్ గవర్నెన్స్‌లో మొదటి జాతీయ పరిశోధన సదస్సు జరిగింది. ఐసిఎస్ఐ సిసిజిఆర్‌టి-హైదరాబాద్, నల్సార్ లా యూనివర్సిటీ ఆఫ్ లాతో కలిసి కార్ప్‌కాన్ 2024 అనే దానిపై మూడు రోజుల పాటు జాతీయ సదస్సును నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన సదస్సు ముగిసింది. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐసిఎస్ఐ ప్రసిడెంట్ సిఎస్ మాన్షీ గుప్తా మాట్లాడుతూ ఐసిఎస్ఐ తన మొదటి ఎడిఆర్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో వచ్చె మార్చి 31లోగా ప్రారంభించి దేశం న్యాయపరమైన పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 1.05లక్షల మంది కంపెనీల సెక్రటరీలు ఉండగ, కేవలం మన దేశంలోనే 71వేల మంది సెక్రటరీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. కంపెనీ సెక్రటరీల వృత్తిని ప్రోత్స హించటానికి నియంత్రించటానికి, అభివృద్ధి చేయ టానికి భారత ప్రభుత్వ కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ యాజమాన్యంలోని భారతదేశంలోని జాతీయ వృత్తిపరమైన సంస్థ, నల్సార్ యూనివర్సిటీ నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ పబ్లిక్ లా స్కూల్, నేషనల్ లా యూనివర్సిటీతో కలిసి కార్పోరేట్ గవర్నెన్స్‌లో కార్ప్ కాన్ 2024 మొదటి జాతీయ సహచరులతో ఆలోచనలను మార్పిడి చేసుకోవటానికి విలువైన అంతర్మథష్టులను పొందటానికి నెట్‌వర్క్‌లో పాల్గొనటానికి ఒక వేధికగ ఈ సదస్సు కొనసాగిందని ఆయన అన్నారు. కాన్ఫరెన్స్ పరిశోధకులు, పండితుల నుంచి మొత్తం 60 పరిశోధన పత్రాల ప్రదర్శనలు జరిగి చర్చించటం జరిగిందన్నారు. అధ్యయనం చేసి వాటి తాజా ఫలితాలను సమర్పించటం జరిగిందన్నారు. కార్పోరేట్ చట్టం,ఫైనాన్స్‌లో ఆసక్తిని కల్గి ఉన్న రంగాలలో అవగాహన కల్పించటం జరిగిందని ప్రసిడెంట్ మాన్షీ గుప్తా వివరించారు. పరిశ్రమలు, విద్యా అసమానమైన వేగంతో న్యాయాన్ని అందిస్తుం దన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించాలనుకున్న మొదటి కేంద్రం మంచి మౌళిక సదుపాయాలు కల్గిన వివిధ నగరాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన ఉందన్నారు. ఐఎస్‌సిఐ దేశవ్యాప్తంగ 200ప్లస్ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు, త్వరలో ఓయు, కాకతీయ యూనివర్సిటీల్లోనూ తెలంగాణకు చెందిన మూడు యూనివర్సిటీలతో ఎంఒయులు కుదుర్చుకోవటానికి యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు మాట్లాడుతూ నల్సార్




శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగిన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతున్న ఐసిఎస్ఐ ప్రసిడెంట్ సిఎస్ మాన్షీ గుప్తా,పాల్గొన్న వైస్‌ప్రసిడెంట్ సిఎస్‌బి నరసింహన్, నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు, సిఎస్ఆర్ వెంకటరమణల దృశ్యం

సదస్సును నిర్వహించుకోవటం జరిగిందన్నారు. 168కంపెనీల సెక్రటరీలు, న్యాయవాదులు, న్యాయ నిపుణులు, మేధావులు ఈ సదస్సులో పాల్గొనటం జరిగిందన్నారు. కార్పోరేట్ చట్టాలు,పాలనలో అభివృద్ధిలు, పోకడలుపై సదస్సు జరగటం ప్రధాన సమ్మేళనం అని అన్నారు. కార్పోరేట్ గవర్నెన్స్‌లో అత్యుత్తమంగ ముందంజలో ఉన్న పరిశ్రమ నాయకులు, కార్పోరేట్ నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొనటం జరిగిందన్నారు. కార్పోరేట్ చట్టం, పాలనారంగంలోని తాజా పోకడలు, పురోగతులను చర్చించటానికి, విశ్లేషించటానికి సంస్థలు రెగ్యులేటర్‌ల విజ్ఞానం నైపుణ్యాన్ని ఒక చోట చేర్చి అత్యాధునిక పరిశోధనలకు ఒక వేధిక కార్పోరేట్ చట్టం,పాలనకు దోహదపడు తుందన్నారు. న్యూఢిల్లీలోని కార్పోరేట్ గవర్నెన్స్‌లో ఎక్సలెన్స్ కోసం తన 23వ యుసిఎస్ఐ జాతీయ అవార్డులను అందించిం దన్నారు. ఐసిఎస్ఐ ఇంటర్‌నేషనల్ ఎడిఆర్ సెంటర్ ఒక కొత్త చొరవను అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించే ఉద్దేశంతో 50వ జాతీయ సమావేశంను ప్రారంభించామన్నారు. న్యాయ వ్యవస్థ నిర్మాణానికి దోహదపడు తుందన్నారు. న్యాయస్థానాలలో పెరిగిపోతున్న కేసులను తగ్గించటంలో సహాయపడుతుందని యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించటానికి సిద్దం అవుతుందన్నారు. ఈ సందర్భంగ సిటీ సెంటర్‌ను ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నల్సార్ లా యూనివర్సిటీ పట్ల మంచి ఆసక్తిని కనబర్చినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నల్సార్‌లో జరిగిన జాతీయ సదస్సులో ఐసిఎస్ఐ వైస్‌ప్రసిడెంట్ సిఎస్‌బి నరసింహన్, ప్రోగ్రామ్ డైరెక్టర్ సిఆర్ఆర్ వెంకటరమణ పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీలో రూ.2.1 కోట్ల కుంభకోణం

## ఇద్దరు పశుసంవర్థక డిప్యూటీ డైరెక్టర్లపై కేసు
## మరో ఇద్దరు కాంట్రాక్టర్ల గుర్తింపు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వ హయంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై పశుసంవర్ధక శాఖకు చెందిన ఇద్దరు డిప్యూటీ డైరక్టర్లపై కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో అమలు చేసిన ఈ పథకం నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొనుగోలు చేసిన గొర్రెలకు సంబంధించి కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మకై 2.1 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడినట్లు గుర్తించారు. ప్రస్తుతం వీరిలో ఇద్దరు కాంట్రాక్టర్లు, మరో ఇద్దరు పశుసంవర్ధక శాఖ అధికారులపై కేసులు నమోదు చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన గొర్రెల పంపినీ పథకం కింద నిందితులు ఆంధ్రప్రదేశ్ నుండి గొర్రెలను కొనుగోల చేసి తెలంగాణలోని లబ్దిదారులకు పంపిణీ చేశారు.

అయితే ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని యాచారంలో గొర్రెల వ్యాపారులకు సొమ్ములు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గొర్రెల విక్రయానికి సంబంధించిన సొమ్ములు రాలేదంటూ వ్యాపారులు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అయితే నిందితులు గొర్రెల అమ్మకందార్ల బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకుని, అందులో సొమ్ము జమ చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. ఈ విధంగా తప్పుడు ఎంట్రీలు నమోదు చేసి, దొంగ రికార్డులతో 2.1 కోట్ల రూపాయలను వేరే ఖాతాలకు మళ్లించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. అయితే ఈ కేసులో మరి కొందరి ప్రమేయం ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతోంది. కాగా గత నెలలో మాసాబ్ ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కొన్ని ప్రభుత్వం ఫైళ్లను దొంగిలించడం, మరికొన్నింటిని ధ్వంసం చేసే ప్రయత్నాలు చేయడంతో అవి బయటపడ్డాయి. వాచ్‌మన్ ఫిర్యాదుతో మాజీ మంత్రికి చెందిన ఓఎస్డీపై అప్పట్లో దీనిపై కేసు నమోదైంది. తాజాగా గొర్రెల కుంభకోణం బయటపడటంతో ఈ ఫైళ్ల గల్లంతుకు, ఈ కుంభకోణానికి ఏమైనా సంబంధం ఉందా అనే దానిపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో మాంగళ్య షాపింగ్‌మాల్

## ప్రారంభించిన సినీనటి రాశిఖన్నా



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో షాపింగ్‌కు ఒక కొత్త అనుభూతిని మాంగళ్య షాపింగ్ మాల్ తీసుకొచ్చిందని ప్రముఖ సినీ నటి రాశిఖన్నా అన్నారు. హైదరాబాద్ హస్తినాపూర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన మాంగళ్య షాపింగ్ మాల్‌ను రాశి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహాది వేడుకలకు, అన్ని శుభకార్యక్రమాలకు మాంగళ్య షాపింగ్ మాల్ అనుకూలమైందన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ చైర్మన్ కాసం నమశ్శివాయ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలకు అందిస్తున్నామన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 18వ స్టోర్ అని అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ మాంగళ్య షాపింగ్ మాల్ తన డివిజన్‌లో ప్రారంభం కావడం ఆనందంగ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ డైరక్టర్లు కాసం మల్లికార్జున్, కాసం కేదారి, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్, పుల్లూరు వరుణ్ విశాల్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ గండం

## అవిశ్వాసం వైపు కౌన్సిలర్ల అడుగులు
## మహబూబ్‌నగర్‌లో కలెక్టర్‌కు 31మంది వినతి
## బిఆర్ఎస్‌కు తలనొప్పిగా మారిన వ్యవహారం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ గండం ఏర్పడినట్లు అయింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించుకోలేదని, తాము ప్రతిపాదించిన పనులను చేయలేదని, సరైన రీతిలో అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపిస్తూ అవిశ్వాసం వైపు అడుగులు వేస్తున్నారు. ఎలాగైన మున్సిపల్ చైర్మన్లకు కుర్చీ నుంచి దించాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అందుకు అనుగుణంగా కౌన్సిలర్లను సమాయత్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో జతకట్టడం వల్లఅవిశ్వాసంపెట్టడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాసం పెట్టాలనే ఉద్దేశంతో కౌన్సిలర్లు కలెక్టర్లకు వినతిపత్రం అందజేయడం చర్చనీయాం శంగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపల్ పాలకమండలి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా అవిశ్వాసం పెట్టడానికి అవకాశం ఉండడంతో ఆ దిశగా అధికార పార్టీ నేతలు చక్రం తిప్పుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందినవారే చైర్మన్లుగా కొనసాగుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలువురు మున్సిపల్ చైర్మన్ల పదవులకు ఎసరొచ్చింది. అందులో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 49వార్డులు ఉండగా అందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో నలుగురు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే చైర్మన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్లే కాకుండా కాంగ్రెస్, ఎంఐఎం,బీజేపీ కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాస తీర్మానం కోసం కలెక్టర్‌కు జి రవినాయక్‌కు శనివారం వినతి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులుతోపాటు వైస్ చైర్మన్ తాటి గణేశ్‌పై అవిశ్వానికి కౌన్సిలర్లు నిర్ణయించారు.

ఈమేరకు అన్ని పార్టీలకు చెందిన 32మంది కౌన్సిలర్లు సంతకం చేసి మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్‌ను కలిసి అవిశ్వాసానికి అనుమతి కోరారు. అదేవిధంగా కోస్గి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు ఇప్పటికే అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని నారయణపేట కలెక్టర్‌కు వినతిప్రతం అందజేశారు. అయితే వనపర్తి మున్సిపాలిటీలో కూడా కౌన్సిలర్లు అవిశ్వాసం దిశగా పావులు కదుపగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కలుగజేసుకొని పరిస్థితిని చక్కబెట్టారు. జడ్చర్లలోనూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఓటమికి మున్సిపల్ చైర్మన్ భర్త, ఆయనతోపాటు ఒకరిద్దరు కౌన్సిలర్లు చేసిన అవినీతే కారణ మంటూ కౌన్సిలర్లు సమావేశమై అవిశ్వాసం వైపు అడుగులు వేశారు. అయితే లక్ష్మారెడ్డి కౌన్సిలర్లతో సమావేశమై పరిస్థితిని ప్రస్తుతానికి చక్కబెట్టారు. కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై కూడా అవిశ్వాసం పెట్టే దిశగా కౌన్సిలర్లు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. అయితే ఉమ్మడి జిల్లాలోని చాలా మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి నెలకొనడంతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది. చైర్మన్లను, కౌన్సిలర్లను కాపాడు కునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

# ‘బంధు’ పథకాలే కొంప ముంచాయి

## సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చాల్సింది

## జహీరాబాద్ సన్నాహక సమీక్షలో మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లలో 39 సీట్లు గెలిచామని,ఇది తక్కువ సంఖ్య ఏం కాదని, మూడింట ఒక వంతు సీట్లు గెలిచినట్లేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఆదివారంనాడు తెలంగాణ భవన్‌లో జహీరాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు జహీరాబాద్ లోక్‌సభ నేతలు పాల్గొన్నారు. అనంతరం వారికి మాజీ మంత్రి కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. 2014లో అనివార్యంగా ఒంటరిగా పోటీ చేశామని, అప్పుడు సంస్థాగతంగా పార్టీ గట్టిగా లేకపోయినా ప్రజలు తమను దీవించారని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. జుక్కల్‌లో హన్మంత్ షిండే ఓడిపోతారని అస్సలు ఊహించలేదని చెప్పారు. కేవలం 1,100 ఓట్లతో షిండే ఓడిపోయారని,నాటి విషయాలను గుర్తు చేశారు. నారాయణఖేడ్ నుంచి వచ్చిన కాంగ్రెస్ నేత జుక్కల్‌లో గెలిచారన్నారు. ఇలాంటి విచిత్రాలు చాలా జరిగాయని పేర్కొన్నారు. దళితబంధు పథకాన్ని నిజాంసాగర్ మండలంలో 100 శాతం ఇచ్చినా,మిగతా వర్గాల ఓట్లు వేయలేదనే ఆవేదన చెందారు. ఒకరికి సాయం అందితే మరొకరు ఈర్ష్యపడేలా సమాజం తయారైందని కెటిఆర్ తెలిపారు. ఈ బంధు పథకాల ప్రభావం తమపై పడిందని వ్యాఖ్యానించారు. కొత్త వింతలా,పాత ఒక రోతలా ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వారు కూడా కెసిఆర్ సిఎం కానందుకు బాధ పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో కెసిఆర్ పట్ల అభిమానం చెక్కు చెదరలేదని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం కడుపు చించుకుని కొట్లాడేది బిఆర్ఎస్ మాత్రమేనని, బిఆర్ఎస్ బలంగా లేకపోతే మళ్లీ తెలంగాణ పదం మాయం చేసేందుకు పార్టీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అప్రతిష్ట మూటగట్టుకుందని,కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఇప్పటికే ప్రజల నుంచి నిరసన సెగలు మొదలయ్యాయన్నారు. అప్పుల బూచీ చూపించి హామీల నుంచి తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరుగబోతుందని, ఈ మూడు ముక్కలాటలో బిఆర్ఎస్‌కే పరిస్థితి అనుకూలంగా ఉన్నాయని కెటిఆర్ అన్నారు. కెసిఆర్ పట్ల సానుభూతి,కాంగ్రెస్‌కు దూరమైన వర్గాలు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి బాటలు వేస్తాయని కెటిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్‌లను మార్చి ఉండే బాగుండేదనే అభిప్రాయం బలంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగవని,కాంగ్రెస్ ప్రభుత్వం అనేక తిరోగమన చర్యలకు పాల్పడుతోందని,బిఆర్ఎస్ తెచ్చిన పథకాలు రద్దు చేస్తున్నారని విమర్శించారు. జహీరాబాద్ పార్లమెంట్ సీటును బిఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అన్నప్పుడు ఎత్తుపల్లాలు తప్పవని,2009 పది అసెంబ్లీ సీట్లే గెలిచిన పార్టీ కేవలం ఆరు నెలల్లోనే కెసిఆర్ దీక్షతో పరిస్థితి పూర్తిగా మారిందని కెటిఆర్ గుర్తు చేశారు. అక్కడి నుంచి గులాబీ జెండా అంటే గౌరవం పెరిగిందన్నారు. కాంగ్రెస్ 420 హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఒత్తిడి పెంచాలని పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. జిల్లాల సంఖ్య తగ్గించేందుకు రేవంత్‌రెడ్డి కమిషన్ వేస్తామంటున్నారని,కొత్త జిల్లాలు రద్దు చేస్తే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం మీద విమర్శల విషయంలో బిఆర్ఎస్ తొందరపడటం లేదని,అభివృద్ధిని తక్కువ చేసి చూపి అప్పుల పాలు చేశామని కాంగ్రెస్ వాళ్లే మొదట దాడి మొదలు పెట్టారన్నారు. కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ శ్రేణులను విమర్శిస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదని మాజీ మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు.

# కెసిఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను తెలంగాణ మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ పరా మర్శిం చారు. కెసిఆర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆదివారం బంజారాహిల్స్‌లో నందినగర్ చేరుకున్న మాజీ గవర్నర్ దంపతులు కెసిఆర్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. నరసింహన్ దంపతులను తొలుత బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సాదరంగా ఆహ్వానించారు. కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి సాదరంగా ఆహ్వానించారు. కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి స్థాయిలో కోలుకోవాలని మాజీ గవర్నర్ నరసింహన్ ఆకాంక్షించారు. కెసిఆర్ సతీమణి శోభతో పాటు ఇతర కుటుంబసభ్యులను పలకరించారు. కెసిఆర్ నివాసానికి వచ్చిన అతిథులకు కెసిఆర్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి సంప్రదాయ పద్ధతిలో అతిథి మర్యాదలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్,ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ హోంమంత్రి మహమూద్‌అలీ కూడా కెసిఆర్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలువావాలని ఆకాంక్షించారు.

# మేడారానికి పోటెత్తిన జనం



**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర సమీపిస్తుండగా పొరుగు రాష్ట్రాల నుండే కాకుండా తెలంగాణ ప్రాంతం నుండి భక్తులు అధికంగా తరలి వస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పట్టణాలు, నగరాల నుండి వ్యాపారులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గద్దెల ప్రాంతం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. క్యూలైన్‌లు ఏర్పాటు చేసే విధంగా లేకపోవడంతో ఎండోమెంట్ అధికారులు ఏమీ చేయలేక చేతులెత్తేసారు. ధ్వజస్థంభం నుండి సాలారం, ప్రధాన గేటు వరకు మందితో కూడుకుని ఉంది. మొదటి భాగం అర్చిగేటు నుండి గద్దెల వరకు ఊపిరి ఆడకుండా ఉంది. చిలకలగుట్ట, ఐటిడిఏ క్యాంపు కార్యాలయం రోడ్లన్ని భక్తులతో నిండాయి. ఊపిరి మెసల్ని విధంగా ఉండడంతో పోలీసులు ఏమీ చేయాలో తోచక మౌనంగా ఉండిపోయారు. భక్తులే కాకుండా చిలకలగుట్ట రోడ్లంతా పంట పొలాలన్ని వాహనాలతో నిండిపోయాయి. గద్దెల వద్ద గల గేట్లను మూసివేశారు. బయట నుండే దర్శనం అవుతుంది. గద్దెల చుట్టూ గంటల తరబడి భక్తులు ఎండలో నిలబడి దర్శనం చేసుకున్నారు. బయట నుండి కొబ్బరి కాయలు కొట్టి బెల్లం ముక్కలను లోపలికి విసిరివేశారు. సమ్మక్క సారలమ్మ గద్దెల లోపల పోలీసులు, వాలంటీర్లు సేవలందిస్తూ భక్తులకు సహాయ సహకారాలు చేశారు. భక్తుల రద్దీ తొక్కిస లేకుండా జాతరకు ముందస్తుగానే మొక్కులు కావడంతో పోలీసులు వాలంటీర్ల సేవలు అభినందనీయంగా ఉన్నాయి. గత వారం కంటే ఈ సారి ఆదివారం మహాజాతరను తలపించే విధంగా జనం జాతర జరిగింది.

**జంపన్నవాగులో స్నానాలకు అవస్థలు**

జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళిన వేలాదిమంది భక్తులకు నీళ్ల లేక అవస్థలు పడుతున్నారు. వాగులో ప్రవహిస్తున్న కొద్దిపాటి నీళ్లలోనే మగవాళ్లు, మహిళలు స్నానాలు చేయడం జరుగుతుంది. కనీసం అధికారులు నల్లాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపణలు వస్తున్నాయి. జంపన్నవాగులో ఈసారి నీటిమట్టం తగ్గింది. అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ హెచ్చరించినా. మంత్రి సీతక్క పదే పదే చెబుతున్నా వారు పట్టించుకోవడం లేదు.

**తాత్కాలిక తాగు నీళ్ల సౌకర్యం కూడా లేదు**

మేడారాన్ని సందర్శిస్తున్న వేలాదిమంది భక్తులకు తాత్కాలికంగా త్రాగునీళ్ళ ఏర్పాట్లను కూడా అధికారులు చేయడం లేదంటున్నారు. దేవతల దర్శనం తరువాత దాహం వేస్తే త్రాగునీళ్ళ సౌకర్యం అందుబాటులో లేకుండా పోయిందంటున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను, పనులను చూడాలని మంత్రి సీతక్క సమీక్షా సమావేశంలో చెపుతున్నప్పటికి ఆ మాటలను అధికారులు పట్టించుకోకుండా బయటకు రాగానే గాలిలో వదిలివేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ ఎక్కడ?

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐతో విచారణ జరిపించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందన్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు సిబిఐ విచారణ కోరిన కాంగ్రెస్ ఇప్పుడెందుకు మౌనంగా ఉంది అంటూ ప్రశ్నించారు. జ్యూడిషియల్ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్లకు అంచనాలు పెంచి వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం తెచ్చిన జిఓను రద్దుచేసి వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారశైలి చూస్తుంటే కెటిఆర్‌ను కాపాడాలని చూస్తున్నారనే అనుమానం కలుగుతుందన్నారు. గతంలో సిబిఐ విచారణ జరిపించాలంటూ చెప్పి, సిఎం కుర్చీ ఎక్కగానే మాట మార్చారన్నారు. ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ప్రాజెక్టు వ్యయాన్ని సుమారు రూ.63వేల కోట్ల నుంచి రూ.1.50లక్షలకోట్లకు పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించడం కంటే సిబిఐ విచారణ జరిపిస్తే నిజనిజాలు బయటకు వస్తాయన్నారు.

# సాహితి ఇన్‌ఫ్రా మోసాలు రూ.11వేల కోట్ల పైమాటే

## నిగ్గు తేల్చిన సిసిఎస్.. పథకం ప్రకారం అమాయకులకు టోకరా

## తొమ్మిది ప్రాజెక్టులు చేబట్టి ఏదీ పూర్తి చేయనట్లు నిర్ధారణ

## భూమి లేకున్నా ఉన్నట్లు కాకిలెక్కలు చెప్పినట్లు తేల్చిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సాహితి ఇన్‌ఫ్రా మోసాల లెక్కలు 11 వేల 199 కోట్ల 393 లక్షల 671 కోట్ల రూపా యలుగా హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు తేల్చారు, ఇందులో తొమ్మిది ప్రాజెక్టుల కింద అమాయకులకు టోకరా వేసి వసూలు చేసిన సొమ్ము 1164 కోట్ల రూపాయలు గా పోలీసులు నిగ్గు తేల్చారు. సాహితి ఇన్‌ఫ్రా మొత్తం తొమ్మిది ప్రాజెక్టులు చేబట్టినా ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని, ఇదే సమయం లో లేని భూమిని చూపించి ప్రాజెక్టులు, వెంచర్ల పేరిట పథకం ప్రకారం ప్రజలను నిండా ముంచినట్లు సిసిఎస్ పోలీసుల విచారణలో తేలింది. సాహితి ఇన్‌ఫ్రా మోసాలకు సంబంధించి సిసిఎస్ జాయింట్ సిపి ఏ.వి రంగనాథ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. సాహితి ఇన్‌ఫ్రా కంపెనీ గోల్‌మాల్ వ్యవహారా లపై 2022 ఆగస్టు ఒకటవ తేదీన యశ్వంత్ కుమార్ సహా 240 మంది చేసిన ఫిర్యాదు మేరకు సిసిఎస్‌లో సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై మొదటి కేసు నమోదయ్యిందని ఆయన తెలిపారు. ఈ కేసులో సద రు కంపెనీ ఎండి భూదాటి లక్ష్మీనారాయణతో పాటు 22 మంది ఇతర డైరక్టర్లు నిందితులుగా వున్నారని ఆయన తెలిపారు. వీరంతా కలిసి 1752 మంది అమాయకులను పక్కా పథకం ప్రకారం 12 టవర్లు, 32 అంతస్తుల ఉన్నతస్థాయి అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరిట మోసం చేసినట్లు తేలిందని సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇందుకోసం 23 ఎకరాల భూమి వుందని 2019లో చెప్పి మొదటి విడతగా 504 కోట్ల రూపాయలను వసూలు చేసి, వారిని మోసం చేసిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ప్రీలాంచ్ ఆఫర్ పేరిట 2019 ఏడాదిలో 23 ఎకరాల భూమిలో కేవలం 10 ఎకరాలను మాత్రమే కొనుగోలు చేశారని, మరో 13 ఎకరాల భూ మిని అగ్రిమెంట్ చేసుకుందని ఆయన వెల్లడించారు. ప్రజల నుంచి వసూలు చేసిన 504 కోట్ల రూపాయలతో నానాక్‌రాంగూడలో ఐదు కోట్ల రూపాయలతో సాహితి స్వధ కమర్షియల్ నిర్మాణం చేబట్టిందని, ఇందులో 69 మంది డిపాజిటర్లు వున్నారని, 79 కోట్ల రూపాయలతో మేడ్చల్‌లో శిష్ట అబోడ్ కమర్షియల్ నిర్మాణం చేబట్టిందని, ఇందులో 248 మంది డిపాజిటర్లు వున్నారని, 40 కోట్ల రూపాయలతో కోంపల్లిలో సాహితి ఇన్‌ఫ్రా నిర్మాణం చేబట్టిందని, ఇందులో 153 మంది డిపాజిటర్లు వున్నారని, 135 కోట్ల రూపాయలతో గచ్చిబౌలిలో సాహితి సితార కమర్షియల్ నిర్మాణం చేబట్టిందని, ఇందులో 269 మంది డిపాజి టర్లు వున్నారని, దీని తరువాత రూ. 22 కోట్ల తో బంజారాహిల్స్‌లో సాహితి మెహంటో సెంటర్ చేబట్టిందని, ఇందులో 44 మంది డిపాజి టర్లు వున్నారన్నారు. మొత్తం మీద ఈ కంపెనీ 11 వేల 199 కోట్ల 393 లక్షల 671 కోట్ల రూపాయలు వసూలు చేసిందని ఆయన తెలిపారు. ఈ కంపెనీపై సైబరాబాద్, హైదరాబాద్, సంగారెడ్డిలలో నమోదైన 50 కేసుల్లో 41 కేసులను తాము విచారిస్తున్నామని ఆయన వెల్లడించారు.

## తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా బాధ్యత నిర్వర్తిస్తా

నెల రోజుల పాలనపై సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నెల రోజుల పాలనపై ట్వీట్ చేశారు. సంకెళ్లను తెంచి,స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చిందన్నారు. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ పాలనను ప్రజలకు చేరువ చేస్తూ అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన నెలరోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందన్నారు. పేదల గొంతుకు వింటూ... యువత భవితకు దారులు వేస్తూ... మహాలక్ష్ములు మన ఆడబిడ్డల మొఖంలో ఆనందాలు చూస్తూ రైతులకు భరోసా ఇస్తూ సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోందన్నారు. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ పారిశ్రామిక వృద్ధికి పెద్ద పీట వేస్తూ నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ మత్తులేని చైతన్యపు తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో సాగిన ఈ నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందన్నారు. రేవంతన్నగా నన్ను గుండెల్లో పెట్టుకున్న తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తాను- మీ రేవెంతన్న’ అని సందేశం ఇచ్చారు.

## ముఖ్యమంత్రి రేవంత్ ధ్యేయం పేదల సంక్షేమం

### నెలరోజుల్లో ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తోంది

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** ప్రతిపక్షంలో ఇరువైఏళ్ళు ఉన్న రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యలను దగ్గరనుంచి చూడటంతో ఇప్పుడు ముఖ్యమంత్రిగా వారి సమస్యలపై అవగాహన వుండి ప్రతి నిర్ణయం పేదల,విశాల ప్రజారాశుల సంక్షేమంగా తీసుకుంటున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ సిఎం రేవంత్ పాలన బాగుందని ప్రజలు భావిస్తున్నారని దీనితో తెలంగాణలోనే కాదు దేశంలో కాంగ్రెస్ ప్రతిష్ట ప్రజల్లో మరింత పెరిగిందని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు మొదలు కావడంతో ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం నెలకొందని ఆయన అన్నారు. ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించంతో మహిళలకు చార్జీల భారం తగ్గిందని అన్నారు.సచివాలయంలో సామాన్యులకు ప్రవేశం కల్పించామని ఆయన తెలిపారు. విద్యుత్‌రంగాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపే చర్యలలో భాగంగా ఆంటీ నార్కొటిక్ బ్యూరో ఏర్పాటు చేస్తున్నారని దానికి ఐపిఎస్‌ల సంఖ్యను కూడా పెంచమని కేంద్రంను అడిగారని రవి తెలిపారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండ్ వేస్తే సంవత్సరానికి రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేసుకొనే అవకాశం ఐకూడా వుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాత బస్తీలో మెట్రో విస్తరణ చేయబోతున్నది రేవంత్ ప్రభుత్వం అని తెలిపారు. హైకోర్టుకు వంద ఎకరాల భూమి ఇచ్చాము , కేంద్రంలో సత్సంబంధాలు పెట్టుకొన్నాం పారిశ్రామిక రంగం అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్శించడానికి ఫ్రెండ్లీ పాలసీ అవలంబిస్తున్నాం. మీడియా సమావేశంలో బండి సుధాకర్, చరణ్, కౌశిక్‌యాదవ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** హైటెక్ సిటీ యశోదా ఆసుపత్రిలో ఆదివాంరనాడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవలే రోబోటిక్ టెక్నాలజీ ద్వారా మంత్రి కోమ టిరెడ్డికి ‘త్యోమెక్టామీ’చికిత్సను వైద్యులు అందించారు.

**రేవంత్‌ను కలిసిన కర్ణాటక మంత్రి బోసురాజు**

సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కర్ణాటకమంత్రి బోసురాజు కలిశారు.

## సమీక్షల పేరుతో సమయాన్ని వృథా చేస్తోన్న ప్రభుత్వం

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** ప్రభుత్వం హామీల అమలులో కాలయాపన చేస్తోందని,సమీక్షలు తప్ప ఫలితాలు లేవని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీ పర్యటనల పేరిట విలువైన సమయం వృథా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారంనాడు బిఆర్ఎస్ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం అనంతరం పోచారం శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులువుతోంది, పాత పథకాలు రద్దు చేస్తున్నారు తప్ప కొత్త స్కీంలు అమలు ఊసు లేదని మండిపడ్డారు. గృహలక్ష్మీ పథకం రద్దు చేశారని ఇప్పటికే ఎంపిక చేసిన లబ్దిదారుల పరిస్థితి ఏమిటని పోచారం ప్రశ్నించారు. గెలిచినా ఓడినా తమది ప్రజాపక్షమేనని స్పష్టం చేశారు.

## ప్రజాపాలన అంటే ఏమిటో నెల రోజుల్లో ప్రజలకు అనుభవమైంది: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రజాపాలన అందిస్తూ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి సగటు తెలంగాణ ప్రజలకు అనుభవమైందని వారు ఎంతో సంతోషంగా ఉంటున్నారని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో గత నెలరోజులుగా మా ప్రభుత్వం అనుసరించిన విధానం రాబోయే ఐదేళ్లకు గీటురాయని పారదర్శకత, జవాబుదారీ తనం,సమర్థవంతమైన పాలన అందించబోతున్నమనేదానికి నిబద్ధతకు ఇది కొలమానం అని ఆయన పేర్కొన్నారు. నెల రోజుల పాలనపై ఉత్తం ఆదివారం ప్రెస్ నోట్ విడుదల చేస్తూ ప్రజలతో బలమైన అనుబంధం నెలకొల్పుకుంటామని వారిని దూరం చేసుకోమని తెలిపారు. పౌరుల సమస్యలు పరిష్కరించడానికి నిరంతం వారికి అందుబాటులో వుంటామని ఆయన చెప్పారు. ముఖ్యంగా నీటిపారుదల పౌరసరఫరాలశాఖల్లో జవాబుదారీతనం పారదర్శకతపై ప్రభుత్వం దృష్టిని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు. ప్రజాపాలన ఎలా వుండలో ఒక నెలలోనే మేము ప్రదర్శించాము. తెలంగాణ ప్రజలు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన రీతిలో స్వేచ్ఛను అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. పౌరుల అంచనాలకు అనుగుణంగా పాలన ఉంటుందని ఆయన తెలిపారు.

## 100 రోజుల తర్వాత కాంగ్రెస్ పప్పులు ఉడకవు

భవిష్యత్ అంతా బిఆర్ఎస్‌దే : మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** కాంగ్రెస్ ప్రభుత్వం తీరు తాము మంచి చేయం, కెసిఆర్ చేసిన మంచిని తుడిచేస్తామన్నట్లుగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కెసిఆర్ ఎంతో ఆలోచించి దేశంలోనే వినూత్నంగా ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన జహీరాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశాలు జరుగుతున్న తీరును చూస్తుంటే అధికారం కోల్పోయినప్పటికి కార్యకర్తల్లో మునుపటి ఉత్సాహమే ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను దిగమింగుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలనే పట్టుదల నాయకులు,కార్యకర్తల్లో కనిపిస్తోందని అన్నారు. లోపాలను సమీక్షించుకుని పార్లమెంట్ ఎన్నికల నాటికి వాటిని పునరావృతం చేయొద్దని పార్టీ పట్టుదలగా ఉందని చెప్పారు. 100 రోజుల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పప్పులు ఉడకవని, భవిష్యత్ అంతా బిఆర్ఎస్‌దేనన్నారు. తాము చేసిన అభివృద్ధితో పాటు ఢిల్లీలో కేంద్రంతో తెలంగాణ సమస్యలపై బిఆర్ఎస్ చేసిన పోరాటాన్ని ప్రజలకు గుర్తు చేసి ఓట్లు అడుగుదామని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపీల సంఖ్య బలంగా ఉండాలని చెప్పారు. బిఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో లేకపోతే కాంగ్రెస్,బిజెపిలు ఆడిందే ఆట,పాడిందే పాట అన్నట్లుగా ఉంటుందని ఆరోపించారు.

# గ్రేటర్‌లోని ఫుట్‌పాత్ టాయ్‌లెట్లు దుర్గంధభరితం

## వాహనదారులతోపాటు ప్రజలకు తప్పని ఇబ్బందులు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు హయాంలో జంట నగరాలు, శివార్లలో (జిహెచ్ఎంసి పరిధి) రహదారుల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఎందుకు పనికిరాకుండా పోయి కంపుకొడుతున్నాయి. అప్పట్లో పదుల కోట్ల రూపాయలతో నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణలేక అనేకచోట్ల కూలిపోగా మరికొన్నిచోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయి. రహదారుల పక్కన దుర్వాసన వెదజల్లుతున్న వీటి వల్ల వాహనదారులతో పాటు ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనపోయి కాంగ్రెస్ సర్కారు రావడంతో రహదారుల పక్కన పనికిరాకుండా వున్న మరుగుదొడ్ల విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉపయోగపడాలి తప్పించి వారికి ఇబ్బందులు కలగచేసే విధంగా వుండకూడదని భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ అనేకమా ర్లు అనేవారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గతంలో రహదారుల పక్కన కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఎందుకు కొరగాకుండా పోవడంతో పాటు ఇవి ఆయా ప్రాంతాల ప్రజలకు పెద్ద సమస్యగా మారాయి. 1980, 90 దశకంలో చాలావరకు ఇళ్లలో మరుగుదొడ్లు వుండేవి కావు. ఇందుకోసం అప్పట్లో వీధి చివర్లో పది నుంచి 20 వరకు సామూహిక మరుగుదొడ్లు నిర్మించేవారు. ఆ తరువాత కాలానుగుణంగా అందరు ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో సామూహిక మరుగుదొడ్లు కనుమరుగయ్యాయి. ఆ తరువాత పట్టణాలలో ముఖ్యమైన రహదారుల వెంట కొన్ని మరుగుదొడ్లతో పాటు స్నానం చేసేందుకు ప్రత్యేకంగా చిన్నపాటి గ దులు వుండేవి. ఇవి ఇప్పటికీ కొన్నిచోట్ల కొనసాగుతున్నాయి. వీటిని కొన్ని స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఈ తరహా మరుగుదొడ్లు దేశ వ్యాప్తంగా అనేక నగరాలలోనూ వున్నాయి. అయితే మూడేళ్ల క్రితం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అప్పటి సర్కారు రహదారుల పక్కన అనేకచోట్ల ఫుట్‌పాత్‌లపై మరుగుదొడ్లను నిర్మించింది. అయితే వీటి నిర్వహణను మరవడంతో కొన్ని రోజులకే ఇవి ఎందుకు కొరగాకుండా పోయాయి. ఓవైపు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న మరుగుదొడ్లు భేషు గ్గా వుండగా మరోవైపు సర్కారు నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణలేక శిథిలావస్థకు చేరి కంపుకొడుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. దేశంలోనే ఐదవ అతి పెద్ద నగరంగా వున్న హైదరాబాద్‌లో రహదారులు ఇరుకుగానే వుండడం తెలిసిందే. రోడ్ల వెడల్పుకు సర్కారు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విపరీతంగా పెరిగిపోతున్న వాహనాల సంఖ్య ఇందుకు అడ్డంకిగా మారింది. ఈ క్రమంలోనే జంట నగరాలలో ట్రాఫిక్ సమస్య నానాటికీ తీవ్రమవుతోంది. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతుంటే రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై మూడేళ్ల క్రితం నిర్మించిన మరుగుదొడ్లు ఇప్పుడు సర్కారుకే అతిపెద్ద సమస్యగా మా రాయి. నగరాన్ని పరిశుభ్రంగా వుంచేందుకు అప్పట్లో వీటిని నిర్మించామని అధికారులు చెబుతున్నా నిర్వహణ లేక కంపుకొడుతున్న విషయాన్ని వారు పట్టించుకోక పోవ డం శోచనీయం. గ్రేటర్ పరిధిలో వందల సంఖ్యలో కంపుకొడుతూ ఆయా ప్రాంతాల ప్రజలను, వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తూనే వున్నాయి. వాస్తవానికి మ రుగుదొడ్ల నిర్మాణం మంచి ఆలోచనే అయినా వీటిని సవ్యంగా నిర్వహించకుంటే వాటి వల్ల ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలయ్యే ప్రమాదం వుందని వై ద్య ఆరోగ్య నిపుణులు గతంలోనే హెచ్చరించారు. నగరంలోని అనేకచోట్ల స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న మరుగుదొడ్లను వారు ఈ సందర్భంగా ఉదహరిస్తున్నారు. నిర్వహణ సవ్యంగా వున్న మరుగుదొడ్లు అందరికి అందుబాటులో వుండగా మిగతావి ఎందుకు కొరగాకుండా పడివున్నాయి. గతంలో కూడా ఇలాంటి మరుగుదొడ్లను స ర్కారు నిర్మించి వాటికోసం కోట్ల రూపాయలను ఖర్చు చేసి అబాసు పాలైంది. వాటి నుంచి అధికారులు ఎలాం టి పాఠాలు నేర్వకుండానే మూడేళ్ల క్రితం మరోసారి మ రుగుదొడ్లను నిర్మించి గాలికి వదిలేశారు. దీని పర్యవసానంగా నేడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేకచోట్ల వీటికి అవుట్ లెట్ల నిర్మాణంతోపాటు డ్రైనేజిలైన్లే లేకపోవడం విశేషం.

**మరుగుదొడ్లతో కొత్త తరహా ట్రాఫిక్ సమస్యలు**

ఇదిలావుండగా రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై పనికిరాకుండా వున్న మరుగుదొడ్లతో నగరంలోని అనేక చోట్ల రహదారులు మరింత ఇరుకుగా మారా యి. చాలాచోట్ల రహదారుల పక్కనే ఫుట్‌పాత్‌లు కలిసి వుంటున్నాయి. కొన్నిసార్లు వాహనదారులు ఫుట్‌పాత్‌లపై నుంచి వాహనాలను తీసుకుపోతున్నారు. పాదచారులకు కూడా ఇవి ఉపయోగకరంగా వుంటున్నాయి. అయితే ఫుట్‌పాత్‌లపై మరుగుదొడ్లు వుండడంతో పాదచారులు నడిచేందుకు అవకాశం లేకుండా పోయి వారంతా రహదారులపై వస్తున్నారు. దీనివల్ల వాహనదారులకు మరింత కష్టంగా మారింది. కొనిచోట్ల రోడ్డుకు పక్కనే మరుగుదొడ్లు వుండడం వల్ల వాహనదారులు పొరపాటున వీటిని ఢీకొనే ప్రమాదం కూడా వుంది.



# యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'గుంటూరు కారం'

సూపర్ స్టార్ మహేష్‌బాబు ప్రధాన పాత్రలో,స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ గంటూరు కారం... సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ఈమేరకు సన్నాహాలు పూర్తిచేశారు.. ట్రైలర్ విడుదల ఆదివారం రాత్రి పొద్దుపోయాక జరిగింది..ఈ మేరకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు ఆడియెన్స్‌నుంచి సూపర్ రెస్పాన్స్ వస్తోంది... మేకర్స్ తాజాగా సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది... ట్రైలర్‌లో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు అటు క్లాస్ ఆడియెన్స్‌ను, ఇటు మాస్ ఆడియెన్స్‌ను అలరించే పెర్ఫామెన్స్ ఇచ్చారు.. కామెడీ సన్నివేశాలు,, యాక్షన్ సన్నివేశాలతో పాటుగా, ఎమోషన్స్ కూడ ఆకట్టుకున్నాయి.. ఈ పవర్ ప్యాక్డ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.. ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీ, మీనాక్షి చౌదరి , లేడీ రోల్స్‌లో నటిస్తునాననరు. ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ, రావురమేష్ , అజయ్ ఘోష్ , జగపతిబాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ఆడియో ఆల్‌టైమ్ రికార్డ్

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న తాజాచిత్రం దేవర... కొరటాల శివ రూపొందిస్తున్నారు. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో హై ఓల్టేజ్ యాక్షన్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది.. ఈసినిమాపై ఇప్పటికేభారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ అంచనాలను రెట్టింపుచేస్తూ మేకర్స్ దేవర సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను జనవరి 8న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ గ్లింప్స్ కోసం ఎన్టీఆర్ అభిమానులతో పాటు ఆడియెన్స్‌ను ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. కాగా సినిమా నుంచి ఎలాంటి గ్లింప్స్, టీజర్ రిలీజ్ కాకముందే దేవర చిత్రం నూతన రికార్డును క్రియేట్ చేసింది.. తాజా



సమాచారం ప్రకారం... దేవర ఆడియో హక్కులు ఫ్యాన్సీ ధరకుఅమ్ముడు పోయినట్టు తెలిసింది.. బాలీవుడ్ బిగ్గెస్ట్ నరపొడక్షన్ హౌస్‌ల్లో ఒకటైన టిసిరీస్ దేవర ఆడియో రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు సమాచారం.. సుమారు రూ.28 కోట్లు పెట్టి మ్యూజిక్ రైట్స్‌ను టి.సిరీస్ సొంతం చేసుకున్నట్టు టాక్,.. ఇప్పటికే మరే సినిమా ఆడియో రైట్స్, ఇంత భారీ మొతనతంలో అమ్ముడు పోయిన దాఖలాలు లేవని తెలిసింది.. ఈ విషయంలో దేవర ఆల్‌టైం రికార్డు క్రియేట్ చేసిందనే చెప్పాలి.. ఇప్పటికే 80శాతం మేరకు షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈచిత్రం రెండు భాగాలుగా రాబోతోందని తెలుస్తోంది.. ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ చేస్తున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ తెలుగు వెండితెరపై హీరోయిన్‌గా పరిచయం కానుంది.. సైఫ్ ఆలీఖాన్ విలన్‌గా కన్పించనునాననరు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొరాటాల శివ మిత్రుడు మిక్కిలినేని సుధాకర్, కళ్యాణ్‌రామ్ బావమరిది హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.. ఏప్రిల్ 5న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

vaartha.com



న్యూ ఫొటో లుక్: కృతి కర్బంద

# 'ప్లాంట్‌మాన్' హిట్ కావటానికి కారణమైన ప్రతిఒక్కరికీ థాంక్స్:

'కాలింగ్ బెల్', 'రాక్షసి', వంటి హారర్ చిత్రాలకు డైరెక్టుచేసిన పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణలో డిఎం యూనివర్సల్ స్టూడియోస్ పతాకంపై నిర్మించిన చిత్రం ప్లాంట్ మాన్.. చంద్రశేఖర్, సోనాలి జంటగా నటించారు.. కె.సంతోష్‌బాబు దర్శకత్వం వహించారు.. సైంటిఫిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది..ఇటీవల విడుదలైన ఈసినిమా విశేష ప్రేక్షకారణ పొందుతూ విజయవంతంగా రన్ అవుతోంది... ఈ నేపథ్యంలోతమ చిత్రానికి మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు



తెలిపేందుకు మీడియా సమావేశం జరిపారు.. చంద్రశేఖర్, సోనానిలి, నిర్మాత పన్నా రాయల్, దర్శకుడు సంతోష్‌బాబుఎ, బేబీ ప్రేక్షిత, అక్కల బాలరాజు, అశోక్ వర్ధన్, రచచిత సాయికృష్ణ, తడివేలు, బాలరాజు, వెంకట్ తదితరులు పాల్గొనానరు.. నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ, ఈరోజు మా గురువుగారైన బిఏ రాజు పుట్టినరోజని, ఆయన ఎక్కడున్నా, ఆయన ఆశీస్సులు ఉంటాయన్నారు.. కాలింగ్ బెల్ నుంచి నన్ను ఎంతో సపోర్ట్‌చేశారని తెలిపారు.. ఇపుడు ఈటీజర్‌లో సినిమా చేశానని తెలిస్తే, ఎంతోసంతోషంగా ఫీలయ్యేవారని అన్నారు.. డైరెక్టర్‌గా నేను అందరికీ పరిచయమే నని, నిర్మాతగా నేను చేసిన తొలి చిత్రం ఇదే అని అన్నారు. ఒక చిన్న సినిమాగా ప్లాంట్ మాన్...ను స్టార్ట్ చేశామని, కానీ రిజల్ట్ మాత్రం అల్టిమేట్‌గా ఉందన్నారు.. ఇలాంటి స్పందన వసేనత ఏడాదికి రెండు చిన్న సినిమాలు చేసి కొత్తవారిని ఇంట్రడ్యూస్ చేయాలని ఉందన్నారు.. ప్లాంట్ మాన్ చిత్రం ఇంత పెద్ద విజయం సాధించటానికి టీం మొతనతం ముఖ్యకారణమన్నారు.. ఇంత పెద్ద సక్సెస్ నేను ఊహించలేదని, సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు, కార్యక్రమంలో బేబీ ప్రేక్షిత, అశోకవర్ధన్, సాయికృష్ణ, బాలరాజు, తడివేలు, దర్శకుడు సంతోష్‌బాబు, హీరో చంద్రశేఖర్, హీరోయిన్ సోనాలి తదితరులు మాట్లాడారు.

# 'నా సామిరంగ' ట్రైలర్ ....

కింగ్ నాగార్జున ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'నా సామి రంగ'.. విజయ్ బిన్ని దర్శకత్వం వహించారు.. యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈచిత్రం ఈనెల 14న గ్రాండ్‌గా విడుదల కానుంది... నాగార్జునతోపాటు అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కూడ నటిస్తున్నారు,. ఇప్పటికే ఈసినిమా నుంచి రిలీజైదన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ తెలిపారు.. థియేట్రికల్ ట్రైలర్‌ను ఈనెల9న మధ్యాహ్నం 3.15 గంటలకు విడుదల కానుంది.. ఇదే సంగతిని తెలపటానికి యూనిట్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.. ఈచిత్రం నిన్నటితో షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోందఇ.. అషికా రంగనాథ్, మిర్నా మీనన్, రుక్సార్ థిల్లాన్ హీరోయిన్లుగా నటించారు.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మించిన మూవీకి 'ఆస్కార్' గ్రహీత, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.



# 'తిరగబడరా సామీ' షూటింగ్ కంప్లీట్

యంగ్ ప్రామిసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందతున్న చిత్రం 'తిరగబడరా సామీ'.. మాల్వి మల్హోత్రా హీరోయిన్‌గా నటిస్తోంది... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రం సింహభాగం తెలంగాణలోని జహీరాబాద్‌లో సరికొత్త లొకేషన్స్‌లో చిత్రీకరణ జరుపుకుని, షూటింగ్‌ను పూర్తిచేసుకుంది.. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తోపాటు ఫ్యామిలీని ఆకర్షించే



సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై ఓల్టేజ్ యాక్షనన, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రాన్ని రూపొందించారు.. హిందీ బిగ్‌బాస్ తో యావత్ భారతాన్ని అలరిస్తున్న మనరా చోప్రా ఈచిత్రంలో విభిన్న పాత్రతోపాటు ప్రత్యేక గీతంతో అలరించబోతున్నారు.. ఈచిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృథ్వీ, ప్రగతి , రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి యువతను ఉర్రూతలూగించే పాటలు, అద్భుతమైన నేపథ్య సంగీతం అందిస్తున్నారు సంగీత దర్శకుడు జేబీ... ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని యూనిట్ పేర్కొంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది... ఫిబ్రవరి మొదటి వారంలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు...

# కార్తీక్ రాజు హీరోగా 'ఐ హేట్ యు'

అధర్వ ఫేమ కార్తీక్‌రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ హీరో, హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం ఐ హేట్ లవ్... బి.లోకనాథం సమర్పణలో శ్రీ గాయత్రి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగరాజ్ నిర్మిస్తున్నారు. అంజిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈమూవీ పోస్ట్‌ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఈసందర్భంగా చిత్ర నిర్మాత నాగరాజ్ మాట్లాడుతూ, మా ఐ హేట్ యువ చిత్రం లవ్, సైకలాజికల్ చిత్రంగా ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోందని అన్నారు. డిఫరెంట్ సబ్జెక్టుతో డైరెక్టర్ అంజిరామ్‌గారు సినిమాను



నిర్మించారని తెలిపారు.. కార్తీక్‌రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ సహా నటీనటులు, టెక్నీషియన్లు చక్కటి సహకరం అందించటంతో అనుకున్న ప్లాన్ ప్రకారం మూవీని పూర్తిచేశామన్నారు.. అందిరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. సినిమా చాలా బాగా వచ్చిందని, ప్రేమలోకొత్త కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నామని తెలిపారు.


# భారత వైమానికదళం పోరాట స్ఫూర్తితో...



సిద్ధార్థ్ ఆనంద్ తదుపరి చిత్రం ఇప్పటికే క్యూరియాసిటీని పెంచిన సంగతి తెలిసిందే.. దేశంలో తొలిసారిగా వైమానిక యాక్షన్ చిత్రమిది.. హృతిక్ రోషన్, దీపికా పడుకొనే తొలికలయికలో రూపొందుతోంది.. ఈచిత్రం 2024 మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా సినిమాల్లో ఒకటిగా రాబోతోంది.. ఇటీవల ఫైటర్ డ్యాన్స్‌ట్రాక్ షేర్ ఖుల్ గయే..రొమాంటిక్ సాంగ్ ఇష్క్ జైసా కుచ్..లోవిడుదలై ఆకట్టుకున్నాయి.. పెప్పీ నంబర్‌లకు అద్భుత స్పందన వచ్చింది.. భారతీయ వైమానిక దళం స్ఫూర్తిని సెలబ్రేట్ చేస్తూ రూపొందిన హీరో ఆస్మానీ,, ఫైలట్ థీమ్‌సాంగ్ టీతజర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది. హీరో అస్మానీ టీజర్ దేశభక్తిని రగిలించే పాట..మనదేశాన్నిరక్షించే ఫైటర్ పైలట్లకు సంబంధించిన పాట ఇది.. భారత వైమానిక దళం పరాక్రమాన్ని ఎలివేట్ చేసేలా ఉంది.. హృతిక్, దీపికతోపాటు ఇతర తారాగణం అంతా టీజర్‌లో కన్పించింది.. జనవరి 8న (సోమవారం) పూర్తి పాట విడుదలకు సిద్ధంగా ఉంది.. టీజర్‌ను సోషల్‌మీడియాలో హృతిక్ రోషన్ పోస్ట్‌చేశారు.. మార్ఫ్లిక్స్ పిక్చర్స్‌తో కలిసి వయాకామ్ 18 స్టూడియోస్ సమర్పించింది.. హృదయాన్ని కల్గించే యాక్షన్ దేశభక్తి నేపథ్యంలోని ఈ సినిమాతో సిద్ధార్థ్ ఆనంద్ భారీ విజయంపై దృష్టిసారించారు.. హృతిక్ రోషన్, దీపికా పడుకొనే, అనిల్ కపూర్, అక్షయ్ ఒబెరాయ్, కరణ్‌సింగ్ గ్రోవర్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ల పాత్రల్లో కన్పించనున్నారు.

# తిరుప్పావై 23వ పాశురం





మారి మలై ముళంగల్ మన్నిక్కిడన్దుఱంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్న్దుదఱి
మూరి నిమిర్న్దు ముళంగి ప్పుఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్ నిన్ఱింగనే పోందరుళి, కోప్పుడైయ
శీరియ శింగాసనత్తిరున్దు, యామ్వన్ద
కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥

ఇరవై మూడవ పాట

కొండ గుహాయందు నిదురించు కొదమసింగం
రుద్రరూపము దాల్చి వడలు విరచి
భీకరంబుగ అఱచి కేశములు నిగడపొడిచి
నిద్రమేల్కొంచి గుహావిడిచి వెడలినట్లు
తీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు
లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు
వచ్చి, జయము నిచ్చెడు
రత్న సింహాసనమున చేరి
అడగవలయును మా మంచి చెడ్డలన్ని
నీలిదేహము నిగనిగా మెరయుచుండ
మేము నోచిన మానోము పంట పండ

**భావం:** శౌర్యము గల సింహం పర్వత గుహలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్ఠమైన మనోహరమైన సింహాసనముపై కూర్చొ. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

**ఫలం:** అధికార ప్రాప్తి. ❑

# మహిళల రక్షణ కోసం..



కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలరు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ భవనాలు.. వంటి సముదాయాల భద్రత ఈ సాయుధ దళం చేతుల్లో ఉంటుంది. ఈ భద్రతా దళానికి ఇప్పటివరకు పురుషులేనాయకత్వం వహించారు. కానీ తొలిసారి ఓ మహిళకు ఈ అరుదైన బాధ్యతలప్పగించింది భారత ప్రభుత్వం. ఇలా తాజాగా సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా పగ్గాలందుకున్న తొలి మహిళగా చరిత్ర సృష్టించారు ఐపిఎస్ అధికారిణి నీనా సింగ్. ఈ నేపథ్యంలో ఈ సూపర్ కాప్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

బిహార్‌లో పుట్టిపెరిగిన నీనా విద్యాభ్యాసమంతా పాట్నాలోని కొనసాగింది. అక్కడి మహిళల కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి 'పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆపై ఐపిఎస్ ఆఫీసర్ కావాలన్న మక్కువతో ఈ దిశగా ప్రయత్నించారు. 1989 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె. మణిపూర్ కేడర్‌లో తొలి పోస్టింగ్ అందుకున్నారు. ఆపై రాజస్థాన్ కేడర్‌కు మారారు.

**మహిళా రక్షణే ధ్యేయంగా....** దేశ సేవకు తోడు మహిళా రక్షణే ధ్యేయంగా పోలీసు విధుల్లో చేరిన నీనా.. ఆది నుంచి మహిళల హక్కులు, వారి రక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'రాజస్థాన్ రాష్ట్ర మహిళల కమిషన్‌కు సభ్యురాలిగా ఉన్న సమయంలో.. ఆపదలో ఉన్న మహిళల్ని ఆదుకోవడానికి ఓ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కమిషన్ సభ్యులు ఆయా జిల్లాలకు వెళ్లి మహిళల సమస్యలు తెలుసుకొని.. వాటిపై విచారణ చేపట్టేలా పకడ్బందీ చర్యలు చేపట్టారామె. 2005-06 వరకు 'మాసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోలీస్ స్టేషన్లను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రూపొందించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. నీనా రచయిత్రి కూడా! ఈ క్రమంలోనే నోబుల్ బహుమతి గ్రహీతలు అభిజిత్ బెనర్జీ. ఎస్తేర్ డూఫ్లోతో కలిసి రెండు రీసెర్చ్ పేపర్లను రచించారు.

**అంచెలంచెలుగా ఎదిగి!** ఓ ఐపిఎస్ ఆఫీసర్‌గా తన సుదీర్ఘ కెరీర్‌లో దేశ సేవకు, మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన నీన.. రాజస్థాన్ రాష్ట్రంలో డిజి ర్యాంకింగ్‌ను అందుకున్న తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో పౌర హక్కులు, మానవ అక్రమ రవాణా విభాగాలకు డిజిగా సేవలందించారామె. 2013-18 మధ్య కాలంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఆమె. ఈ క్రమంలో షీనా బోరా హత్య కేసు, జియా ఖాన్ ఆత్మహత్య కేసు, పిఎన్‌బి స్కామ్, నీరవ్ మోదీ కేసు.. తదితర ప్రతిష్టాత్మక కేసుల్ని పర్యవేక్షంచారు. వీటితో పాటు ఆర్థిక నేరాలు, బ్యాంకు మోసాలు, అవినీతి వ్యతిరేకత.. వంటి ఇతర కేసుల్నీ డీల్ చేశారామె.

**సిఐఎస్ఎఫ్ మూడేళ్ల అనుబంధం....** ఇక 2021 నుంచి సిఐఎస్ఎఫ్‌లో పనిచేస్తున్నారు నీనా.. దేశ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ/ వ్యూహాత్మక భవన సముదాయాలకు భద్రత కల్పించడం సిఐఎస్ఎఫ్ బాధ్యత. గత రెండేళ్లుగా 'అడిషనల్ డైరెక్టర్ జనరల్', స్పెషల్ డూఇరెక్టర్ జనరల్, డైరెక్టర్ జనరల్ ఇన్‌చార్జ్‌గా ఇలా వివిధ హోదాల్లో పనిచేసిన ఆమెను.. కేంద్ర ప్రభుత్వం తాజాగా డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. దీంతో ఈ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళగా సరికొత్త చరిత్రను లిఖించారు నీనా. వచ్చే ఏడాది జులైలో పదవీ విరమణ చేనున్న ఆమె.. అప్పటిదాకా ఈ పదివిలో కొనసాగుతారు. తన బ్యాచ్‌మేట్,ఐఎస్ అధికారి అయిన (ప్రస్తుతం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ' కార్యదర్శిగా ఉన్న ) రోహిత్ కుమార్ సింగ్‌ను వివాహం చేసుకున్నారామె. ఒక బాధ్యతాయుత పోలీసాఫీసర్‌గా నీనా సేవల్ని మెచ్చిన భారత ప్రభుత్వం 2015లో ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్, 2020లో ' అంతి ఉత్క్రిష్ట సేవ మెడల్‌తో సత్కరించింది. రాజస్థాన్ కేడర్ నుంచి ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ అందుకున్న తొలి మహిళా ఐపిఎస్ ఆఫీసర్ కూడా నీనానే కావడం విశేషం. ❑



# చల్లగాలికి గొంతు జాగ్రత్త



ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.

ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్ల తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. చల్లగాలికి గొంతు జాగ్రత్త

ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్ల తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. ❑

# తీపికి దూరంగా..



ఏడిస్తే చాక్లెట్.. పాలు తాగాలంటే చక్కెర. ప్రతి ఇంట్లోనూ మామూలే. ఇదంత మంచి అలవాటు కాదంటున్నారు వైద్యనిపుణులు. లేదంటే వారిలో మధుమేహంతోపాటు అధికబరువు వంటి దీర్ఘకాలిక సమస్యలు మొదలయ్యే ప్రమాదం ఉందంటున్నారు. అనారోగ్యాలు రాకముందే పిల్లల ఆహారం విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. అమ్మానాన్నలు నిత్యం తీపి పదార్థాలను తీసుకుంటే చిన్నవాళ్లూ అనుసరిస్తారు. కాబట్టి, పెద్దవాళ్లు గమనించుకోవాలి. ఇంట్లో వండిన వాటినే తీసుకునేలా చిన్నారులకు అలవాటు చేయాలి. తాజా ఆహారాన్నే అందించాలి.

**సమయపాలన..** ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటివాటికి నిర్ణీతసమయాన్ని కేటాయించాలి. దీంతో రక్తంలో చక్కెరస్థాయిలు హెచ్చుతగ్గుల్లేకుండా స్థిరంగా ఉంటాయి.

**పీచు..** రోజువారీ ఆహారంలో దీనికీ ప్రాధాన్య ముండాలి. ఇది జీర్ణశక్తిని మెరుగు పరిచి, మలబద్ధకం లేకుండా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాల న్నింటినీ బయటకు పంపుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. భవిష్యత్తులో మదుమేహం వంటి సమస్యలు దరిచేరవు.

**కార్బోహైడ్రేట్స్ ..** చిరుధాన్యాలు, పొట్టు తక్కువగా తీసిన బియ్యం, తాజా కూరగాయలు ఆహారంలో ఉండేలా చూడాలి. అలాగే ఆవు నెయ్యి, కొబ్బరి, విత్తనాలు, నట్స్ వంటివి ఇవ్వాలి.

**వీటిని దూరం..** చక్కెరతోపాటు మైదా, స్వీట్లు, చాక్లొట్లు, శీతలపానీయాలు, షుగర్ కోటెడ్ బిస్కట్లు, బర్గర్లు, పిజ్జా, నూనెతో చేసిన స్నాక్స్ వంటివాటికి చిన్నారులను వీలైనంత దూరంగా ఉంచాలి.

**వ్యాయామం..** రోజూ కొంత సమయాన్ని కేటాయించేలా చూడాలి. పరుగు, స్కిప్పింగ్‌తోపాటు నృత్యం వంటి ప్రోత్సహిస్తే కండరాలు బలోపేతమవుతాయి. చక్కెరస్థాయిలూ పెరగవు. ❑

# ఇరవైల్లో ఇవి ముఖ్యం ..


జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.



**పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడుతున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థిక పరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.


**ఇలాంటి స్నేహితులు !** ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాల మంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పట్టించేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచు కుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? . .**



ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.

**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉందచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకుపోవచ్చు. ❑



# ఆర్థికంగానూ అడుగేయండి..


**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగు పెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు.** అప్పుడే మనస్పర్థలకు తావుండదట.

- ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్ల వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కా రం ఉంటుంది.
- కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.
- . ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.
- నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలా వరకూ ఆదా చేయొచ్చు. ❑






ఎ. మహా లక్ష్మి
టాటానగర్ బెంగళూరు



25 చుక్కలు
13 వచ్చేవరకు
మధ్య చుక్కలు



సి. రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్, హైద్రాబాద్



15 చుక్కల ఒడి
1 చుక్క వరకు
సరి చుక్కలు

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# కెప్టెన్ల పేర్లను ప్రకటించిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం



**ముంబయి:** ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌ల కోసం తమ అనుబంధ ఫ్రాంచైజీలైన ముంబూ ఇండియన్స్ ఎమిరేట్స్ జట్లకు కెప్టెన్లను ప్రకటించింది. ఎంఐ కేప్‌టౌన్‌కు కీరన్ పోలార్డ్, ఎంఐ ఎమిరేట్స్‌కు నికోలస్ పూరన్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని ముంబై యాజమాన్యం ఇవాళ వెల్లడించింది. సౌతాఫ్రికా టీ20 లీగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభం కానుండగా ఇంటర్నేషనల్ టీ20 లీగ్ ఈ నెల 19 నుంచిమొదలవుతుంది. కాగా కీరన్ పొలార్డ్ అమెరికా వేదికగా జరిగే మేజర్ లీగ్ క్రికెట్‌లో కూడా ముంబై ఇండియన్స్ అనుబంధ ఫ్రాంచైజీ అయిన ఎంఐ న్యూయార్క్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ ఇటీవల తమ కెప్టెన్‌ను మార్చిన విషయం తెలిసిందే. అయిదుసార్లు ముంబై ఇండియన్స్‌ను ఐపిఎల్ చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం. మహిళల ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ వ్యవహరిస్తుంది. ఇదిలా ఉంటే సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ 20 లీగ్‌ల తర్వాత మే నెలలో ఐపిఎల్ 2024 ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గత ఎడిషన్‌లో అట్టడుగు స్థానంలో నిలిచి ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపర్చిన ముంబై ఇండియన్స్ ఈసారి కొత్తజట్టుతో ఉత్సాహంగా కనిపిస్తుంది. కొద్ది రోజుల కిందట జరిగిన వేలంలో ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా పేస్ గన్ గెరాల్డ్ కోయెట్, లంక పేసర్ దిల్షాన్ మధుశంకను భారీ మొత్తం వెచ్చించి సొంతం చేసుకుంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌లో మొత్తం 25 మంది ఆటగాళ్లు ఉన్నారు.

# అఫ్ఘాన్ సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

## రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ, సంజూకు ఛాన్స్




**ముంబయి:** జనవరి 11,14,17 తేదీల్లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత జట్టును ఇవాళ ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరించనున్నారు. చాలాకాలం తర్వాత రోహిత్, విరాట్‌లు పొట్టి ఫార్మాట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇటీవలే సౌతాఫ్రికాపై సెంచరీ చేసిన సంజూశాంసన్‌కు టీ20 జట్టులో చోటు లభించింది. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో నిప్పులు చెరిగిన బుమ్రా, సిరాజ్‌లకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. గాయాల కారణంగా ఇన్‌ఫామ్ ఆటగాళ్లు రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్‌జట్టుకు దూరమయ్యారు. వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన హార్దిక్ ఇంకా కోలుకోలేదని సెలెక్టర్లు చెప్పారు. ఈ యేడాది జరుగనున్న టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు యువ జట్టును ఎంపి చేశారు. రవీంద్రజడేజా, కెఎల్ రాహుల్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలెక్టర్లు ప్రసిద్ధ్ కృష్ణపై వేటు వేశారు. కాగా, ఈ సిరీస్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఇదివరకే ప్రకటించారు. ఆ జట్టుకు సారథిగా ఇబ్రహీం జద్రాన్ వ్యవహరించనున్నాడు. ఇటీవలె వెన్నునొప్పికి సర్జరీ చేయించుకున్న రషీద్‌ఖాన్‌కూడా ఈ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సిరీస్ కోసం ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్లు ఇవాళ్లే భారత్‌కు చేరుకున్నారు. టీమిండియా: రోహిత్‌శర్మ (కెప్టెన్), శుభమన్‌గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, అవేష్‌ఖాన్, ముఖేష్‌కుమార్. **ఆఫ్ఘనిస్థాన్:** ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మాతుల్లా గుర్బాజ్, ఇక్రమ్ అలీఃల్, హజ్రతుల్లా బజాయ్, రహ్మాత్ షా, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ నబీ, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాపుద్దీన్ అష్రఫ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, ఫరీద్ అహ్మద్, నవీన్ ఉల్ హక్, నూర్ అహ్మద్, మహ్మద్ సలీం, ఖైస్ అహ్మద్, గుల్బదిన్‌నైబ్, రషీద్‌ఖాన్.



# టెన్నిస్ ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు రఫేల్ నాదల్ దూరం

**న్యూఢిల్లీ:** కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్‌లను సొంతం చేసుకున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనడం లేదు. కండరాల్లో చీలిక గాయం కారణంగా దూరంగా ఉంటున్నట్లు నాదల్ ప్రకటించాడు. త్వరలోనే కోలుకుని వచ్చేస్తానని ట్వీట్ చేశాడు. బ్రిస్బేన్‌లో ఇంటర్నేషనల్ టోర్నీ క్వార్టర్ ఫైనల్ సందర్భంగా కండరాలకు సంబంధించి చిన్న సమస్య వచ్చింది. కాస్త నన్ను ఆందోళనకు గురి చేసింది. మెల్‌బోర్న్ వెళ్లి ఎంఆర్ఐ స్కాన్‌తీయించా. కండరాల్లో చిన్నపాటి చీలిక కనిపించింది. అయితే గతంలో నా శరీరంలో ఎక్కడైనా గాయపడ్డానో అక్కడే ఈసారి జరగకపోవడం శుభవార్తే. త్వరగా కోలుకుని మీ ముందుకొస్తా. ఇప్పుడు నేను ఐదు సెట్ల మ్యాచ్‌లకు సిద్ధంగా లేను. అందుకే, ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. తదుపరి చికిత్స కోసం స్పెయిన్‌కు వెళ్లి వ్యక్తిగత డాక్టర్‌ను కలుస్తా. కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని ప్రాక్టీస్ మొదలుపెడతా. ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం టెన్నిస్ కోర్టులోకి దిగాలని గతేడాది చాలా శ్రమించా. కీలకమైన టోర్నీకి ముందు ఇలా జరగడం బాధగా ఉంది. కానీ నా లక్ష్యం మాత్రం మరిచిపోను. మరో మూడు నెలల్లో రాకెట్ పడతా. మెల్‌బోర్న్ ప్రేక్షకుల ముందు ఆడలేకపోతుండటం బాధాకరంగా ఉంది. టాప్ ప్లేయర్లందరూ ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగారు. కనీసం కొన్ని మ్యాచ్‌లైనా ఆడే వీలుంటే సంతోషించేవాడిని. వచ్చేసారి తప్పకుండా మీ సమక్షంలో ఆడేందుకు ప్రయత్నిస్తా అని నాదల్ పోస్టు పెట్టాడు.

# భారత్‌ను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా

## డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో దిగువకు

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ప్రధాన జట్ల మధ్య వరుసగా టెస్టు సిరీస్‌లో జరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తరచూ మార్పులు జరుగుతున్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన తర్వాత భారత జట్టు ఈ పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. అయితే రెండో టెస్టులో పుంజుకున్న భారత్ ఘన విజయం సాధించడంతో తిరిగి అగ్రస్థానానికి వచ్చింది. అయితే తాజాగా భారత స్థానానికి ఆస్ట్రేలియా జట్టు ఎసరు పెట్టింది. పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. మూడో మ్యాచ్‌లోవిజయంతో దెబ్బకు అగ్రస్థానానికి వచ్చేసింది. నాలుగో స్థానం నుంచి తొలి స్థానానికి ఎగబాకింది. దీంతో భారత జట్టు రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 54 పాయింట్లు, 56.25 విజయశాతంతో టాప్‌లో ఉందది. ఆసీస్ ఈ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు 8 టెస్టులు ఆడగా అందులో 5 మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన భారత్ రెండింట్లో గెలుపొందింది. ఓ దాంట్లో ఓడి మరొకటి డ్రా చేసుకుంది. 26 పాయింట్లు, 54.16 విజయశాతంతో రెండో ప్లేసులో ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, వెస్టిండీస్, ఇంగ్లాండ్, శ్రీలంక జట్లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో ఫైనల్ చేరాలంటే సైకిల్‌లోని మ్యాచ్‌లు ముగిసేసరికి టాప్ 2 స్థానాల్లో నిలవాల్సి ఉంటుంది. ఆ రెండు జట్ల మధ్య ఫైనల్ జరుగుతుంది. రెండేళ్లకోసారి ఈ ఫైనల్ ఉంటుంది. గత రెండు పర్యాయాలు భారత్ ఫైనల్ చేరినా గదను మాత్రం అందుకోలేకపోయింది. ఇక ఈ నెల చివర్లో నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరగాల్సి ఉంది. భారత్ వేదికగా జరిగే ఈ సిరీస్‌లో పైచేయి సాధించిన జట్టుకు ఫైనల్ చేరే అవకాశాలు మెరుగవుతాయి.

# డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా

## టీమిండియాలోకి రీ ఎంట్రీ!



**ముంబయి:** సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా డబుల్ సెంచరీతో చెలరేగాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్రకు ప్రాతినిథ్యం వహిస్తున్న పుజారా జార్ఖండ్‌పై తన క్లాస్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈక్రమంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 17వ ద్విశతకాన్ని సాధించాడు. పుజారాతో పాటు ప్రేరక్ మన్కడ్, హార్విక్ దేశాయ్ కూడా రాణించారు. దీంతో మూడో రోజు తొలి సెషన్ ముగిసేసరికి సౌరాష్ట్ర నాలుగు వికెట్లు కోల్పోయి 566 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ 142 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్ అయిదు వికెట్లతో సత్తాచాటాడు. జయదేవ్ ఉనద్కట్, ఆదిత్య చెరో రెండు వికెట్లు తీశారు. ప్రస్తుతం సౌరాష్ట్ర 424 పరుగుల ఆధిక్యంలో ఉంది. అయితే 35 యేళ్ల పుజారా టీమిండియాకు గత కొంతకాలంగా దూరమయ్యాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ అనంతరం పుజారా భారత జట్టులో చోటు కోల్పోయాడు. యువకులకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో సెలక్టర్లు పుజారాకు మొండిచేయి చూపించారు. అలాగే గతేడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో విఫలమవడం మరో కారణంగా నిలిచింది. అయితే ఇటీవల సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా యువ బ్యాటర్లు విఫలమవడంతో పుజారా, అజింక్య రహానె గురించి పెద్ద ఎత్తున చర్చ సాగింది. సఫారీ పిచ్‌లపై సీనియర్లు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. పుజారా, రహానె తిరిగి జట్టులోకి తీసుకురావాలని సూచించారు. ఈ నేపథ్యంలో పుజారా డబుల్ సెంచరీ సాధించడం విశేషం. తన సత్తా ఏంటో బ్యాట్‌తోనే టీమిండియా సెలక్టర్లకు పుజారా సమాధానం చెప్పాడని నెట్టింట్లో కామెంట్లు వస్తున్నాయి. కాగా, జనవరి 25 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో భారత్ అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. టెస్టు ఛాంపియన్ షిప్‌ఫైనల్‌కు చేరడంతో అలాగే టెస్టు ర్యాంకింగ్స్ తిరిగి అగ్రస్థానానికి చేరడంలో టీమిండియా ఈ సిరీస్ కీలకం కానుంది. మరో రెండు వారాల్లో ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు భారత జట్టును బిసిసిఐ ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో పుజారా తిరిగి టీమిండియాకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



# క్రికెట్ కోసమే రాజకీయాలకు దూరం

-అంబటిరాయుడు

**ముంబయి:** టీమిండియా మాజీ క్రికెట్ అంబటి తిరుపతి రాయుడు మళ్లీ బ్యాట్ పట్టనున్నట్లు ప్రకటించనున్నాడు. వృత్తిపరమైన క్రీడను ఆడుతున్నందున రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేసిన అంబటిరాయుడు త్వరలో దుబాయ్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఆడనున్నట్లు వెల్లడించారు. ప్రొఫెషనల్ క్రికెట్ లీగ్‌లో ఆడాలంటే ఏ రాజకీయ పార్టీతో అనుబంధం ఉండకూడదు. అందుకే వైఎస్సార్సీకి రాజీనామా చేసినట్లు రాయుడు చెప్పుకొచ్చాడు. ఇంటర్నేషనల్ లీగ్‌లో రాయుడు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీతో జతకట్టనున్నాడు. రాయుడు గతంలో ఐసిఎల్‌లోనూ ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ఇంటర్నేషనల్ టీ20 లీగ్ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది.

# కృత్రిమ మేధలో డీప్‌ఫేక్ టెక్నాలజీ !

**న్యూఢిల్లీ, జనవరి 7:** 2023లో సైబర్ మోసంలో ఏఐ-ఆధారిత డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించడాన్ని ప్రముఖంగా చెప్పుకోవాలి. ఫ్రాడ్‌జిపిటి లేదా వార్మ్‌జిపిటి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజలను మోసం చేయడానికి వారి గొంతులను కాపీ చేసేశారు. వారిని తమ




కాల్స్‌తో కన్విన్స్ చేయడానికి ప్రయత్నించేవారు. అలాంటి గొంతులతోనే ఫోన్ చేసేవారు. సాంకేతికత ఎంత పెరిగినా, నిజమైనదానికి, నకిలీకి మధ్య తేడాను గుర్తించడం నిజంగానే సవాల్ విసురుతోంది. ఇటువంటి మోసాల వల్ల కేరళలో 300 మందిపైగా ప్రజలు 4 కోట్ల రూపాయలకు పైగా నష్టపోయారు. ఇన్‌కమింగ్ కాల్‌లను గుడ్డిగా నమ్మకూడదని, ఈ స్టోరీ మనకు తెలియచేస్తుంది. మీకు తెలిసిన గొంతుతోనే ఎవరైనా ఫోన్ చేసినా, మీరు డబ్బును పంపే ముందు తిరిగి కాల్ చేయడం చాలా ముఖ్యం. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్. 2023లో ఇలాంటి మోసాలు ఎంతో మందిని లక్ష్యంగా చేసుకున్నాయి. స్కామర్‌లు కాల్ చేస్తారు. వారు కొరియర్ కంపెనీ నుంచి వచ్చినట్లు చెప్పుకుంటారు. మీ కొరియర్‌ను కస్టమ్ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొంటారు. ఆ వ్యక్తి ఆధార్ నంబర్‌ను చదువుతారు. ఈ ఆధార్ ఐడికి అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలు లింక్ అయినట్లుగా చెబుతాడు. వారు కాల్‌ను పోలీస్ క్రైమ్ బ్రాంచ్‌కు బదలీ చేస్తారు. స్కైప్ కాల్‌లో చేరమని వారిని అడుగుతారు. వారు బాధితుల బ్యాంకు ఖాతాతో అనేక మనీలాండరింగ్ కేసులు లింక్ అయి ఉన్నాయంటారు. ఆపై డబ్బు బదలీ అయిన తర్వాత, స్కామర్‌లు మాయమైపోయారు. తాజాగా నోయిడాలో ఓ మహిళ ఇలాంటి మోసానికి గురై 11 లక్షల రూపాయలకుపైగా నష్టపోయింది. కస్టమ్స్, పోలీస్ క్రైమ్ బ్రాంచ్, మనీలాండరింగ్ వంటి పదాలను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మీరు ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనకపోతే, అలాంటి కాల్‌లను పట్టించుకోవద్దు. 2023లో కొరియర్ సేవల స్కాముల్లాగే, ఉద్యోగ సంబంధిత మోసాలు కూడా బాగా పెరిగాయి. వర్క్ ఫ్రమ్ హోం ఇస్తామని చెప్పేకాల్స్ పెరిగాయి. యూట్యూబ్ వీడియోలను లైక్ చేసినా, ఆన్‌లైన్ కంటెంట్‌ను రేట్ చేసినా, సోషల్ మీడియా పోస్ట్‌లను లైక్ చేసినా వారికి డబ్బులు ఇస్తామని చెబుతారు. మొదట్లో మోసగాళ్లు ఈ టాస్క్‌ల కోసం 500-700 రూపాయలు ఆఫర్ చేశారు. తర్వాత ఉచితంగా సభ్యత్వం ఇస్తామనే నెపంతో చెల్లింపును స్టాప్ చేశారు. ముంబైలోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఇలాంటి సంఘటనే ఎదురైంది. అతనికి హోటల్ రేటింగ్ స్కీమ్‌లో పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ వచ్చింది. అతను 18 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తానికే మోసపోయాడు. కరెంటు బిల్లు కట్టండి, లేదంటే మీపై చర్యలు తీసుకుంటాం. ఈ సందేశం 2023లో చాలా మందిని ఇబ్బంది పెట్టింది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లు సులభంగా టార్గెట్ అయ్యారు. బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తూ మెసేజ్ పంపించారు. ఈ పేమెంట్ చెల్లించడానికి వీలుగా ఆ మోసగాళ్లు ఓ లింక్‌ను పంపిస్తారు. లింక్‌పై క్లిక్ చేస్తే థర్డ్ పార్టీ యాప్ ఒకటి డౌన్‌లోడ్ అవుతుంది. దీంతో నెట్ బ్యాంకింగ్‌ద్వారా మోసపూరిత లావాదేవీలకు కోరి మరీ అనుమతిఇచ్చినట్లవుతుంది. ముంబైలో జరిగిన ఓ ఘటనలో ఓసీనియర్ సిటిజన్ ఈ విధంగా 11 లక్షల రూపాయలకు పైగా మోసపోయాడు.

# విప్రో మాజీలపై కేసులు..

**ముంబై, జనవరి 7:** ఇటీవల కాలంలో దేశీయ టాప్ టెక్ కంపెనీల్లో గందరగోళం నెలకొంది. ఒక పక్క వ్యాపారంలో అస్థిరతలు, తగ్గిన ఆదాయాలు ప్రాజెక్టులతో సతమతమవుతున్న వేళ కీలక స్థానాల్లోని వ్యక్తుల రాజీనామాలు కోలుకోని దెబ్బ కొడుతున్నాయి. ప్రధానంగా ఇన్ఫోసిస్, విప్రో నుంచి చాలా కాలంగా పనిచేస్తున్న అగ్రశ్రేణి నాయకులు, ఎగ్జిక్యూటివ్‌లు ప్రత్యర్థి కంపెనీ అయిన కాగ్నిజెంట్‌లో చేరడం పెద్ద వివాదానికి తెరతీసింది. నాన్-కాంపిటెట్ నిబంధనలను పాటించడం అతిక్రమించి చాలా మంది ప్రత్యర్థి సంస్థల్లో చేరడంపై టెక్ దిగ్గజాలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే వీటిని అరికట్టేందుకు చట్టపరమైన చర్యలకు సైతం దిగాయి. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన మాజీలపై విప్రో కోర్టును ఆశ్రయించింది. వాస్తవానికి నాన్-కాంపిటేట్ నిబంధనల ప్రకారం విప్రోలో పనిచేసి మానేసిన ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీని వీడిన 12 నెలల వరకు ఉద్యోగంలో చేరకూడని 10 కంపెనీల జాబితాను బహిర్గతం చేసింది. ఈ జాబితాలో యాక్సెంచర్, క్యాప్‌జెమినీ, డెలాయిట్, డిఎక్స్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐబిఎం, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రాలున్నాయి. విప్రో ఎగ్జిక్యూటివ్‌లు వారి చివరి పని దినం నుంచి 12 నెలలలోపు చేరడం నిషేధించబడ్డారు. అయితే మాజీ సిఎఫ్ఒ జతిన్ దలాల్, ఎస్‌విపి మొహమ్మద్ హక్ నిబంధనలు పాటించకుండా యేడాదిలోపే కాగ్నిజెంట్‌లో చేరడాన్ని తప్పుపడుతూ




దావా వేసింది. ఈ క్రమంలో జతిన్ నుంచి 18శాతం వడ్డీతో కలిపి యేడాది కాలానికి రూ.25.15 కోట్లను నష్టపరిహారంగా చెల్లించాలని కోరింది. ఇదే క్రమంలో మొహమ్మద్ హక్ రహస్య సమాచారాన్ని కలిగి ఉన్నారని విప్రో ఆరోపించింది. అయితేప్రస్తుతం రెండు కేసులు మధ్య వర్తిత్వానికి రిఫర్ చేయబడ్డాయి.

# వాణిజ్యం

# స్పెషల్ షార్ట్ సెల్లింగ్ నిలిపేసిన సెబి


**ముంబై, జనవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి భారత ఈక్విటీ మార్కెట్లలో మార్పులకు శ్రీకారం చుట్టుంది. దీని ద్వారా పెట్టుబడిదారులకు రక్షణ కల్పించడంతో పాటుగా అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే తాజా డే ట్రేడింగ్ విషయంలోనూ కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని కేటగిరీల్లోని పెట్టుబడిదారులను షార్ట్ సెల్లింగ్‌కు అనుమతిస్తామని, అయితే వ్యూహాత్మక షార్ట్ సెల్లింగ్‌ను అనుమతించబోమని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తేల్చి చెప్పింది. ఇందుకోసం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేసే అన్ని స్టాక్‌లు షార్ట్ సెల్లింగ్‌కు అర్హులని స్పష్టం చేసింది. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీలను డెలివరీ చేసే తమ బాధ్యలను ఇన్వెస్టర్లందరూ తప్పనిసరిగా పాటించాలని సెబి పేర్కొంది. ఏ సంస్థాగత పెట్టు బడిదారుడూ డే ట్రేడింగ్ చేయ డానికి, వారి లావాదేవీలను ఇంట్రాడే చేయకూడదని సెబి వెల్లడించింది. షార్ట్ సెల్లింగ్, సెక్యూరిటీల లెండింగ్, బారోయింగ్ స్కీమ్‌పై మార్కెట్ రెగ్యులేటర్ ఫ్రేమ్‌వర్క్ తెలిపింది. ఇక్కడ షార్ట్ సెల్లింగ్ అంటే ట్రేడ్ సమయంలో సెల్లర్స్ తన సొంతం కాని షేర్లను విక్రయించడం అన్నమాట. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీల డెలివరీ వైఫల్యాన్ని నిరోధించేందుకు ఇది పనిచేస్తుందని సెబి స్పష్టం చేసింది. గత యేడాది అదానీ గ్రూప్ కంపెనీలు ప్రైస్ మ్యానిపులేషన్ అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించడం పెను సంచలనాన్ని కలిగించిన



విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రస్తుతం సెబి షార్ట్ సెల్లింగ్ చట్టాలను మార్చేస్తోంది. దీని ద్వారా మార్కెట్లలో మ్యానిపులేషన్స్ అరికట్టడంతో పాటు సరసమైన ధరలకు షేర్లను విక్రయించేందుకు వీలు దొరుకుతుందని సెబి పేర్కొంది. అందుకే షార్ట్ సెల్లింగ్ డేటాను ప్రతిరోజూ సాయంత్రం తమకు బ్రోకరేజ్ సంస్థలు అందించాలని సెబి పేర్కొంది.

# ఐపిఒకు జ్యోతి సిఎన్‌సి

**న్యూఢిల్లీ, జనవరి 7:** గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.315-331గా నిర్ణయించింది. ఈ ఐపిఒ జనవరి 9న ప్రారంభం కానుంది. గరిష్ట ధర వద్ద రూ.వెయ్యి కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్‌బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. గత నెలలోనే జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలను ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ యంత్రాలను తయారుచేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేసన, ఎంబిడిఎ, యూని పార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ, ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టెక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యో సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ 3,315 కోట్ల రూపాయలుగా ఉంది.




# చమురు కొనుగోళ్లలో డాలర్ వర్సెస్ రష్యా రూబుల్!

**మాస్కో, జనవరి 7:** ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా సహా సంపన్న దేశాలు ఆంక్షలు విధించాయి. ఆదాయం పెంచుకోవడానికి తన మిత్ర దేశాలకు రష్యా రాయితీపై ముడి చమురు సరఫరా చేసింది. దీన్ని భారత్ అనుకూలంగా మార్చుకుని రష్యా నుంచి ముడి చమురు దిగుమతి పెంచుకుంది. అయితే క్రమంగా యుద్ధభయాలు తొలగిపోతుండడంతో రష్యా నుంచి ఇండియాను దిగుమతి అవుతున్న క్రూడాయిల్ ఖరీదుగా మారుతోంది. ఉక్రెయిన్ వార్ మొదలైనప్పటి నుంచి రష్యన్ క్రూడాయిల్‌ను చాలా తక్కువ రేటుకు ఇండియన్ కంపెనీలు కొంటున్నాయి. తాజాగా ఈ క్రూడాయిల్‌పై ఇస్తున్న డిస్కౌంట్‌ను రష్యా తగ్గించింది. ప్రస్తుతం బ్యారెల్‌పై 3-4 డాలర్ల వరకు మాత్రమే డిస్కౌంట్ ఇస్తోంది. కానీ రవాణా ఛార్జీలను మాత్రం తగ్గించలేదని, సాధారణం కంటే ఇంకా ఎక్కువగానే ఉన్నాయని క్రూడ్ విక్రయిస్తున్న కంపెనీలు చెబుతున్నాయి. పశ్చిమ దేశాలు రష్యన్ క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల ప్రైస్ లిమిట్‌ను విధించిన విషయం విదితమే. ఈ ధర కంటే కొద్దిగా తక్కువకు ఇండియన్ కంపెనీలు క్రూడాయిల్ కొంటున్నాయి. అదే ఆయిల్‌ను డెలివరీ చేస్తున్న రష్యన్ కంపెనీలు బ్యారెల్‌కు 11 నుంచి 19 డాలర్ల వరకు రవాణా ఛార్జీని వసూలు చేస్తున్నాయని తెలిసింది. దీంతో రష్యా నుంచి వరుసగా క్రూడాయిల్ దిగుమతులు తగ్గుతున్నాయి. అందుకు ప్రత్యామ్నాయంగా గత నెలలో సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు పెరిగాయి. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి 22శాతం నుంచి 16 శాతానికి తగ్గితే, సౌదీ అరేబియా నుంచి నాలుగు శాతం పెరిగింది. చెల్లింపుల సమస్య తలెత్తడంతో రష్యా నుంచి గత నెలలో క్రూడాయిల్ కొనుగోళ్లు 11 నెలల కనిష్టస్థాయికి పడిపోయాయి. రష్యాలోని సోకోల్ తదితర ప్రాంతాల నుంచి ఐదు క్రూడాయిల్ చమురు రవాణా నౌకలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాయని తెలుస్తుంది. భారత్‌లో టాప్ రిఫైనరీ సంస్థగా ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మాత్రమే సోకోల్



తో పాటు రష్యాలోని రోస్ నెఫ్ట్ ప్రాంతం నుంచి చమురు కొనుగోళ్లకు వార్షిక ఒప్పందం కుదుర్చుకుంది. చెల్లింపు సమస్యను తగ్గించుకోవడానికి గత నెలలో సౌదీ అరేబియా సహ మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురు కొనుగోలు ప్రారంభించిందని కూడా తెలిపింది. చమురు దిగుమతి చేసుకున్నందుకు రష్యాకు రుబెల్స్, రూపీల్లో చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ చెల్లింపులకు చాలా విలువ ఉంటుంది. దాంతో కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దాంతో పాటు చమురుపై ఇస్తున్న డిస్కౌంట్‌ను తగ్గిస్తూ, రవాణా ఛార్జీలు తగ్గించకపోవడంతో ఈ పరిస్థితులు ఏర్పడినట్లు నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.